

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్
మంగళవారం | నవంబర్ 7, 2023 | www.navatelangana.com

అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి : మంత్రి ఎర్రబెల్లి





నవతెలంగాణ-పాలకుర్తి

సీఎం కేసీఆర్ సహకారంతో పాలకుర్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివద్ధి చేశానని అభివద్ధిని చూసి ప్రజలు ఆశీ ర్వదించి మరోసారి గెలిపించాలని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి దయాకర్‌రావు అన్నారు. సోమవారం మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుతో పాటు ఎర్రబెల్లి ఉషాదేవి నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. అనంతరం బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గం లోని ప్రతి గ్రామంతో పాటు తండాలకు ఆవాస ప్రాంతాలకు బీటి రోడ్లతో పాటు సిసి రోడ్ల నిర్మాణాలను పూర్తి చేశారని తెలిపారు. సింగిల్ రోడ్లుగా ఉన్న బీటీ రోడ్లను డబుల్ రోడ్లుగా మార్చారని తెలిపారు. పాలకుర్తి ప్రాంతాన్ని సుమారు 100 కోట్లతో పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేశామని తెలిపారు. అభివృద్ధి సంక్షేమ రంగాల్లో పాలకుర్తిని రాష్ట్రంలోనే అగ్ర భాగాన నిలిపానని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మోసం చేసేందుకు మాయమాటలతో ప్రజల వద్దకు వస్తుందని కాంగ్రెస్ పార్టీ మాయమాటలను ప్రజలు తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. కష్టకాలంలో కరోనా సమయంలో ప్రజలను కాపాడి అండగా నిలిచానని తెలిపారు. రాబోయేది బీఆర్‌ఎస్ ప్రభుత్వమేనని మళ్లీ సీఎం కేసీఆర్ అవుతారని తెలిపారు. పాలకుర్తి నియోజకవర్గంలో తొర్రూరు మండల కేంద్రంలో వంద పడకల ఆసుపత్రితోపాటు పాలకుర్తిలో 50 పడకల ఆస్పత్రిని నిర్మించేందుకు ప్రభుత్వం నుండి నిధులు మంజూరు చేయించానని డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణంలో పాలకుర్తి రాష్ట్రానికి ఆదర్శంగా ఉండే విధంగా తీర్చి దిద్దామని తెలిపారు. నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రతి గ్రామం నుండి వందమంది యువకులను ఎంపిక చేసి రాబోవు రోజుల్లో ఉచిత శిక్షణ ఏర్పాటు చేస్తానని తెలిపారు. 10న ప్రజల మద్దతుతో నామినేషన్ వేస్తానని నామినేషన్ కార్యక్రమానికి మంత్రులు హరీష్ రావు సత్యవతి రాథోడ్ ఎంపీ పసునూరి దయాకర్ ఎమ్మెల్సీ బండ ప్రకాష్, కడియం శ్రీహరి లు పాల్గొంటారని, ఈనెల 14న తొర్రూరు మండల కేంద్రంలో నిర్వహించే భారీ బహిరంగ సభకు సీఎం కేసీఆర్ హాజరవుతున్నారని ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని నామినేషన్ కార్యక్రమంతో పాటు బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరారు. అంతకు ముందు శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో మంత్రి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నల్ల నాగిరెడ్డి, బిఆర్‌ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పసునూరి నవీన్, ఫ్లోర్ లీడర్ శ్రీనివాసరావు, పాలకుర్తి సర్పంచ్ వీరమనేని యాకాంతరావు, జిల్లా కోఆప్షన్ సభ్యులు ఎండి మదార్, కొడకండ్ల, పాలకుర్తి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్లు ఎర్రబెల్లి రాఘవరావు, ముస్కు రాంబాబు, మాచర్ల ఎల్లయ్య, పళ్ళ సుందర్ రామిరెడ్డి, ఈదురి ఐలయ్య తోపాటు ప్రజాప్రతినిధులు బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.



తెలంగాణ ప్రజలు మరో ఉద్యమానికి సిద్ధం కావాలి

- రాష్ట్రంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించాలి
- జన సమితి రాష్ట్ర అధ్యక్షుడు కోదండరాం

నవతెలంగాణ-భూపాలపల్లి

తెలంగాణ ప్రజలు మరో పోరాటానికి సిద్ధం కావాలని, రాష్ట్రంలో బిఆర్‌ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించాలని జన సమితి రాష్ట్ర అధ్యక్షుడు కోదండరాం పిలుపునిచ్చారు. సోమవారం జిల్లా కేంద్రంలోని భాతాల భవన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... తెలంగాణ ప్రజలందరి ఉమ్మడి పోరాటాల ఫలితంగా, అమరుల బలిదానాల సాక్ష్యంగా ఏర్పడిన తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కేసీఆర్ ప్రభుత్వం ఇప్పుడు ఉద్యమ ఆకాంక్షల సాధన దిశగాఅడుగులు వేయలేదన్నారు. రాజ్యాంగ విలువలకు తిలోదకాలిచ్చి, అన్నీ రాజ్యాంగ వ్యవస్థలనుకుప్ప కూల్చి, రాష్ట్రాన్ని ఒక కుటుంబ జాగీరుగా మార్చి అప్రజాస్వామిక నియంతత్వ పాలన కొనసాగిస్తుందన్నారు. భూపాలపల్లిలో ఖాళీ జాగ వుంటే వాటిని స్థానిక నేతలు కబ్జా చేయడం జరుగుతుందని ఆరోపించారు. మెడిగడ్డ పై వాస్తవ సమాచారం ప్రభుత్వం ఇంకా కమిటీ కి ఇవ్వలేదన్నారు. కెసిఆర్ పాలన కాళేశ్వరం ప్రాజెక్ట్ చూస్తే తెలుస్తుందని, ప్రజాధనం దుర్వినియోగం అయిందని ఆరోపించారు. ఈ నేపథ్యంలో ఉద్యమ ఆకాంక్షల

మిగతా 2లో...

నవంబర్ 30న బీఆర్‌ఎస్‌ను బొంద పెట్టాలి

- మాజీ పార్లమెంటు సభ్యుడు సిరిసిల్ల రాజయ్య
- ఎన్నికల్లో నన్ను ఆశీర్వదించి గెలిపించండి
- కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి యశస్విని రెడ్డి





నవతెలంగాణ-పాలకుర్తి

నవంబర్ 30న జరిగే సాధారణ ఎన్నికల్లో బిఆర్‌ఎస్ పార్టీని బొంద పెట్టేందుకు ప్రజలు సిద్ధం కావాలని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మామిడాల యశస్విని రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం మండలంలోని శాతాపురం, లక్ష్మీనారాయణ పురం, విసునూరు, హరిజనకాలని, చీమల బావి తండాలో ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా యశస్విని రెడ్డి మాట్లాడుతూ పదేళ్లుగా తెలంగాణ సంపదనం బీఆర్‌ఎస్ నాయకులు దోచుకు తిన్నాడని తెలిపారు. నిరుద్యోగ సమస్యను పరిష్కరించకుండా ఉపాధి అవకాశాలు కల్పించకుండా కేసీఆర్ కుటుంబం ఉద్యోగాలు సంపాదించుకొని తెలంగాణ ప్రజలను మోసం చేస్తుందని తెలిపారు. రైతులకు రుణమాఫీ చేయలేదని, దళిత బంధు అందించలేదని, బీసీబందు జాడేలేదని, గహలక్ష్మికి మోక్షం లేదని, డబుల్ బెడ్రూంలో పంపిణీ జరగలేదని అన్నారు. అన్నింటిని బంద్ చేసిన బీఆర్‌ఎస్‌ను నవంబర్ 30న బంద్ చేసి కేసీఆర్ కుటుంబం ఇంట్లో విశ్రాంతి తీసుకునే విధంగా ప్రజలు ఓటు రూపంలో బుద్ధి చెప్పాలని కోరారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న సమస్యల పరిష్కారంతోపాటు నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం కాంగ్రెస్ పార్టీకి సాధ్యమన్నారు. బీఆర్‌ఎస్ పాలనలో ప్ర జలు విసుగు చెందారని, ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. పాలకుర్తి ప్రజలకు సేవ చేసేందుకు ముందుకు వచ్చానని, ఆడబిడ్డగా ప్రజలు ఆశీర్వదించి అసెంబ్లీకి పంపిస్తే ప్రజల సమస్యలను పరిష్కరించడంతో పాటు అండగా ఉంటానని తెలిపారు. ఈ ఎన్నికల్లో మంత్రి ఎర్రబెల్లిని ఇంటికి పంపించడమే ధ్యేయంగా ప్రజలు కష్టపడాలని కోరారు. అంతకు ముందు ఆయా గ్రామాలకు చెందిన బీఆర్‌ఎస్ కార్యకర్తలు సుమారు 150మంది యశస్వినిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్, జిల్లా నాయకులు అనుముల మల్లారెడ్డి, అడ్డూరి రవీందర్రావు పాలకుర్తి ఆలయ మాజీ చైర్మన్ చిలువేరు కష్ణమూర్తి, కాంగ్రెస్ పార్టీ మండల కార్యదర్శి బైరు భార్గవ్, మహిళ అధ్యక్షురాలు బండిపెల్లి మనమ్మ, మండల నాయకులు ప్రజాప్రతినిధులు, ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాల్గొన్నారు.

ఉచిత కరెంటు వద్దు అన్నది ఎవరు ?

- రైతుబంధు ఇవ్వొద్దని ఫిర్యాదు చేసింది ఎవరు ?
- దమ్ముంటే నిరూపించాలి సతీష్ రెడ్డికి సవాల్..
- సీతక్కను న్యాయబద్ధంగా ఎదుర్కోలేకనే అబద్ధాల ప్రచారం
- కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధికార ప్రతినిధి కత్తెర పల్లి భాస్కర్



నవతెలంగాణ - ములుగు

ఉచిత కరెంటు వద్దు అన్నది ఎవరు, రైతుబంధు ఇవ్వొద్దని ఫిర్యాదు చేసింది ఎవరు, దమ్ముంటే నిరూపించు అని రెడ్కో చైర్మన్ సతీష్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కత్తెర పల్లి భాస్కర్ సవాల్ చేశారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇంకెన్నాళ్లు అబద్ధాలతో తెలంగాణ ప్రజలను మభ్యపెడతారని, అనని మాటలు అన్నట్టు గ్లోబెల్స్ ప్రచా రం చేస్తూ సీతక్క పై కుట్రలు పన్నుతున్నారని, ఆయన అన్నారు. నిప్పులాంటి సీతక్కని ముట్టు కునే ధైర్యం లేక దుష్ప్రచారం నిర్వహిస్తూ ప్రజ ల్లోకి వెళ్లాలని చూస్తున్నారని అన్నారు. రైతుబంధు ఇవ్వొద్దని కాంగ్రెస్ ఫిర్యాదు చేసిందా అన్న ప్రశ్నకు సమాధానం ఇస్తూ ఎన్నికల కమిషన్

మిగతా 2లో...

పోలింగ్ కేంద్రాల పేర్లను నిశితంగా పరిశీలించాలి

- ఓటర్ స్లిప్పులు ప్రతి ఒక్కరికి అందేలా ప్రణాళికాబద్ధంగా చర్యలు : జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా



నవతెలంగాణ-భూపాలపల్లి

జిల్లాలో ఉన్న పోలింగ్ కేంద్రాల పేర్లు, చిరునామాలు మరో సారి సరిచూసుకోవాలని, అభ్యంతరాలు ఉంటే వెంటనే సంబంధిత మండల తహసీల్దార్ కు తెలియజేయాలని జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి భవేష్ మిశ్రా అన్నారు. సోమవారం సమీకత కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో లో జిల్లా ఎన్నికల అధికారి భవేష్ మిశ్రా పోలింగ్ కేంద్రాల పై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జిల్లాలో ఉన్న పోలింగ్ కేంద్రాల పేర్లు, చిరునామాలను నిశితంగా పరిశీలించాలని, ఎక్కడైనా పొరపాట్లు ఉంటే వాటిని సరిచేసుకునేందుకు ఎన్నికల కమిషన్ అవకాశం కలిపించిందని అన్నారు. భూపాలపల్లి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో ఉన్న 8 మండలాలో 317 పోలింగ్ కేంద్రాల ఉన్నాయని, మంథని నియోజకవర్గంలో 5 మండలాలో 130 పోలింగ్ కేంద్రాల ఉన్నాయని , వీటిని అన్నీ రాజకీయ పార్టీలకు అందించామని, పోలింగ్ కేంద్రాల పేర్లు సవరించాల్సిన అవసరం ఉంటే వెంటనే సంబంధిత మండల తహసీల్దార్ కు సమాచారం అందించాలని అన్నారు. పోలింగ్ నాడు ఓటరు సరైన పోలింగ్ కేంద్రానికి చేరుకునే విధంగా సహకారం అందించేందుకు ఓటర్ స్లిప్పుల పంపిణీ పకడ్బందిగా జరిగేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, నియోజకవర్గం లోని ఆయా మండలాల తహసిల్దార్లు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

c m y k

అనుదినం... జనస్వరం
2
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మంగళవారం నవంబర్ 07, 2023 www.navatelangana.com

తెలంగాణ ప్రజలు మరో ఉద్యమానికి సిద్ధం కావాలి

సాధనకొరకు, ప్రజా పరిపా లన నెలకొల్పడానికి కాంగ్రెస్ కోరిక తాము ప్రవేశపెట్టిన ఆరు ప్రతిపాదనలు ఒప్పుకోవడంతో మద్దతు ఇవ్వడం జరుగుతుందన్నారు. కేసీ ఆర్ నిరంకుశ పాలన అంతమొందించడానికి, స్వేచ్ఛ, సామా జిక న్యాయం, సమాన అభివృద్ధి, సాధన కోసం సహకారం అందించాలని కోరడం జరిగిందని తెలిపారు. కెసీఆర్ నిరం కుశ పాలనను అంతమొందించడానికి కాంగ్రెసు పార్టీకి మద్ద తు ప్రకటిస్తూ, గెలిచి, అధికారంలోకి వచ్చిన తరువాత కాం గ్రెస్ విధాన రూపకల్ప నలో ప్రాధాన్యత నివ్వాలని కోదం డరాం కోరారు. అందరికి నాణ్యమైన ఉచిత విద్య, వైద్యం అం దించాలన్నారు. ఉపాధి, ఉద్యోగాల కల్పన ప్రధాన లక్ష్యంగా ఆర్థిక విధానాల రూపకల్పన జరగాలి. ఏ ఏడు ఏర్పడిన ఖాళీలను అదే ఏడు క్యాలెండర్ ప్రకారం భర్తీ చేయాలని, స్థానిక ప్రైవేట్ పరిశ్రమలు, వ్యాపార సంస్థలలో భూమి పుత్రులకు అవకాశాలు కల్పించాలన్నారు. సాంప్రదాయ వత్తుల పైన ఆధారపడి బతుకుతున్న వారికి ఆదాయ భద్రత కల్పించాలన్నారు. చిన్న, సన్న, కౌలు రైతుల ఆదాయ భద్రత సాధించాలన్నారు. వీరి భూమి హక్కుల పరిర క్షణకు చర్యలు తీసుకోవాలన్నారు. కెసిఆర్ అవినీతి చర్యలపై విచారణ జరపాలన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహి ళలకు, మైనార్టీలు పేద వర్గాల సంక్షేమం కోసం విధానాలు రూపొందించాలని అన్నారు. ఉద్యమకారుల సంక్షేమం కోసం బోర్డు ఏర్పాటు చేయాలని, అమరుల కుటుం బాలకు సమగ్రమైన సహాయా న్ని అందించాలన్నారు. ఈ సమావేశంలో తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షులు రత్నం కిరణ్, తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు అంబటి శ్రీనివాస్, కుంట్ల ధర్మార్జున్, తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ కామెర గట్టయ్య, తెలంగాణ జన సమితి రాష్ట్ర నాయకులు శివ బైరి రమేష్ షేక్ జావిద్ అశోక్ రెడ్డి సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.



మేడిగడ్డపై ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలి

మహాదేవపూర్ :

రాష్ట్ర ప్రభుత్వం లక్ష కోట్ల రూపాయలతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ బ్యారేజీ కుంగిపోవడం బాధ్యత రాహిత్యంతో చేసిన తప్పిదమే అని, మేడిగడ్డపై ప్రభుత్వం శ్వేతప్తరం విడుదల చేయాలని ప్రొఫెసర్ కోదండరాం విమర్శించారు. సోమవారం మహాదేవపూర్ మండలం మేడిగడ్డ బ్యారేజ్ సందర్శనలో భాగంగా కుంగిన ప్రదేశాన్ని, పిల్లర్లను పరిశీలించారు. అనం తరం ఇంజినీర్లతో మాట్లాడి పలు విషయాలు తెలుసుకు న్నారు. అనంతరం ఆయన మీడియతో మాట్లాడారు. బ్యారే జీకి సంబంధించిన 20వ పిల్లర్ పొంగిపోవడంతో వంతెన కిందికి కుంగిపోయిందని, దీంతో బ్యారేజ్ ప్రమాదంలో ఉందని అర్థం అవుతుందని అన్నారు. దీనంతటికీ ప్రభుత్వమే బాధ్యత వహించాలని అన్నారు. జరిగిన తప్పుని కప్పిపుచ్చు కోవడానికి అనేక రకాల మాయమాటలు చెప్తూ కేంద్ర బందం సరిగా పరిశీలించకుండానే రిపోర్టు ఇచ్చిందని అనడం ఎంత వరకు సంజసమని అన్నారు. దీనిపై నిజానిజాలు తెలిసేలా ప్రభుత్వమే శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఇది చాలాకాలంగా నిలవదని నిపుణులు అభిప్రా యం వ్యక్తం చేస్తున్నారని, దీనిపై సాంకేతిక నిపుణులతో జ్యుడీషియల్ విచారణకు ఆదేశించాలని అన్నారు. ఇప్పటి వరకు జరిగిన డ్యామేజీలో దాదాపు రూ.40వేల నుంచి రూ.50 వేల కోట్ల నష్టం జరిగిందని దీనికి బాధ్యులు ఎవరు స్పష్టంగా శ్వేత పత్రంలో వివరణ ఇవ్వాలని దీనికి పూర్తి బాధ్యత ముఖ్యమంత్రి వహించాలని అన్నారు.ఈ కార్యక్ర మంలో పలువురు పాల్గొన్నారు.

7.36క్వింటాళ్ల సీఎంఎస్ రైస్ పట్టివేత

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలంలోని పస్రా గ్రామంలో సోమవారం ఏడు క్వింటాళ్ల 36 కిలోల సీఎం ఎస్ రైస్ పట్టుకున్నట్లు తాహసిల్దార్ అల్లం రాజకుమార్ తెలిపారు. ఈ బియ్యం ములుగుకు చెందిన మోటం రాంబాబు వాహనంలో తరలి స్తుండగా తగు సమాచారం మేరకు రెవెన్యూ రికార్డు అసిస్టెం ట్ పత్రి పున్నం దాడి చేసి పట్టుకోవడం జరిగిందన్నారు. సివిల్ సప్లై డిప్యూటీ తాసిల్దార్ రాజేశ్వర్ సూచన మేరకు బియ్యాన్ని స్థానిక డీలర్ పోరండ్ల వేణుకు అప్పగించి సంబంధిత వాహనాన్ని పసర పోలీసుల ఆధ్వర్యంలో ఉంచినట్లు తెలిపారు. సి ఎం ఎస్ రైస్ ను ఎవరైనా ఖరీదు చేసి నట్లయితే చర్యలు తప్పవని హెచ్చరించారు.

డిఎస్పి ఫుట్ పెట్రోలింగ్

నవతెలంగాణ -తాడ్వాయి

మండలంలోని నార్లాపూర్, మేడారం గ్రామాలలో సోమవారం, ములుగు డిఎస్పీ ఎన్ రవీందర్, స్థానిక ఎస్సై ఓంకార్ యాదవ్, పస్రా సిఐ శంకర్‌తో కలిసి, స్థానికులతో నడుచుకుంటూ, సంభాషించు కుంటూ ఫుట్ పెట్రోలింగ్ నిర్వహించారు. నడుచుకుంటూనే వెళ్లి నార్లాపూర్, మేడారం పోలింగ్ కేంద్రాలను సందర్శించి, పరిశీలిం చారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగే విధంగా అందరూ సహకరిం చాలని, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకుం టున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియో గించుకోవాలని కోరారు. ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధమని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఆర్పిఎఫ్ ఏసి వర్గీష్, సివిల్ సిఆర్పిఎఫ్ పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

అధిక మెజార్టీతో నాగజ్యోతిని గెలిపించాలి

- **టీఎస్ఆర్‌డీసీ చైర్మన్ మెట్టు శ్రీనివాస్**

నవతెలంగాణ- తాడ్వాయి



ప్రజల కోసం ప్రాణాలర్పించిన ఉద్యమ నేత బడే ప్రభాకర్ అన్న బిడ్డ, ములుగు బిఆర్ఎస్ అభ్యర్థి బడే నాగజ్యోతిని అధిక మెజార్టీతో గెలిపించాలని టి ఎస్ ఆర్ డి సి చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ నాలుగు మండలాల ఇన్చార్జి మెట్టు శ్రీనివాస్ అన్నారు. సోమవారం మండలంలోని కాటాపూర్ లో 9 గ్రామాల బూత్ స్థాయి సమావేశం లో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. సీఎం కేసీఆర్ ప్రవే శపెట్టిన సంక్షేమ పథకాలతోనే రాష్ట్రం సుభిక్షంగా ఉందని మళ్లీ గెలిపించుకుంటేనే మరింత అభివద్ధి జరుగుతుందని ఆయన అన్నారు. ఏటూరునాగరం, ములుగు ఏజెన్సీలో పేద దళిత బహు జనుల కోసం తాడిత పీడిత ప్రజల కోసం ప్రాణాలర్పించిన బడి ప్రభాకర్ అన్న బిడ్డ నాగజ్యోతిని సీఎం కేసీఆర్ ఆశీర్వాదంతో ములుగు టికెట్ బరిలో ఉన్నారని అధిక సంఖ్యలో ఓటు వేసి భారీ మెజారిటీతో బడే నాగ జ్యోతి ని గెలిపించాలని కోరారు. అందరూ కలిసికట్టుగా పనిచేసే ములుగు గడ్డపై బిఆర్ఎస్ జండా ఎగరవే యాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గొంది వాణిశ్రీ, మండల అధ్యక్షుడు దండుగుల మల్లయ్య, మాజీ ఎంపిటిసి, కాటాపూర్ క్లస్టర్ ఇంచార్జి, సీనియర్ నాయకుడు ముంద్రాతి రాజమౌళి, మాజీ జెడ్పిటిసి రామస్వామి శ్రీనివాస్ రెడ్డి, రైతు సమన్వయ కమిటీ నాయకులు, మాజీ మండల అధ్యక్షులు దిడ్డి మోహన్ రావు, ఆత్మ చైర్మన్ దుర్గం రమణయ్య, దొడ్డపల్లి సాంబ య్య, బండారి చంద్రయ్య, బీరెల్లి సర్పంచ్ జాజ చంద్రం, గౌరబో యిన నాగేశ్వరావు, జిసిసి డైరెక్టర్ పులుసం పురుషోత్తం, ఉప సర్పం చ్ ఇంద్రారెడ్డి ప్రధాన కార్యదర్శి పోగు నాగేష్ యూత్ జిల్లా అధ్యక్షులు డేగల సలేందర్ దిలావర్ ఖాన్ మాజీ మండల అధ్యక్షులు వైస్ ఎంపీపీ మాజీ మంత్రి నర్సయ్య, రేగ నరసయ్య నాగక్క విక్రమ్ గ్రామ కమిటీ అధ్యక్షులు రంగు సత్యనారాయణ, కొర్నెబెల్లి శేషగిరి, ఇరుప రామకష్ణ, భాగే కోటేష్, సయ్యద్ హుస్సేన్ వహీద్ తడుకారిష్ కందకట్ట సాంబయ్య కోటయ్య మహేశ్వర చారి లంజపల్లి అని వెంకటేష్ గంగెల్లి విజయ్, దానక నర్సింగరావు, పాలకుర్తి బాబు, బందెల సారయ్య, కొండ బత్తుల లక్ష్మణ్, సోషల్ మీడియా ఇన్చార్జ్ లు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా రాజకీయ పార్టీలు సహకరించాలి

- **జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారిణి ఇలా త్రిపాఠి**

నవతెలంగాణ- ములుగు

శాసనసభ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు రాజకీయ పార్టీలు సహకరించాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారిణి ఇలా త్రిపాఠి అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో శాసనసభ ఎన్నికలపై రాజకీయ పార్టీల ప్రతి నిధులతో జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారిణి ఇలా త్రిపాఠి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎన్నికల ప్రశాంతంగా జరిగేందుకు రాజకీయ పార్టీలు సహకరించాలని తెలిపారు. ఎన్నికలలో పోటీ చేయు అభ్య ర్థులు ప్రచార సంబంధిత సభలు, ర్యాలీలు, సమావేశాలు, వాహ నాలు అనుమతి తీసుకోవాలన్నారు. వార్తా పత్రికలు, ఈ-పేపర్‌లు, టెలివిజన్ ఛానెల్‌లు, స్థానిక కేబుల్ నెట్‌వర్క్ లు, సోషల్ మీడియా, సంక్షిప్త సందేశాలు, ఇతర ఆడియో-వీడియో విజువల్ మీడి యాలతో సహా ప్రకటనలను ఎంసిఎంసి నుండి ముందస్తు అను మతి సంబంధిత అనుమతులను తప్పనిసరిగా తీసుకోవాలని



తెలిపారు. 109 ములుగు నియోజకవర్గ పరిధిలో గల 9 మండ లాల్లో 7 మండలాలు వాజేడు, వెంకటాపురం 119 భద్రాచలం పరి ధిలో వస్తున్నాయని, ఈ మండలాల పరిధిలో అనుబంధ పోలింగ్ కేంద్రాల ఏర్పాటు గురించి, చేంజ్ ఆఫ్ లొకేషన్ గురించి, ఐదు కిలో మీటర్ల కంటే దూరంగా ఉన్న ఓటర్ల కొరకు అదనపు పోలింగ్ కేం ద్రాల నిర్వహణకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, నామి నేషన్ దాఖలు చేయు అభ్యర్థులు ఎన్నికల నియమావళికి లోబడి ఉండాలని, నామినేషన్ దాఖలు చేసే సమయంలో నామినేషన్ల స్వీకరణ కేంద్రానికి 100 మీటర్ల రేడియస్ లోపు నామినేషన్ దాఖలు చేయు అభ్యర్థితో కలిపి 5 మందికి అనుమతి ఉంటుందని అన్నారు. మొత్తం 3 వాహనాలు అనుమతించడం జరుగుతుందని తెలిపారు. ఒక్క అభ్యర్థి 4 సెట్ల నామినేషన్లు దాఖలు చేయవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం అధికారులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వడ్డెర్లు ఓట్ల కోసమేనా...?

- **వడ్డెర సంఘం రాష్ట్ర జేఏసీ కన్వీనర్ తురక వీరబాబు**

నవతెలంగాణ-గోవిందరావుపేట

ఎన్నికలు వచ్చినప్పుడు రాజకీయ పార్టీలు నాయకులు వడ్డెర కులస్తులను ఓటరుగా ఉపయోగించుకొని వదిలి వేస్తున్నారని వడ్డెర సంఘం రాష్ట్ర జేఏసీ కన్వీనర్ తురక వీరబాబు ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం పస్రా గ్రామం లో తెలంగాణ వడ్డెర సంఘం ఆధ్వర్యంలో చల్ల శీను అధ్యక్షతన సమావేశంఏర్పాటు చేయడం జరిగింది. ముఖ్య అతిథిగా సంఘం తురక వీరబాబు హాజరై మాట్లాడుతూ ఈ రాష్ట్రం లో 30లక్షల మంది వడ్డెర్లు ఉన్న వారిని కేవలం ఓట్ల వరకే ఉప యో గించుకొని, ఎటువంటి ప్రభుత్వ పథకాలకు నోచుకోని కులం అంటే అది వడ్డెర కులం అన్నారు. డీఎస్టీలో ఉన్న వాళ్లను బీసీ లో చేర్చారు దీన్ని సవరించి ఎస్టీ జాబితాలో చేర్చాలని డిమాండ్ చేశారు. ఏ రాజకీ య పార్టీ అయితే మాకు మద్దతిస్తుందో ఆ పార్టీకే మా మద్దతు అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ఉప్పు తల్ల కోటి, జిల్లా అధ్యక్షులు ఆలకుంట రమేష్,జిల్లా నాయకులు గండికోట వెంక టస్వామి, మండల అధ్యక్షులు పల్లపు రాజు, యూత్ అధ్యక్షులు శ్రావణ్, తదితరులు పాల్గొన్నారు.





రూ.1000 అందజేయాలి : సీఐటీయూ

నవతెలంగాణ - ములుగు

నవంబర్ 30 అసెంబ్లీ ఎన్నికల విధులు నిర్వహిస్తున్న ఆశా లకు రూ.1000 ఇన్సెంటివ్ ఇవ్వాలని కలెక్టర్ కార్యాలయ అధికారి ప్రసాద్‌కు సోమవారం సీఐటీయూ ఆధ్వర్యంలో వినతిపత్రం అం దించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్ మాట్లాడుతూ పోలింగ్ బూత్‌ల దగ్గర మెడికల్ క్యాంప్ లో విధులు నిర్వహిస్తున్న ఆశా లకు టిఎ, డిఏ ల కింద ఒకరికి 1000 రూపాయలు చొప్పున ఇవ్వాలని అన్నారు. క్షేత్ర స్థాయిలో అందరికి అన్ని రకాలుగా ఆరోగ్య వైద్య సేవలు అందిస్తున్న ఆశా లకు ఫిక్స్ వేతనాలు లేక పనిని బట్టి పారితోషికాలు మాత్రమే ఇస్తున్నారని అన్నారు. ఈనెల 30న పోలింగ్ బూత్‌ల వద్ద మెడి కల్ క్యాంప్‌లో విధులు నిర్వహిస్తున్న ఆశాలకు ఇతర పోలింగ్ సిబ్బంది మాదిరిగా ఆశాలకు కూడా టిఏ, డిఏల కింద వెయ్యి రూపాయలు ఇవ్వాలని కలెక్టర్ ని కోరారు. ఈ కార్యక్రమంలో గుండెబోయిన రవిగౌడ్, ఆశా యూనియన్ జిల్లా అధ్యక్షురాలు రత్నం నీలాదేవి, జిల్లా ఉపాధ్యక్షులు చుంచు మంజుల, కవిత, రజిత, మల్లిక,నస్రీమా,కవిత తదితరులు పాల్గొన్నారు.

ఉచిత కరెంటు వద్దు అన్నది ఎవరు ?

అలాంటిది ఏమీ లేదని చెప్పిన విషయం సతీష్ రెడ్డికి తెలియదా అని, అసలు మీరు రైతుబంధు ఇవ్వాలి అనుకుంటే ఇ ప్పటివరకు ఎలక్షన్ కమిషన్‌కి అనుమతి కోసం లేఖ ఎందు కు రాయలేదని ప్రశ్నించారు. నాణ్యమైన కరెంటు మూడు గంటలు ఇస్తే రైతు లకు ఉప యోగకరంగా ఉంటుందని, నాణ్య తలేని కరెం టు 24 గంటలు ఇచ్చిన ఉపయోగం లేదు అని టీ పీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి చెబితే వక్రీకరించే ప్రయత్నం బీఆర్ఎస్ నాయకులు చేస్తున్నారని అన్నారు. మీ కుట్రలను ప్రజలు తిప్పికొడతారని అన్నారు. 9 సంవత్సరాలు మంత్రిగా చేసిన కేటీఆర్ మొన్న బహిరంగ సభలో మాట్లాడుతూ కర్ణాటక మంత్రి డీకే శివకుమార్ హైదరాబాదులో త్వరలో ఏర్పాటు కాబోతున్న ఒక ప్రఖ్యాత కంపెనీకి రాసినట్టుగా చెబుతూ ఒక నకిలీ లేఖ సష్టించి తెలంగాణ ప్రజలలో సానుభూతి పొందే ప్రయత్నం చేశా రని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి యాసం రవికుమార్, కిసాన్ సెల్ జిల్లా కార్యదర్శి గుంటోజు శంకర్, ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఓరుగంటి అనిల్, మండల ఉపాధ్యక్షులు హర్షం రఘు, కాంగ్రెస్ నాయకులు గంద్రత్ మహేందర్, దాదా రాంబాబు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తోనే మహిళల ఆర్థిక అభివృద్ధి : బత్తుల రాణి

నవతెలంగాణ-గోవిందరావుపేట

రాష్ట్రంలో బీఆర్ ఎస్ తోనే మహిళా సాధికారిత మహిళా ఆర్థిక అభివృద్ధి జరుగుతుం దని బీఆర్ఎస్ మండల మహిళా నాయకురాలు భక్తుల రాణి అన్నారు. సోమవారం మండల కేం ద్రంలో బీఆర్ఎస్ ములుగు నియోజకవర్గ అ భ్యర్థి బడే నాగజ్యోతి గెలుపే లక్ష్యంగా ఇంటిం టి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాణి మాట్లాడుతూ వృద్ధాప్య వితంతు ఆసరా పెన్షన్లు సకాలంలో రావాలన్నా.. గృహలక్ష్మి దళితబంధు రైతుబంధు రైతు బీమా రుణమాఫీ వంటి పథకాలు సక్రమంగా అమలు కావాలన్నా ఆలోచించి బడే నాగజ్యోతిని గెలిపించాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయ కులు ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

గుడుంబా పట్టివేత

నవతెలంగాణ-టేకుమట్ల

మండలంలోని రాఘవపూర్ గ్రామంలో సోమవారం వాహనాల తనిఖీ నిర్వహిస్తున్న క్రమంలో చిట్యాల మండలం ఒంటిప్ప తండ గ్రామానికి చెందిన భూక్యా రాజు అను వ్యక్తి వద్ద 5 లీటర్ల గుడుంబా దొరకగా గుడుం బాను పట్టుకొని అతనిపై కేసు నమోదు చేసినట్లు స్థానిక ఎస్ఐ గట్ల సుధాకర్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఎవరైనా గుడుంబా అమ్మకాలు, తయారుచేపట్టినట్లయితే చర్యలు తప్పవని హెచ్చరించారు. తనిఖీల్లో ఏఎస్ఐ అమరేందర్‌రెడ్డి, కానిస్టేబుల్ మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్
మంగళవారం | నవంబర్ 7, 2023 | www.navatelangana.com

పోలింగ్ కేంద్రాలను, చెక్‌పోస్ట్ పరిశీలించిన ఏసీపీ



నవతెలంగాణ-నల్లబెల్లి

మండలంలోని పలు గ్రామాలలో పోలింగ్ కేంద్రాలను, చెక్ పోస్టను పరిశీలించి వివరాలు తెలుసుకున్న నర్సంపేట ఏసీపీ తిరుమల్. మండలంలోని కొండైల్పల్లి, లెంకాలపల్లి, నందిగామ, రేలకుంట, ముచ్చింపుల, రంగాపూర్, శనిగరం, బోలోనిపల్లి గ్రామాలలో సోమవారం ఆకస్మికంగా ఏసీపీ ఎన్నికలు నిర్వహించే పోలింగ్ కేంద్రాల ను పరిశీలించి సకాలంలో పనులను పూర్తి చేసుకోవాలని తెలిపారు. అనంతరం బోలోని పల్లి గ్రామంలోని ఎంపీపీఎస్ స్కూల్లో విద్యార్థుల తోటి ముచ్చటించి మధ్యాహ్న భోజనం గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఇరిగేషన్ డిపార్ట్మెంట్ ఏఈ స్వాతి ఇన్చార్జిగా నిర్వహిస్తున్న చెక్ పోస్టును సందర్శించి వాహనాల తనిఖీ తీరును పరిశీలించారు.

రిటర్నింగ్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన కలెక్టర్

నవతెలంగాణ-వరంగల్

వరంగల్ మహా నగర పాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో శాసనసభ ఎన్నికల సందర్భంగా ఏర్పాటు చేసిన రిటర్నింగ్ కార్యాలయంను వరంగల్ జిల్లా కలెక్టర్ పీ ప్రావీణ్య సోమవారం ఆకస్మికంగా సందర్శించి నామినేషన్ స్వీకరణ ప్రక్రియ, రికార్డులను పరిశీలించారు.

రీజనల్ మెడికల్ ఎడ్యుకేషన్ సెంటర్ మంజూరు చారిత్రాత్మకం : కేఎంసీ ప్రిన్సిపాల్

నవతెలంగాణ-మట్టెవాడ

కాకతీయ మెడికల్ కళాశాల చరిత్రలో గర్వించదగిన క్షణాన్ని పంచుకోవడం ఆనందంగా ఉందని కేఎంసీ ప్రిన్సిపాల్ డాక్టర్ డి.మోహన్‌దాస్ అన్నారు. ఎన్ఎంసి రీజనల్ మెడికల్ ఎడ్యుకేషన్ సెంటర్‌ను కాకతీయ మెడికల్ కళాశాలకు మంజూరు చేయడంతో సోమవారం ఆ విషయాన్ని తెలియచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాంధీ, భాస్కర మెడికల్ కాలేజీల తర్వాత తెలంగాణలో 3వ స్థానంలో కేఎంసీకి రీజనల్ మెడికల్ ఎడ్యుకేషన్ సెంటర్‌ను మంజూరు చేశారని ఇది ఆనంద దయకమన్నారు. ప్రైవేట్, ప్రభుత్వ వైద్య కళాశాలల ఫ్యాకల్టీలందరికీ ప్రాథమిక వైద్య విద్య కోర్సులు తప్పనిసరి ఉన్న ప్రస్తుత స్థితిలో ఇప్పుడు కేఎంసీ తన స్వంత అధ్యాపకుల కోసం ఐదేళ్లుగా నుండి బేసిక్‌మెంట్ కోర్సును అందిస్తోందన్నారు. ఈ సేవను తెలంగాణలోని ఇతర వైద్య కళాశాలలకు విస్తరించబడిందని తద్వారా వరంగల్ చుట్టుపక్కల ఉన్న మెడికల్ కాలేజీలకు అందుబాటులో ఉంటుందన్నారు. తనకు సహకారం అందించిన ఎంఈయు కన్వీనర్ డాక్టర్ విజయ్‌కుమార్, అధ్యాపకులందరి కృషి అమోఘమన్నారు. రీజనల్ మెడికల్ ఎడ్యుకేషన్ సెంటర్ అనుమతికి సహాయ సహకా రాలు అందించిన సయ్యద్ అలీ ముర్తుజా రిజ్వీ , ప్రిన్సిపాల్ సెక్రటరీ డాక్టర్ రమేష్, డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్, కుమార్ రెడ్డిలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

నామినేషన్ పత్రాలను నిశితంగా పరిశీలించాలి



- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పీ.ప్రావీణ్య

నవతెలంగాణ-వరంగల్

2023 శాసనసభ సాధారణ ఎన్నికల్లో అభ్యర్థులు దాఖలు చేసే నామినేషన్ పత్రాలను ఆర్ఓ నిశితంగా పరిశీలించాలని జిల్లా ఎన్నికలఅధికారి, కలెక్టర్ పీ. ప్రావీణ్య అన్నారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల నామినేషన్ల స్వీకరణపర్వం శుక్రవారం నుంచి ప్రారంభంకావడంతో మూడవ రోజు జీడబ్ల్యుఎంసీలో ఏర్పాటు చేసిన వరంగల్ తూర్పు రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో జరిగే నామినేషన్ల ప్రక్రియను ఆమె పరిశీలించారు. గత శుక్రవారం నుండి సోమవారం వరకు ఐదుగురు అభ్యర్థులు 6 నామినేషన్లు దాఖలు చేశారని, ఎన్నికల సంఘం నిబంధనల మేరకు నామినేషన్ ప్రక్రియ సమర్థంగా జరిగేలా అన్నిచర్యలు తీసు కుంటున్నామని ఆర్ఓ, షేక్ రిజ్వాన్‌బాషా కలెక్టర్‌కు వివరించారు. ఈ సందర్భంగా డీఈఓ ఎలక్టోరల్ పరిశీలన గదిని, నోటీసు బోర్డుపై ప్రదర్శించిన నామినేషన్ల వేసిన వివరాలు, నామినేషన్ల సహా యక కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా డీఈఓ మాట్లాడుతూ నామినేషన్ దాఖలుకు వచ్చే అభ్యర్థులకు నామినేషన్ పత్రాలు 2బిలను రిటర్నింగ్ అధికారి కార్యాలయం వద్ద ఉచితంగా అందించాలని, నియోజకవర్గానికి సంబం ధించిన ఓటరు జాబితాలను అభ్యర్థులు పరిశీలించుకోవడానికి వీలుగాపోలింగ్ కేంద్రం వారీగా జాబితాను అందుబాటులో ఉంచాలని, అదేవిధంగా ఆన్‌లైన్ ద్వారా కూడా పరిశీలించుకునే ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. నామినేషన్ పత్రాల నమోదులో అభ్యర్థులకు సిబ్బంది సహకరించి ప్రతి కాలంలో నమోదు చేసేలా చూడాలని సూచించారు.

సెక్యూరిటీ డిపాజిట్ అనంతరం రిటర్నింగ్ అధికారికి అభ్యర్థి నామినేషన్ పత్రాలను సమర్పించినపుడు అనెగ్జర్-19, ఫా ర్మాట్- 26 అఫిడవిట్, బ్యాంక్ ఖాతా, కులధ్రువీకరణ, ఫోటోలు, ఇతర నియో జకవర్గానికి చెందిన వారైతే వారి ఓటు వి వరాలు తెలిపే సర్టిఫైడ్ కాపీ, అభ్యర్థి పోటీచేసే పార్టీ గుర్తులను తెలియజేశారా లేదా, మొదలై నవి పరిశీలించారు. నామినేషన్ స్వీకరణ అనంతరం స్క్రూటినీకి సంబంధించిన సమయాన్ని అభ్యర్థులకు తెలియజేయాలని కోరారు. నామినేషన్ సమర్పించిన అనంతరం అభ్యర్థులకు ఎన్ని కల ప్రవర్తన నియమావళికి సంబంధించిన వివరాలను తెలియజేసే అభ్యర్థుల కరదీపిక తదితర అందించాలని, నామినేషన్ తో పాటు అభ్యర్థి సమర్పించిన పత్రాల వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు. నామినేషన్ నాటి నుంచి అభ్యర్థుల ఖర్చులను రికార్డులలో నమోదు చేయాలని, ఈ రికార్డుల నిర్వహణ ఎన్నికలు ముగిసేవరకు కొనసాగించాలని ఆదేశించారు. పార్టీలకు చెందిన వారి ఖర్చులను పార్టీ పేరుతో ఏర్పాటు చేసిన రిజిస్టర్‌లో, ఇండిపెండెంట్ అభ్యర్థులకు సంబం ధించిన ఖర్చులను షాడో రిజిస్టర్ లో నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఓ షేక్‌రిజ్వాన్‌బాషా, అదనపు కమిషనర్ అనిసుర్ రషీద్, ఏఆర్ఓ మహ్మద్ఇక్బాల్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ హయాంలో బీడు భూముల్లో సిరుల పంటలు : ఎమ్మెల్యే పెద్ది



నవతెలంగాణ-ఖానాపురం

కాంగ్రెస్ పాలకుల నిర్లక్ష్య వైఖరితోనే ప్రతిష్టాత్మ కమైన పాకాల చెరువు పారకం భూములు బీటలువా రాయి. బీఆర్ఎస్ హయాంలో ముఖ్యమంత్రి కెసిఆర్ సహకారంతో గోదారి జలాలను పాకాల తరలించి బీడు బారిన భూముల్లో సిరులు పండుతున్నాయని నర్సంపేట నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా వారు మండలంలోని రంగాపురం, కొత్తూరు, రాగంపేట, బాలు తండ, ధర్మరావు పేట, భద్రుతండ, వేప చెట్టు తండ, మంగళ వారి పేట, నాజీ తండా, బోటి మీది తండ, బుధరావు పేట గ్రామాలలో సోమవారం ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా వారు ప్రజలతో మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ సహకారంతో గోదారి జలాలను పాకాలకు తరలించడంతో బాధ్యత నెరవేరలేదని, పంట కాలువలకు మహర్దశ కల్పించి శాశ్వత నిర్మాణం చేపట్టి చివరి ఆయకట్టు రైతు పొలాలకు పూర్తిస్థాయిలో నీరు అందించినపుడే నా ఆశయం నెరవేరి రైతుల కోరిక నెరవేరుతుందని అన్నారు. పంట కాలువల నిర్మాణానికి గాను కోటి 40 లక్షలు డిపిఆర్ చేసి ప్రభుత్వం ఫైనాన్స్ డిపార్ట్మెంట్‌లో పెండింగ్లో ఉన్నాయన్నారు. అధికారంలోకి రాగానే శాశ్వత పంట కాలువల నిర్మాణాన్ని చేపడతానని ప్రజలకు హామీ ఇచ్చారు. పోడు రైతులకు హక్కు పత్రాలు అందించామని, గిరిజనేతరులకు కూడా హక్కు పత్రాలు అందిస్తామని అన్నారు. మండలంలో అసైన్డ్ భూములకు పట్టాలు అందించి రైతుబంధు వర్తింప చేస్తామని సూచించారు. నియోజకవర్గం అభివృద్ధి కొనసాగించడానికి ప్రజలు సహకరించాలని, నియోజకవర్గ ప్రజలు పూర్తి సమ్మతితో ఉన్నారని, తప్పనిసరిగా కారు గుర్తుకు ఓటు వేసి అధిక మెజారిటీతో గెలిపించి అధికారం ఇస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆయన వెంట ఓడీసీఎంఎస్ చైర్మన్ రామస్వామి నాయక్, మాజీ మార్కెట్ చైర్మన్ బత్తిని శ్రీనివాస్, ఎంపీపీ వేములపల్లి ప్రకాశరావు, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మహాలక్ష్మి వెంకట రామ నరసయ్య, రైతు సమన్వయ కమిటీ కన్వీనర్ కుంచారపు వెంకట్ రెడ్డి, దేవినేని వేణు, కృష్ణ, సర్పంచులు భూసరమ అశోక్, కందిక నరేష్, భాష బోయిన ఐలయ్య, వెన్ను శతి పూర్ణచందర్, గుగులోత సుమన్, బాదావత్ బాలకిషన్, భూక్య పద్మా వెంకన్న క్లస్టర్ బాధ్యులు, మండల నాయకులు పాల్గొన్నారు.

ఏనుమాముల మార్కెట్‌లో కొండా సురేఖ ప్రచారం



నవతెలంగాణ-కాశిబుగ్గ

ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ లో సోమవారం కాంగ్రెస్ పార్టీ తూర్పు నియోజకవర్గ అభ్యర్థి కొండా సురేఖ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా మార్కెట్‌లోని పత్తి మిర్చి అపరాల యార్డులలో తిరుగుతూ రైతులను, వ్యాపారాలను, గుమస్తాలను, కార్మికులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోని రైతులకు న్యాయం జరిగిందన్నారు. చేతిగుర్తుకు ఓటు వేసి తనను భారీ మెజార్టీ తో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో చాంబర్ ఆఫ్ కామర్స్ మాజీఅధ్యక్షులు కంభంపాటి కుమారస్వామి, కటకం పెంటయ్య, వ్యాపారులు సాగర శ్రీనివాస్, గజ్జల శ్యామ్, బండి జనార్ధన్, పుప్పాల యుగేందర్, కంచ సంపత్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మీసాల ప్రకాష్, కత్తెరశాల వేణు, భైరబోయిన రవియాదవ్, ఎనగంటి నర్సింగ్, హరినాథ్ చందర్, రాజు, శంకర్, బాలరాజు, ఐలయ్య, రాము, శివాజీ, రాజమౌళి, రాజేందర్, మురళి, సురేష్, ఈశ్వర్, సురేందర్, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ అనుకూల శక్తులను ఓడించాలి : సీపీఎం



నవతెలంగాణ-నెక్కొండ

నవంబర్ 30వ జరిగే శాసనసభ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ అనుకూల శక్తులను ఎన్నికల్లో చిత్తుగా ఓడించాలని వామపక్ష ప్రజా తంత్ర శక్తులను బలపరచడం కోసం సిపిఎం పోరాటం చేస్తుందని, దానికోసం ప్రజలందరూ సహకరించాలని సీపీఎం వరంగల్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు భూక్య సమ్మయ్య ప్రజలకు పిలుపు నిచ్చారు. సోమవారం నెక్కొండ మండల కేంద్రం లో సీపీఎం మండల ముఖ్య కార్యకర్తల సమావేశం కామ్రేడ్ బొడ్డు రవి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలో బీజేపీ అధికారంలోకి వచ్చి 9 ఏళ్ళ గడిచిపోయిన అట్టడుగుల ఉన్నటువంటి వ్యవసాయ కార్మికులు, దళితులు, పేదలు, కార్మికులు అలాగే నిరుద్యోగం విద్య వైద్యం లాంటి అనేక సమస్యలను విస్మరిస్తూ ఈ దేశంలో ప్రజలు నిర్మించుకున్నటువంటి ప్రభుత్వరంగ సంస్థలైన ఎల్ఐసి, బ్యాంకింగ్, బిఎస్ఎన్ఎల్, విమానయానం, రైల్వేలను, బొగ్గు ఉత్పత్తి చేసే సంస్థలను ప్రైవేటు వ్యక్తులకు అప్పనంగా అప్పజెప్పడం కోసం పూనుకుందని అందులో భాగంగానే కారు చౌకగా ఆదాని కంపెనీకి అప్పజెప్తోందన్నారు. బీజేపీకి ఈ ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పాలని ఆ యన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో లింగాల మల్లయ్య, బొడ్డుపల్లి ఎంకన్న, లింగాల సుధాకర్, ఉండ్రాతి రాజు, కనుకుల లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పటిక, బెల్లం స్వాధీనం



నవతెలంగాణ-నెక్కొండ

గుండ్లపల్లిరోడ్డు లోని రైల్వే లైన్ పక్కన దాచి ఉంచిన 4 క్వింటాళ్ల బెల్లం 40 కేజీల పటికను స్వాధీన పరుచుకున్న పోలీసులు ఈ బెల్లం, పటికను మహారాష్ట్ర నుండి తీసుకొని వచ్చిన దీక్ష తండాకు చెందిన జాటోత్ మమతను పట్టుకొని ఆమెపై కేసు నమోదు చేసి రూ.1.64 లక్షల విలువైన బెల్లం పటిక ను స్వాధీనంచేసుకున్నట్లు ఎస్సై షేక్ జానీ పాషా తెలిపారు.

మల్లికార్జున స్వామి ఆశీస్సులతో నామినేషన్ దాఖలు

రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు



నవతెలంగాణ-ఐనవోలు

రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సోమవారం ఐనవోలు మల్లికార్జునస్వామిని దర్శించుకుని పూజలు చేశారు. మల్లికార్జున స్వామి వారి ఆశీస్సులతో పాలకుర్తి నియోజకవర్గంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ వేయడానికి సోమవారం బయలుదేరారు. ఈ కార్యక్ర మం లో ఉమ్మడి వరంగల్ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు, ఎంపీపీ మధుమతి రవీందర్ రావు, గ్రామ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

అందరూ ఓటుహక్కు వినియోగించుకోవాలి



నవతెలంగాణ-సుబేదారి

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 49 డివిజన్ రెవెన్యూకాలనీలో ఓటరు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సోమవారం మెప్మా పి డి.భద్రునాయక్ 49వ డివిజన్లో బిఎల్ఓ లు, సూపర్వైజర్లు, సీఓ నాగరాజు, షాకీర్‌తో ఓటరు అవగాహనపై సమావేశం నిర్వహించారు. హనుమకొండ జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశాను సారము స్వీప్ ధ్వర్యంలో ఓటర్లకు ఓటుహక్కు ప్రాముఖ్యత గురించి తెలుపుతూ అందరూ ఓటు హక్కును వినియోగించు కోవాలని ప్రతిజ్ఞ చేశారు. సిఓ, ఆర్పి, అంగన్వాడి టీచర్స్, ఆశాలకు ఓటింగ్ పర్సంటేజిని 100శాతం పెంచాలని అన్నారు. ఓటర్లకు అవగాహన కల్పించడం కోసం 49వ డివిజన్ ఓటర్ అవేర్నెస్ ప్రోగ్రాం ఇంకా ఎక్కువగా చేయాలని మెప్మా పి డి అన్నారు. పోలింగ్ భూత్ లో అన్ని మౌలిక సదుపాయాలు , వికలాంగ ఓటరు లకు ప్రత్యేక సదుపాయాలు,వీల్ చైర్ లను కల్పించ బడుతాయని అందరూ ఓటు ను సద్వినియోగం చేసుకోవాలని మెప్మా పీడీ కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు మాలతి, స్థానికులు ప్రసన్న , గోవింద కుమార్ ,మహమ్మద్ సమద్ తదితరులు పాల్గొన్నారు.

మిషన్ 29 ద్వారా ఓటింగ్ శాతం పెంచాలి

● జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిక్తాపట్నాయక్



నవతెలంగాణ-సుబేదారి

మిషన్ 29 కార్యక్రమం ద్వారా అర్బన్ ఏరియాలో ఓటింగ్ శాతం పెంచేందుకు అధికారులుప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు. సోమవారం కలెక్టర్ తన ఛాంబర్‌లో స్వీప్ కార్యక్రమం, ఎంసిఎంసి పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 100శాతం ఓటింగ్ లక్ష్యంతో అధికారులు పనిచేయాలని ఆదేశించారు. అధికారులు అందరూ ప్రజలకు ఓటు చైతన్యవంతులుగా తయారు చేయాళన్నారు. ఓటర్లకు నవంబర్10 నుంచి 25తేదీ వరకు ఓటరు గుర్తింపు స్లిప్‌లు అందజేస్తామని తెలిపారు. ఓటింగ్ రహస్య పద్ధతిలో జరుగుతుందని తెలియజేశారు.జిల్లాలోని రెండు నియోజకవర్గాల్లో ఓటరు చైతన్యరథం ద్వారా ప్రచారం చేస్తున్నదని, 100 శాతం ఓటింగ్ లక్ష్యంగా ప్రచారం చేస్తుందని తెలిపారు. ఓటరు చైతన్యరథం జిల్లాలో ప్రధాన కూడళ్లు, మార్కెట్స్, బస్ స్టాండ్ లు, జాతరలు, షాపింగ్ మాల్స్, కాలనీల్లో ప్రచారం చేస్తుందని, కళాకారులు ఆట పాటలతో ప్రజలకు చైతన్యం కల్పించాలని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.ఏదైనా ఫిర్యాదులు ఉంటే సివిజిల్ యాప్‌లో ఫిర్యాదు చేయవచ్చని, కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1950కి కాల్‌చేసి ఫిర్యాదు చేయవచ్చని డబ్బు, మద్యం, ఏదైనా వస్తువుల పంపిణీ జరిగినా నేరుగా ఫిర్యాదు చేయవచ్చని, ఫిర్యాదు చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంటాయని తెలియజేశారు. ఈరోజు వరకు టోల్ ఫ్రీ నంబర్ 1950 లో మొత్తం 40 కేసులు నమో దు అవ్వగా సి-విజిల్‌లో ఈ నాటికి 54 కేసులు నమోదు చేయడం జరిగింద ని అందులో 11కేసులు పరిష్కారం చేయడం జరిగిందన్నారు. ఎంసిఎంసి సెల్ ద్వారా చెల్లింపు వార్తలను గుర్తించడం, ప్రచురణ, ముందస్తు అనుమతి లేకుండా ప్రకటనలను ప్రసారం చేయడం, సంబంధిత అభ్యర్థి ప్రచార వ్యయంలో వాటిని లెక్కించడం, సోషల్ మీడియాలో అభ్యర్థులు రాజకీయ పార్టీల ప్రకటనల వంటి వాటిపై తక్షణమే స్పందించడం జరుగుతుందని లోకల్ ఛానెల్స్ లో వచ్చే వార్తలను పూర్తిస్థాయిలో రికార్డు చేయాలని సూచించారు.

వార్తా పత్రికలు, ఈ-పేపర్లు, టెలివిజన్ ఛానెల్‌లు, స్థానిక కేబుల్ నెట్‌వర్క్‌లు, సోషల్ మీడియా, సంక్షిప్త సందేశాలు, ఇతర ఆడియో-వీడియో విజువల్ మీడియాలతో సహా ప్రకటనలను ఎంసిఎంసి నుండి ముందస్తు అనుమతి పొందిన తర్వాత మాత్రమే విడుదల చేయాలని ఈసందర్భంగా ఆయన తెలిపారు. ఎన్నికల నిర్వహించే సమయంలో సామాజిక మాధ్యమాలలో అసత్య ప్రచారాలు ఇతర ప్రాంతాలలో జరిగిన వీడియోలు ఇక్కడ జరిగినట్లు ప్రచారం చేయడం, పాత వీడియోలను ప్రచారం చేయడం, ఎన్నికల నిర్వహణ నేపథ్యంలో ప్రజలను అయోమయానికి గురిచేసే విధంగా అసత్యాలు వదంతులు ప్రచారం చేస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందని మీడియా సర్టిఫికేషన్ మరియు మానిటరింగ్ కమిటి (ఎంసీసీ) పర్యవేక్షిస్తుందని కలెక్టర్ తెలిపారు. సోషల్ మీడియాల్లో తప్పుడు సమాచారం వ్యాప్తి చెందకుండా పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టం చేశారు. కొంత మంది ప్రింటర్లు ఎంసిఎంసి అనుమతి లేకుండా ప్రింటర్స్ పోస్టర్లు, పంప్లెట్స్ ముద్రిస్తున్నరని, తప్పనిసరిగా కమిటీ అనుమతి తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైని కలెక్టర్ శ్రద్ధ శుక్ల, డి ఆర్ వో వైవీ గణేష్, డీఆర్‌డిఏ అడిషినల్ పిడి శ్రీనివాస్, జియం ఇండస్ట్రీ హరిప్రసాద్, జిల్లా సంక్షేమ అధికారి మధురిమా, డిపిఆర్వో లక్ష్మణ్ కుమార్, ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీస్ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌ను గద్దె దించితేనే పేదలకు న్యాయం

హుస్నాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి, మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్



నవతెలంగాణ-ఎల్కతుర్తి

పేదవాడికి న్యాయం జరగా లంటే, కాంగ్రెస్ పార్టీని అధికా రంలో తీసుకువచ్చి బీఆర్ ఎస్ ను గద్దెదించాలని హుస్నాబాద్ కాం గ్రెస్ పార్టీ అభ్యర్థి, మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ అన్నారు. విజయభేరి యాత్ర ప్రచార కార్యక్రమంలో భాగంగా పొన్నం ప్రభాకర్ సోమవారం ఉదయం ఎల్కతుర్తి మండలంలోని సూరారం, దండేపల్లి, వీరనారాయణపూర్, కోతుల నడుమ,వల్బాపూర్ గ్రామాల్లో పర్యటించారు. గ్రామస్తులు, మహిళలు పొన్నంకు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ కి ఓటు వేసి బీఆర్ఎస్ పాలనను అంతమొందించాలని అన్నారు. ఉచిత విద్యుత్, రైతు రుణమాఫీ లాంటి పథకాలు ప్రవేశ పెట్టింది కాంగ్రెస్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో నిర్మించిన కడెం ప్రాజెక్టు ఉక్కులా నిలిచిందని, టిఆర్ఎస్ పాలనలో కెసిఆర్ కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు కుంగిపోవడమే టిఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యానికి పెద్ద నిదర్శనమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారంటీ పథకాలను పూర్తి ప్రణాళికతో అమలు చేసి ప్రజలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటామని స్పష్టం చేశారు. ఈ ప్రచార కార్యక్రమం లో పొన్నం ప్రభాకర్‌తో పాటుగా పిసిసి సభ్యులు బొమ్మనపల్లి అశోక్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు ఇంద్రసే నారెడ్డి, మాజీ మండలాధ్యక్షులు సుకినే సంతాజి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ కాంత్, నరేష్ గౌడ్, పలు గ్రామాల గ్రామ శాఖల అధ్యక్షులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, సోషల్ మీడియ ప్రతినిధులు పాల్గొన్నారు.

గుడిసెవాసులకు అండగా తెలంగాణ ప్రభుత్వం : దాస్యం



నవతెలంగాణ-హన్మకొండ

హనుమకొండ జిల్లా బీఆర్ఎస్ కార్యాలయంలో సోమవారం తెలంగాణ గుడిసెవాసుల సంఘం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ చీఫ్ విప్, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి దాస్యం వినయ్‌భాస్కర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా చీఫ్ విప్ మాట్లాడుతూ వినయ్‌భాస్కర్ మాట్లాడుతూ గుడిసెవాసులతో అనుబంధం ఇప్పటిది కాదని గత కొన్ని ఏళ్ల నుంచి ఈ అనుబంధం ఉందన్నారు. అవసరం ఉన్నప్పుడు అండగా ఉండాలని గుడిసెవాసుల సమస్యలపై గత ప్రభుత్వాలపై పోరాటం చేశానన్నారు. ఇప్పుడు, ఎప్పుడూ వారికి అండగా ఉంటానన్నారు. గుడిసెవాసులకు పట్టాలిచ్చిన ఘనత కేసీఆర్ ప్రభుత్వాన్ని అన్నారు. గుడిసెలు వేసుకున్నటువంటి ప్రాంతంలో వారు ఇబ్బందులు పడకుండా రోడ్లు,లైట్లు, డ్రైనేజీ, త్రాగునీటి వసతి సౌకర్యాలను కల్పించి న్నారు. కార్పొరేటర్‌గా ఉన్నప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంతో గుడిసె వాసుల కోసం వారికి తోడుగా పోరాటం చేసిన ఘనత మా సోదరుడు ప్రణయ్ భాస్కర్ తర్వాత నేను చేశానని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రాంతాల్లో ఉన్నటువంటి గుడిసెవాసులు సుమారు 100 మందికి పైగా కాంగ్రెస్, బీజేపీల నుండి బీఆర్ఎస్ పార్టీలో చేరగా వారిని పార్టీ కండువా కప్పి వినయ్ భాస్కర్ ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కారు ఉపేందర్, సిరబోయిన కరుణాకర్, బొట్ల కుమారస్వామి, ఎర్ర చంద్రమౌళి, ఉపాధ్యక్షులు ఏసబోయిన శ్రీనివాస్, సురేందర్, నాయకులు సమద్, వనమాల, రాజశేఖర్, బిక్షపతి, హస్సేన్ బి, శ్రీలత తోపాటు తదితరులు పాల్గొన్నారు.

31 డివిజన్‌లో కార్పొరేటర్ విస్తృత ప్రచారం



నవతెలంగాణ-హన్మకొండ

వరంగల్ పశ్చిమ నియోజకవర్గం 31వ డివిజన్లో బీఆర్ఎస్ అభ్యర్థి దాస్యం వినయ్‌భాస్కర్‌కు మద్దతుగా స్థానిక కార్పొరేటర్ మామిండ్ల రాజు గడపగడపకు తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మామిండ్ల మాట్లాడుతూ ఉద్యమం నుంచి విద్యార్థులు ఎంతో శ్రమించి కొట్లాడరని వారి సహాయ సహకారాలను వారు చేసిన బలిదానాలను మరువలేనివి అని అన్నారు. వినయ్ అన్నను అధిక మెజార్టీతో గెలిపించుకోవాలని కోరారు. న్యూ శాయంపేట సర్కిల్ నుండి ట్రాన్స్‌ఫార్మర్ గల్లి, గుట్టవాడ, వ్యాయామశాల గల్లి, యాదవకాలనీ, ఇంద్రానగర్, సుజిత్‌నగర్ పలు కాలనీలో ప్రచారాన్ని జరిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్స్ వేల్పుల మోహన్ రావు, డివిజన్ ఇంచార్జ్ జోరిక రమేష్ ,డివిజన్ అధ్యక్షుడు ఆలకుంట వెంకన్న, డివిజన్ సీనియర్ నాయకులు దేవులపల్లి జానకి రాములు, మాజీ డివిజన్ అధ్యక్షులు వేల్పుల వేణుగోపాల్ విద్యార్థి నాయకులు వినయ్ అన్న బలగం బీ ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తోనే యువతకు బంగారు భవిత : ఎమ్మెల్యే చల్లా



నవతెలంగాణ-నడికుడ

బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే యువతకు బంగారు భవిష్యత్ ఉంటుందని పార్టీని అధికారంలోకి తీసుకువచ్చేందుకు కంకణబద్ధులు కావాలని పరకాల ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి చల్లా ధర్మారెడ్డి అన్నారు. సోమవారం నడికుడ మండలం నర్సక్కపల్లి గ్రామం నుండి కాంగ్రెస్, బీజేపీలకు చెందిన యువనాయకులు ఆ పార్టీలకు రాజీనామా చేస్తూ పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరగా వారికి ఎమ్మెల్యే కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ధర్మారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ మోసపూరిత రాజకీయాలు, బిజెపి మత రాజకీయాలు నచ్చకనే ఆ పార్టీలను వీడుతున్నారన్నారు. బి.ఆర్.ఎస్.ప్రభుత్వం తోనే యువతకు బంగారు భవిష్యత్ ఉంటుందని బీఆర్ఎస్‌గెలుపుకోసం యువత ముందుండాలని కోరారు. ప్రతిపక్ష పార్టీలను ప్రజలు నమ్మే పరిస్థితి లేకపోవడంతో గులాబీ పార్టీలోకి పెద్ద ఎత్తున కాంగ్రెస్, బిజెపి నాయకులు చేరుతున్నారని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు దురిశెట్టి చంద్రమౌళి, నాయకులు నందికొండ గణపతి రెడ్డి, నందికొండ జైపాల్ రెడ్డి, సర్పంచ్ తిప్పర్తి సాంబశివ రెడ్డి, కోడెపాక కుమారస్వామి, తాళ్లపెల్లి రమేష్, పాడి చంద్రారెడ్డి, వర్ధం శ్రీధర్‌రెడ్డి, తాళ్లపెల్లి రవీందర్, వర్ధం సునీల్ తదితులు పాల్గొన్నారు.

c m y k

టీఆర్ఎస్ ఖాళీ... కాంగ్రెస్ పార్టీలో చేరిక...



నవతెలంగాణ-కొడకండ్ల

మండలంలోని బోడోనికుంట గ్రామపంచాయతీ చెందిన 60 గిరిజన కుటుంబాలు టీఆర్ఎస్ పార్టీ నుంచి నరసింగాపురం గ్రామానికి చెందిన టిఆర్ఎస్ మాజీ యూత్ అధ్యక్షుడు మధు గౌడ్ వెంకన్న సోమయ్య మండల కేంద్రానికి చెందిన మాజీ డైరెక్టర్ నేతికృష్ణతోపాటు మరికొంతమంది టిఆర్ఎస్ నుంచి పాలకుర్తి నియోజకవర్గం అభ్యర్థి యశస్విని ఝాన్సీ రెడ్డి సమక్షంలో సోమవారం కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలు గ్రామాలలో టిఆర్ఎస్ పార్టీ అరాచకాలకు విసిగి చెంది కాంగ్రెస్‌లో స్వచ్ఛందంగా చేరుతున్నారన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిని ప్రజలు భారీమెజార్టీతో గెలిపించి ఎర్రబెల్లి దయాకర్ రావు పర్వతగిరికి సాగనంపేందుకు ప్రజలు సంసిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సోమ నరసయ్య, మండల పార్టీ అధ్యక్షుడు సురేష్ నాయక్, పాలకుర్తి నియోజకవర్గ యూత్ అధ్యక్షులు రాజేష్ నాయక్, మాజీ ఉపసర్పంచ్ వనం మోహన్, ఎస్సీ, ఎస్టీ సెల్ అధ్యక్షులు, గ్రామ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్‌తోనే తెలంగాణకు శ్రీరామ రక్ష

నవతెలంగాణ-లింగాలఘనపురం



సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం సిఎం కెసిఆర్‌తోనే శ్రీరామ రక్ష అని జెడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ అన్నారు. సోమవారం మండలంలోని కళ్లెం క్లస్టర్‌లో మణిక్యాపురం, మంథోనిగూడెం, జీడికల్, సిరిపురం, కళ్లెం, ఏనబావి, రామచంద్రగూడెంలో గడప గడపకు బీఆర్ఎస్ మ్యానిఫెస్టో చేరవేసే ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణ సంబడ వర్గాల ప్రజలకు సమన్యాయం చేసేందుకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ఘనత సీఎం కెసిఆర్‌దే అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు శ్వేత పూర్ణచంద్, సత్యనారాయణ, మర్రి లక్ష్మీ భాస్కర్ రెడ్డి, చిన్న యాదమ్మ, రాజు, వాణిసురేందర్ రెడ్డి,మండల ముఖ్య నాయకులు మల్లేశం, భాస్కర్ రెడ్డి, భూపాల్ రెడ్డి, మధు, కుమార్ స్వామి, శంకరయ్య, శేఖర్, చంద్రమౌళి, శ్రీనివాస్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. మండల కేంద్రంలోని బూత్ నెంబర్ 214లో బూతు కన్వీనర్ కారంపూరి చంద్రయ్య ఆధ్వర్యంలో బూత్ కమిటీ సభ్యులు ఇంటింటి ప్రచారంలో భాగంగా మన బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి కారు గుర్తుకే ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో కేమిడి యాదగిరి (గ్రామ శాఖ అధ్యక్షులు), మల్ల శ్రీశైలం (పీఏసీఎస్ చైర్మన్), ఎడ్ల రాజు, లింగాల వెంకటేశం, బెజ్జం అశోక్, బోయిని జంపి, ఎడ్ల తిరుపతి, రాగుల వెంకటేశం, ఎడ్ల జంపయ్య, జాగిల్లాపురం అబ్బులు, సలెంద్రీ బాబు, బెజ్జం ఆంజనేయులు, బెజ్జం శ్రీశైలం, బోయిని శివ కృష్ణ, ఎండీ అబిద్,రాగుల జంపేష్, బోయిని రంజిత్, ఎదునూరి నాగరాజు, బోయిని లక్ష్మణ్, లింగాలఆదిత్య, వద్ది ఆంజనేయులు, వంగ జనార్ధన్, పులకరం ఉమేష్, ఎడ్ల సంతోష్, గంగాదేవి క్రాంతి కుమార్, పులకరం నర్సయ్య, బోయిని సత్తయ్య, బోయిని కుమార్, సోమస్వామి, ఆకుల నాగరాజు, బూడిగే మల్లయ్య, డీఎస్పీ ఆకుల లక్ష్మయ్య పాల్గొన్నారు.

ఓటమి భయంతోనే కాంగ్రెస్ పై విమర్శలు

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్



ఓటమి భయంతోనే కాంగ్రెస్ పై కడియం శ్రీహరిపై విమర్శలు చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి కొలిపాక సతీష్ ఆరోపించారు. నియోజక వర్గ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గ ప్రజల ఓట్లతో గెలిచి, అధికారంలో ఉన్నప్పటికీ నియోజకవర్గ కేంద్రంలో కనీసం ఒక డిగ్రీ కళాశాల తేలేదని దుయ్యబట్టారు. నిజాయితీ పరుడుగా చెప్పుకుంటున్న కడియం అవినీతిలో మొట్టమొదటి వరుసలో ఉంటాడని ఆరోపించారు. నియోజకవర్గ ఆలయాల్లో ప్రమాణం చేసి, ప్రచారం చేయాలని సవాల్ విసిరారు.ఇప్పటికైనా కడియం మాటలు వినే స్థితిలో ప్రజలు లేరని నిర్ధారించుకుని చేతి గుర్తుకు ఓటేసి గెలిపిస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ దూదిపాల నరేందర్ రెడ్డి, డైరెక్టర్ చింత ఎల్లయ్య, గట్టు కోటేశ్వర్, తిరుపతి రెడ్డి, జ్యోతి రెడ్డి, మౌనిక, జంపాల శ్రీనివాస్, పరమేశ్వర్, మామిండ్ల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ జెండా ఎగుర వేస్తాం : జగదీష్ చందర్‌రెడ్డి

నవతెలంగాణ-రఘునాథ్‌పల్లి

స్టేషన్‌ఘన్పూర్ నియోజకవర్గం గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామని, కాంగ్రెస్ అభ్యర్థి సింగపురం ఇందిరా విజయం ఖాయమని మాజీ జెడ్పీటీసీ లింగాల జగదీశ్ చందర్ రెడ్డి, ఎంపిపి వరలక్ష్మి నరేందర్, మండల పార్టీ అధ్యక్షులు కోళ్ల రవి గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. సోమవారం రఘునాథ్‌పల్లి మండలం లక్ష్మీ తండా, పత్తేశాపురంలలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ అభ్యర్థి సింగపురం ఇందిరను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గొట్టం భాస్కర్ రెడ్డి, పార్టీ ప్రధాన కార్యదర్శి కావటి భాస్కర్ కొమురెల్లి, జీడికంటి రాజకుమార్, లింగాల జోగారెడ్డి పాల్గొన్నారు.

మహిళలంతా కాంగ్రెస్ వైపే : బడికె ఇందిర

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



రాష్ట్ర ప్రభుత్వ విధానాలకు విసిగిపోయిన మహిళలంతా కాంగ్రెస్ వైపు చూస్తున్నారని ఆ పార్టీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు బడికె ఇందిర అన్నారు. సోమవారం మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో స్థానిక కుర్మవాడ, వీవర్స్ కాలనీల్లో అభ్యర్థి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి గెలుపు కోసం గడప గడపకు ప్రచారం నిర్వహించారు. ప్రజలకు కాంగ్రెస్ ప్రకటించిన ఆరు పథకాలను వివరిస్తూ అవగాహన కల్పించారు. కాలనీలో బీడి కార్మికులతో ముచ్చటించారు.వారి కష్టసుఖాలను అడిగి తెలుసుకున్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే కార్మికుల కష్టాలు తొలగిపోతాయని భరోసా ఇచ్చారు. బతుకమ్మలతో వార్డుల్లో తిరగారు. ఈ కార్యక్రమంలో భువనగిరి మహిళా కాంగ్రెస్ అబ్జర్వర్ శాంతా ఫిలిం, మున్సిపల్ కౌన్సిలర్ వంగాల కళ్యాణి, సర్పంచ్ సుంకరి నిర్మల, మాజీ కౌన్సిలర్ ఆలేటి లక్ష్మి సిద్దిరాములు, కాముని జయ, చెన్నోజు విజయ, కూకట్ల సుజాత, పిఎసిఎస్ డైరెక్టర్ వంగాల మల్లారెడ్డి, ఆలేటి సిద్దిరాములు, జాయ మల్లేష్, బోరెల్లి సిద్దులు, బిర్రు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు ఓటు వేస్తే ఆగమైనట్టే : ఎమ్మెల్సీ కడియం

నవతెలంగాణ-జఫర్‌గడ్



సంక్షేమ పథకాలలో దేశంలోని తెలంగాణ రాష్ట్రం నెంబర్ వన్‌గా ఉంది, సంక్షేమ పథకాలు కొనసాగాలంటే గెలిపించాలని బిఆర్ఎస్ అసెంబ్లీ అభ్యర్థి ఎమ్మెల్సీ కడియం శ్రీహరి పేర్కొన్నారు. మండలంలోని గ్రామ ఆత్మీయ సమావేశాలు మగ్దుంతండ, ఓబులాపురం, తమ్మడపల్లి జి, తిమ్మాపురం, హిమ్మత్ నగర్, సూరారం, తీగారం, గ్రామాలను ఆత్మీయ విస్తృతస్థాయి సమావేశాలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మీరు నన్ను ఆశీర్వదించి ఎమ్మెల్యేగా గెలిపిస్తే అర్హులైన అందరికీ గృహలక్ష్మి కింద ఇళ్ల మంజూరు చేస్తానన్నారు.మీరు నన్ను ఆశీర్వదించి భారీ మెజారిటీతో ఎమ్మెల్యేగా గెలిపిస్తే మీ గ్రామ సమస్యలన్నీ తీరుస్తానన్నారు. కాంగ్రెస్ బిజెపి పార్టీలను నమ్మవద్దని కారు గుర్తుకు ఓటు వేసి అభివృద్ధిని కోరుకోవాలన్నారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలకూ ఓటు వేస్తే మాత్రం మన జీవితాలలో ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుదర్శన్, జెడ్పిటిసి బేబీ శ్రీనివాస్, పిఎసిఎస్ చైర్మన్ కర్ణాకర్ రావు, మాజీ మార్కెట్ చైర్మన్ అన్నం బ్రహ్మారెడ్డి, గుజ్జారి రాజు, రైతుబంధు మండల కో-ఆర్డినేటర్ కడారి శంకర్, మండల పార్టీ అధ్యక్షుడు జయపాల్ రెడ్డి, సర్పంచులు గార్లపాటి నీరజారెడ్డి, బానోత్ లక్ష్మీ స్వామి నాయక్ అన్న పద్మ అశోక్, పొన్నాల జ్యోతి నాగరాజు, తాటికాయల అశోక్, మేడిపల్లి రాజేశ్వరి శ్రీనివాస్, గోనె జయపాల్ రెడ్డి, ఎంపీటీసీల ఫోరా జిల్లా అధ్యక్షులు ఎడ్ల వెంకటస్వామి, సర్పంచుల పురం మండల అధ్యక్షుడు సొంటి రెడ్డి సంపత్ రెడ్డి,ఎంపీటీసీ శివయ్య, యార నీలమ్మ సోమిరెడ్డి, మాజీ ఎంపీపీ గాదపాక అయోధ్య, టిఆర్ఎస్ నాయకులు గాదెపాక సుధాకర్ బాబు, పెద్దిరెడ్డి. మార్కెట్ డైరెక్టర్లు రాజ్ కుమార్, తాటికాయల వరుణ్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

అభివృద్ధి చేసే వాళ్లకు మద్దతు ఇవ్వండి

రఘునాథపల్లి : పనిచేసే పార్టీకి మద్దతు ఇవ్వాలని, అబద్ధపు మాటలు చెప్పే కాంగ్రెస్‌ను ఎవరు నమ్మరని, మాటలతో ప్రజలను మోసం చేసేందుకు కాంగ్రెస్ ప్రయత్నం చేస్తుందని బీఆర్ఎస్ అభ్యర్థి శ్రీహరి అన్నారు. హనుమకొండలో సోమవారం కంచనపల్లి గ్రామానికి చెందిన 50 మంది కాంగ్రెస్ కార్యకర్తలు మండల బీఆర్ఎస్ అధ్యక్షులు వరల రమేష్ యాదవ్, మాజీ జెడ్పిటిసి సభ్యులు రాంబాబు నేపథ్యంలో కడియం శ్రీహరి నాయకత్వంలో చేరారు. శ్రీహరి మాట్లాడుతూ మూడోసారి కూడా బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందని. స్టేషన్‌ఘన్పూర్ నియోజకవర్గంలో అభివృద్ధి చూపిస్తానని, ప్రతీ ఒక్క కార్యకర్త గ్రామాల వారీగా కష్టపడి పని చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నాగేశ్వరరావు, హరినాథ్, జోసఫ్, కామెడీ రాజు తదితరులు పాల్గొన్నారు.

కడియం శ్రీహరికే పూర్తి మద్దతు

-స్టేషన్‌ఘనపూర్ : రానున్న ఎన్నికల్లో నియోజక వర్గంలో గులాబీ జెండా గెలుపే ధ్యేయంగా బీఆర్ఎస్ నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరికే తమ పూర్తి మద్దతు అందిస్తామని గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పల్లె లక్షణ్ గౌడ్ అన్నారు. సోమవారం నియోజకవర్గ కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు గడ్డం రాజు అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గీతకార్మికులకు తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని వివరించారు. కడియం శ్రీహరిని అధిక మెజారిటీతో గెలుపుకు తమ పూర్తి మద్దతు ఇస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు లక్ష్మాణ్‌రావు, వెంకన్న, రమేష్, సంపత్, చిర్ర నాగరాజు, రాందాసు, పులి యాకయ్య, రంగు రమేష్, పులి స్వామి, శ్రీనివాస్, తిరుపతి, యాదగిరి, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా పోరాటాల పార్టీ సీపీఎం : సింగారపు రమేష్

నవతెలంగాణ-పాలకుర్తి రూరల్



ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడే పార్టీ సీపీఎం అని త్వరలో జరగబోయే ఎన్నికల్లో ప్రజాతంత్ర, సామాజిక, లౌకిక పోరాట శక్తులను గెలిపించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సింగారపు రమేష్ అన్నారు. సోమవారం పాలకుర్తి మండలంలోని మంచుపల గ్రామంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి కాకర్ల బాబు అధ్యక్షత వహించగా రమేష్ పాల్గొని మాట్లాడుతూ మూడు నినాదాలతో సీపీఎం ఎన్నికల్లో ప్రజల ముందుకు పోతుందని చెప్పారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ఈ దేశాన్ని చిన్నాభిన్నం చేస్తుందని, మతోన్మాదాన్ని పెంచి పోషిస్తుందని, నియంత్రిత చట్టాలను తీసుకువస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆస్తులన్నీ అదాని, అంబానీ లాంటి కార్పొరేట్ కుబేర్లకు కట్టబెడుతున్నారని చెప్పారు. ఈ నేపథ్యంలో కేంద్రంలో ఉన్న పార్టీని గద్దెదించటం అవసరమని స్పష్టం చేశారు. కమ్యూనిస్టులు బలంగా చట్టసభల్లో ఉన్న కాలంలోనే ఉపాధి హామీ చట్టం, సమాచార హక్కు చట్టం, అటవీ హక్కుల చట్టాలు వచ్చాయన్నారు. ఆర్థిక సంస్కరణలో ప్రైవేటీకరణకు పెద్దపీట వేయకుండా అడ్డుకట్ట వేసింది కమ్యూనిస్టులేనన్నారు. ఎల్ఐసి ఇతర ప్రభుత్వ రంగ సంస్థల ఉద్యోగుల్ని కార్మికుల్ని కాపాడే పోరాటాలు నిర్వహించామన్నారు. ఆ పోరాట చరిత్రను తెలంగాణ ప్రజలు గుర్తు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న,మండల కార్యదర్శి మాచర్ల సారయ్య, మండల నాయకులు సోమసత్యం, కాకర్ల పెద్ద సోమయ్య, కాకర్ల రమేష్, కాకర్ల పద్మ, ఎల్లయ్య, కాకర్ల పెద్దబాబు, కొండయ్య, బిక్షపతి, లక్ష్మి, యాకలక్ష్మి, యాదమ్మ, లచ్చమ్మ, బుచ్చమ్మ, వెంకటయ్య, కాకర్ల ప్రవీణ్, చంద్రమ్మ, సుజాత తదితరులు పాల్గొన్నారు.

ముదిరాజులను కించపరుస్తున్న మంత్రి ఎర్రబెల్లి

రాజకీయ లబ్ధి కోసమే కులాల మధ్య కొట్లాట

నవతెలంగాణ-పాలకుర్తి



ముదిరాజులను కించపరిచే విధంగా రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి వ్యవహరిస్తూ అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని ముదిరాజ్ సంఘం నాయకుడు దాసరి మధు, మామిండ్ల యాకయ్య, జీడి సమ్మయ్యలు ఆరోపించారు. సోమవారం మండల కేంద్రంలో గల మత్స్య కార్మిక సంఘం భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ముదిరాజుల పట్ల ఎర్రబెల్లి దయాకర్ రావు చేస్తున్న అనుచిత వ్యాఖ్యలను ప్రతి ఒక్కరూ ఖండించాలని కోరారు. ముదిరాజుల ఓట్లను దండుకుంటూనే ముదిరాజుల మనోభావాలను దెబ్బతీస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. కులవృత్తిని నమ్ముకున్న ముదిరాజులు చెరువులు రిజర్వాయర్లలో చేపలు పట్టుకుంటూ కుటుంబాలను పోషించుకుంటున్నారని అలాంటివారు రాష్ట్రంలో వేల మంది ఉన్నారని తెలిపారు. రిజర్వాయర్లలో చేపలు ఎవరైనా పట్టుకోవచ్చని మంత్రి ఎర్రబెల్లి రాజకీయ లబ్ధి కోసమే కుట్రలు చేస్తున్నాడని తెలిపారు. బీసీ-డీగాఉన్న ముదిరాజులను బిసి-ఏగా మారుస్తూ అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంతో కేంద్రంలో బిజెపి ప్రభుత్వం నేటి వరకు స్పందించలేదన్నారు. ముదిరాజులకు మంత్రి ఎర్రబెల్లి బేషరత్తుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కుల సంఘం నాయకులు శంకటబోయిన రమేష్ జీడీ శోభన్, జీడీ మనోహర్, దేశబోయిన అశోక్, జీడీ నాగరాజు, ఆంజనేయులు, మధు, సురేష్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్‌లో చేరికలు

నవతెలంగాణ-బచ్చన్నపేట

మండలంలోని కొన్నె గ్రామానికి చెందిన వివిధ పార్టీల నుండి కాంగ్రెస్ చేరడంతో వారికి సోమవారం కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆహ్వానించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గొప్పలు చెప్పుకోవడం కాంగ్రెస్ నైజం కాదని, నిజమైన కాంగ్రెస్ పార్టీ అభిమానంతో చేరిన వారే ఇంతమంది చేరింద్రు అని చెప్పుకునే ఏకైక పార్టీ కాంగ్రెస్ అన్నారు. చేరిన వారందరూ రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చే 6 గ్యారంటీల గురించి ప్రతి గడపగడపకు వివరించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నల్లగోని పుష్ప బాలకిషన్ గౌడ్,వంచ వెంకట్ రెడ్డి, జంగిడి విద్యనాథ్ కంచ రాములు, దాచేపల్లి రాజయ్య, గోలి బుచ్చిరాజు, దిడ్డిగ రమేష్, బొమ్మెన రాజయ్య, మోహన్ రెడ్డి, అట్ల నర్సిరెడ్డి, ఆయా గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

కాంగ్రెస్ ఆరు గ్యారెంటీ పథకాలను పార్టీ అధికారంలోకి రాగానే అమలు చేస్తామని చెబుతూ జనగామ మండలంలోని పెంబర్తి గ్రామ శాక ఆధ్వర్యంలో సోమవారం ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డిని గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బంద్రు సిద్దులు, యూత్ అధ్యక్షులు కొండల్‌రెడ్డి, వార్డు సభ్యులు కోటేశ్వర్‌రావు, సంగటి యాదగిరి, దుర్గాచలం, సమ్మయ్య, ఎల్లయ్య, అంబల సంపత్ తదితరులు పాల్గొన్నారు.

c m y k

సీపీఎం ఎమ్మెల్యే అభ్యర్థి భాస్కర్‌కు ఎన్నికల నిధి అందజేసిన హమాలీ కార్మికులు



నవతెలంగాణ-గార్ల

సీపీఎం మధిర ఎమ్మెల్యే అభ్యర్థిగా పాలడుగు భాస్కర్‌ను ఆపార్టీ రాష్ట్ర కమిటీ ప్రకటించడంతో మండల నివాసి అయిన భాస్కర్‌కు మండలంలోని పలుహమాలీ కార్మికుల ముఠాలు అధ్వర్యంలో ఎన్నికల నిధిని సోమవారం అందించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. కార్మికుడి స్థాయి నుండి కార్మిక యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎదిగిన భాస్కర్‌కు మధిర నియోజకవర్గానికి సీపీఎం పార్టీ తరఫున ఎమ్మెల్యేగా పోటీ చేసే అవకాశం కల్పించిందని రైతులు, వ్యవసాయ కూలీలు, సంఘటిత, అసంఘటిత రంగ కార్మికుల సమస్యలపై అవగాహన కలిగి పోరాట తత్వం కలిగిన భాస్కర్‌ను నియోజకవర్గ ప్రజలు ఓట్లు వేసి అసెంబ్లీకి పంపించాలని సీఐటీయూ మండల కన్వీనర్ కందునూరి శ్రీనివాస్, సివిల్ సప్లై హమాలీ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు అంబటి వీరాస్వామిలు కోరారు. ఎన్నికల నిధి అందజేసిన వారిలో హమాలీ ముఠా మేస్త్రిలు రేకం శ్రీను, మల్లయ్య, సర్వర్, సర్వయ్య, సీపీఎం నాయకులు ఎ.సత్యవతి, ఎస్.కె.మౌలానా, ఎ.రామకృష్ణ, యం.అశోక్, జడ శ్రీను, హమాలీలు తదితరులు ఉన్నారు.

ఎర్రబెల్లిని భారీ మెజార్టీతో గెలిపించాలి : శర్మ

నవతెలంగాణ-పెద్దవంగర



వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పాలకుర్తి అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్ రావును భారీ మెజార్టీతో గెలిపించాలని మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ వెనుకదాసుల రామచంద్రయ్య శర్మ, జెడ్పీటీసీ శ్రీరామ్ జ్యోతిర్మయి సుధీర్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని పలు వీధుల్లో గడపగడపకు బీఆర్ఎస్ కార్యక్రమంలో భాగంగా ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని చూసి, కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలన్నారు. ప్రజా సంక్షేమం కోసం ఓటర్లు బీఆర్ఎస్‌ను ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు ఏదునూరి శ్రీనివాస్, గ్రామ పార్టీ అధ్యక్షుడు బోనగిరి లింగమూర్తి, ఉపసర్పంచ్ శ్రీరామ్ రాము, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు చిలుక బిక్షపతి, యాదవ సంఘం నాయకులు నిమ్మల శ్రీనివాస్, వార్డు సభ్యులు చిలుక రజిత, చెరుకు యాకయ్య, ఏదునూరి సమ్మయ్య, నాయకులు చిలుక సోమయ్య, శంకర్, బిక్షం, వెంకటయ్య, సిద్దు, మహేష్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

రెడ్యాను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

- ఎంపీ మాలోత్ కవిత



నవతెలంగాణ-మరిపెడ

డోర్నకల్ అసెంబ్లీ నియోజకవర్గం నుండి ఏడోసారి పోటీ చేస్తున్న ఎమ్మెల్యే డి.ఎస్ రెడ్యా నాయక్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మహబూబాబాద్ ఎంపీ, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు మాలోత్ అన్నారు. సోమవారం మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని నవీన్ రావు గెస్ట్ హౌస్‌లో రైతు బంధు సమితి మండల కో-ఆర్డినేటర్ కొమ్ము చంద్రశేఖర్ ఎమ్మెల్యే రెడ్యా నాయక్ ప్రచారానికి చేయించిన పాటను విడుదల చేయటం అభినందనీయమని మాలోత్ కవిత అన్నారు. ఆమె చేతుల మీదుగా పాటల సిడిని విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపుడి నవీన్ రావు, బీఆర్ఎస్ యువనేత రవి చంద్ర, జెడ్పిటిసి తేజావత్ శారద రవీందర్, ఎంపీపీ గూగులోత్ అరుణ రాంబాబు, నాయకులు కుడితి మహేందర్ రెడ్డి, జి.వెంకన్న పాల్గొన్నారు.

కాంగ్రెస్ గూటికి కాకిరాల హరి ప్రసాద్ రావు

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్



పాలకుర్తి నియోజకవర్గంలో బీఆర్ఎస్‌కి భారీ దెబ్బ పడింది. నియోజకవర్గంలోని ఎర్రబెల్లి ముఖ్య అనుచరుడు వరంగల్ డిసిసి బ్యాంక్ డైరెక్టర్ తొర్రూర్ పిఎసిఎస్ చైర్మన్ సోమరం గ్రామానికి చెందిన కాకిరాల హరి ప్రసాదరావు శనివారం రాత్రి పీసీసీ అధ్యక్షులు అనుముల రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరడంతో పాలకుర్తి నియోజకవర్గంలో కార్యకర్తలు ఆనందోత్సవాలు జరుపుకున్నారు. గతంలో కాకిరాల హరి ప్రసాదరావు నాయకత్వంలో దుగ్యాల శ్రీనివాసరావు, ఎర్రబెల్లి దయాకర్ రావులను ఎమ్మెల్యేలుగా గెలవడంలో కీలక పాత్ర పోషించాడని ఇప్పుడు కాంగ్రెస్ అభ్యర్థిని యశస్విని ఝాన్సీ రెడ్డి గెలవడంలో కీలక పాత్ర పోషించనున్నాడని నాయకులు చర్చించుకుంటున్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రాష్ట్రంలో ముఖ్య పాత్ర పోషిస్తాడని ఎమ్మెల్సీగా అవకాశం కల్పిస్తారని చర్చ జోరుగా సాగుతుంది. హరి ప్రసాదరావు బాటలో మరికొంతమంది కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోనేందుకు మరి కొంతమంది కీలక నాయకులు సిద్ధంగా ఉన్నట్లు సమాచారం.

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి కాంగ్రెస్

- కాంగ్రెస్ మండలాధ్యక్షుడు కురెళ్ళ సతీష్

నవతెలంగాణ-ఇనుగుర్తి



పేద బడుగు, బలహీన వర్గాలకు అండగా కాంగ్రెస్ నిలుస్తుందని, బడుగు వర్గాల ఆశాజ్యోతి అని ఇనుగుర్తి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కురెళ్ళి సతీష్ అన్నారు. ఇనుగుర్తి మండలం చిన్న నాగారం గ్రామ శివారు పంతులు తండాలో మండల పార్టీ అధ్యక్షులు కురెళ్ళి సతీష్, జిల్లా ప్రచార కో-ఆర్డినేటర్ బైర్ అశోక్ గౌడ్ సోమవారం పంతులు తండాలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలను ప్రజలకు వివరించారు. మురళి నాయక్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈకార్యక్రమంలో గ్రామపార్టీ అధ్యక్షులు గుగులోతు శంకర్, ప్రధాన కార్యదర్శి భూక్య వెంకన్న, వర్కింగ్ ప్రెసిడెంట్ భూక్య బద్రు, భూక్య మల్సురు, భానోత్ దేశ, గుగులోతు స్వరూప, భూక్య హమాలి, గుగులోతు మంగమ్మ, బానోతు వినోద, భూక్య మారోని, కార్యకర్తలు పాల్గొన్నారు.

హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించండి

- భారీగా కాంగ్రెస్‌లో చేరికలు
- కాంగ్రెస్ అభ్యర్థి మురళీ నాయక్

నవతెలంగాణ-గూడూరు



మహబూబాబాద్ నిజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ మురళి నాయక్ సోమవారం గూడూరు మండలంలో తమ ప్రచారాన్ని కొనసాగించారు. గ్రామ గ్రామాన కాంగ్రెస్ అభిమానులు ప్రజలు పెద్ద సంఖ్యలో అభ్యర్థికి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాల నుండి భారీ సంఖ్యలో పలువురు టిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరారు. మండలంలోని మచ్చెర్ల, ఉట్ల, హనుమాన్ తండా, మడ్డవాడ, నీలవంచ, ఎర్రకుంట తండా, బొద్దుగొండ, కొల్లాపురం, జగన్ నాయకులగూడెం, అపరాజు పల్లి, జంగు తండా, గోవిందాపురం, దుబ్బ గూడెం, తాళ్లపాటి తండా, లక్ష్యం పురం తండాలలో మురళి నాయక్ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో మురళి నాయక్‌కు మంగళ హారతులతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మురళి నాయక్ మాట్లాడుతూ మీ అమూల్యమైన ఓటును హస్తం గుర్తుకు వేసి గెలిపించినట్లయితే మీకు సేవకుడిగా,అండగా ఉంటానన్నారు. కాంగ్రెస్ అభిమానులుగా అందరూ కలిసికట్టుగా పనిచేసే నా గెలుపుకు కృషి చేయాలని పిలుపు నిచ్చారు. గత తొమ్మిది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో అవినీతి అక్రమాలు పెరిగాయి తప్ప పేదవాడికి న్యాయం జరిగినా ఆనవాలు లేవని, రానున్నది ఇందిరమ్మ రాజ్యమని పేదలందరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని అందులో భాగంగానే ఆరు గ్యారెంటీ పథకాలను అమలు ఓటర్లకు గుర్తు చేశారు. మండలంలోని వివిధ గ్రామాలలో పేర్కొన్న సమస్యలను తక్షణమే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సీతానగరం గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ కోమండ్ల రమణారెడ్డి, మరి కొందరు బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా కాంగ్రెస్ పార్టీలో చేరారు. బోల్లపల్లి గ్రామానికి చెందిన వార్డ్ మెంబర్ ఏరా గట్టుమల్లుతో పాటు మరికొందరు బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరారు. అలాగే పలు గ్రామాలలో కూడా పార్టీలో చేరారు. ఈ ప్రచార కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు జన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు చిట్టి వెంకన్న, మాధవ్ పెద్ది రమేష్ చందర్ రెడ్డి, మాధవ పెద్ది ప్రదీప్ రెడ్డి, అరెం వీరస్వామి, వాంకుడోత్ కొమ్మలు, అమరేందర్ రెడ్డి, బోల్లి కొండ మధు, సర్పంచులు క్షేత్రస్థాయి నాయకులు, కార్యకర్తలు వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు .

కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రెండు లక్షల ఉద్యోగాల కల్పన

మహబూబాబాద్ : వచ్చే శాసనసభ ఎన్నికల్లో గెలిచి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రెండు లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని మురళీ నాయక్ అన్నారు. ఆదివారం రాత్రి కాంగ్రెస్ పార్టీ క్యాంప్ కార్యాలయంలో కమ్మగాని కృష్ణమూర్తి ఆధ్వర్యంలో శంతన్ రామరాజు అధ్యక్షతన 'నిరుద్యోగ గోస" సదస్సు జరిగింది. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు జెన్నా రెడ్డి భరత్ చాంద్రారెడ్డి, అభ్యర్థి మురళీ నాయక్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా మురళీ నాయక్ మాట్లాడుతూ ఎందరో విద్యార్థులు మేధావులు బలిదానాలతో రక్తపు ముగ్గులు పోసి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో గత పదేళ్లుగా రాక్షస పాలన సాగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ మాజీ మున్సిపల్ చైర్పర్సన్ ఉమా మురళీ నాయక్, నాయకులు కంకర అయ్యప్ప రెడ్డి, నారాయణ్ సింగ్, నోముల తిరుపతి రెడ్డి, గంగాదరి బాలరాజు, అంబాల రాజశేఖర్, ఖరాటే కాజా, హరిప్రసాద్, గణపారపు వీరన్న, జ్యోత్స్న, రాధిక, మాధవి, నర్సయ్య,మాధవి, మమత, రాము,యాసిన్, రఘు, నీల, రజిత, శిరీష, ఉపేందర్, సురేష్, విశాల్, దాసయ్య, వెంకన్న, వసీమ, ప్రభావతి, అర్పిత, నవ్య, చైతన్య, రేణుక, సునీత తదితరులు పాల్గొన్నారు.

ములుగు గడ్డపై గులాబీ జెండా ఎగరవేస్తాం

- బీఆర్ఎస్ అభ్యర్థి నాగజ్యోతి

నవతెలంగాణ-గంగారం



పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం పని చేస్తుందని, పార్టీ ప్రకటించిన మ్యానిఫెస్టో కూడా ప్రజల అవసరాలు, అభ్యున్నతి లక్ష్యంగా రూపొందించిందని ములుగు ఎమ్మెల్యే బీఆర్ఎస్ అభ్యర్థి బడా నాగజ్యోతి అన్నారు. గంగారం మండలంలోని దుబ్బగూడేం గ్రామం నుండి మొదలైన ప్రచారం మండలంలోని అన్ని గ్రామాలను తిరుగుతూ పార్టీ ఏం చేస్తుంది ఏం చేయబోతుందని తెలిపారు. బిఆర్ఎస్ ప్రభుత్వం పేద ప్రజల ప్రభుత్వమన్నారు. జరుగుతున్న అభివృద్ధి మరింత ముందుకు తీసుకువెళ్లేందుకు బీఆర్ఎస్‌ను మరోసారి ఆశీర్వదించి, అండగా నిలవాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ ప్రచారంలో మండలాధ్యక్షులు ఇర్పప సూరయ్య, ప్రధాన కార్యదర్శి ఇస్లావత్ బాలకృష్ణ, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



నామినేషన్ సెట్లతో మంత్రి ప్రార్థనలు

నవతెలంగాణ-తొర్రూరు

అధికార టిఆర్ఎస్ అభ్యర్థి మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు తన నామినేషన్ సెట్లతో సోమవారం స్థానిక జామా మసీదులో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం పాలకుర్తి ఎన్నికల రిటర్నింగ్ ఆఫీసర్ సమక్షంలో మొదటి నామినేషన్ సెట్‌ను దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రెడ్యా గెలుపు ఖాయం : శిరీష మంగీలాల్

నవతెలంగాణ-చిన్నగూడూరు

డోర్నకల్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డీఎస్ రెడ్యానాయక్ భారీ మెజార్టీతో గెలుపు ఖాయమని పగిడిపల్లి సర్పంచ్ శిరీష మంగీలాల్ అన్నారు. సోమవారం మండలంలోని పగిడిపల్లి, బాబోజీ తండాలో ప్రభుత్వం చేపట్టిన పథకాలు, ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచిన పథకాలను వివరిస్తూ ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఎన్నికల సమయంలో ఎన్నడు కనిపించని నాయకులు వచ్చి మాయ మాటలు, గారడీ మాటలు చెప్పి వెళ్లిపోతారని వాళ్లతో వచ్చేది లేదు, ఒరిగేది లేదన్నారు. అదేవిధంగా మండల వ్యాప్తంగా ఆయా గ్రామాలలో బీఆర్ఎస్ శ్రేణులు ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్ వీరయ్య, మండల సీనియర్ నాయకులు మంగ్యా నాయక్, వెంకన్న, వెంకన్న, యాకూబ్, వార్డు సభ్యులు సింధుజ శ్రీపాల్, యూత్ మండల అధ్యక్షులు మురళి, గ్రామ పార్టీ అధ్యక్షులు మల్లయ్య, వీరన్న, చంద్రశేఖర్, రాముడు, మనోహర్, యూత్ అధ్యక్షులు శ్రీకాంత్, కోటి తదితరులు పాల్గొన్నారు.



సముచిత స్థానం కల్పిస్తే మద్దతు ఇస్తాం : అశోక్

నవతెలంగాణ-గూడూరు

ఈ ఎన్నికల్లో ఏపార్టీ అయినా సరే సముచిత స్థానం కల్పిస్తే కురుమలు మద్దతిస్తామని కురుమ జిల్లా సంఘం అధ్యక్షులు చీర అశోక్ తెలిపారు. సోమవారం గూడూరు మండల కేంద్రంలో బీరన్న గుడి వద్ద కురుమల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో కురుమ సంఘం అధ్యక్షుడు చీర అశోక్ మాట్లాడుతూ కురుమలకు ఏ పార్టీ అయితే సముచితమైన న్యాయం చేస్తుందో ఆ పార్టీకి మా కురుమల మద్దతు ఉంటుందని తెలిపారు. ఎన్నికల అనంతరం వెంటనే గొర్లను పంపిణీ చేయాలన్నారు. లేని యెడల ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ముదిగిరి సాంబయ్య, గొండ్ల యాదగిరి, చిట్టే వెంకన్న, ఏరా ముత్తయ్య, కుండే కిషన్, జూకంటి కుమార్ స్వామి,మండల ఉపేందర్, మంగ ప్రభాకర్, గోవిందు సుధాకర్, కంచ మొగిలి, మంగ చేరాలు, కోర దేవేందర్, ముదుగిరి మల్లయ్య, మంగ యాకయ్య, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

ములుగు జిల్లాలో మొదటి నామినేషన్ దాఖలు

- స్వతంత్ర అభ్యర్థిగా మద్దిల వెంకటేశ్వర్లు నామినేషన్ దాఖలు



నవతెలంగాణ- ములుగు

ములుగు ఎమ్మెల్యే స్వతంత్ర అభ్యర్థిగా మంగపేట మండలం (నిమ్మగూడెం)దోమెడ గ్రామానికి చెందిన మద్దిల వెంకటేశ్వర్లు (ఎస్టీ) స్వతంత్ర అభ్యర్థిగా సోమవారం ములుగు రిటర్నింగ్ అధికారి అంకిత్ కి నామినేషన్ అందజేశారు. ఇప్పటివరకు ప్రధాన పార్టీల అభ్యర్థులు ఎటువంటి నామినేషన్లు దాఖలు చేయలేదు.

అభివృద్ధికి పట్టం కట్టండి : గండ్ర వెంకట రమణారెడ్డి

నవతెలంగాణ-చిట్యాల

అభివృద్ధిని చూసి ఓటు వేయాలని మూడోసారి బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గెలిపించి మరింత అభివృద్ధి చేసేందుకు ప్రజలు అవకాశం ఇవ్వాలని భూపాలపల్లి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సోమవారం మండలంలోని వివిధ గ్రామాల్లో పర్యటిస్తూ కారు గుర్తుకు ఓటువేయలని ప్రచారాన్ని జోరుగా కొనసాగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమం కోసమే తెలంగాణ ప్రభుత్వం పాటుపడుతుందని అన్నారు. అందుకు అనుగుణంగా ఎన్నికల మానిఫెస్టోను వివిధ పార్టీలకు భిన్నంగా ప్రజా శ్రేయస్సు కోసం రూపొందించబడిందని తెలిపారు. పేద ప్రజానీకం కోసం ఆలోచించి



సీఎం కేసీఆర్ ప్రజా ఆమోగ్య యోగ్యమైన మానిఫెస్టోను రూపొందించాలని అన్నారు. నాటి ప్రభుత్వం మూడు గంటల కరెంటు, 200 వందలు పింఛన్ ఇవ్వడానికి ప్రజల్ని తిప్పలు పెట్టేదని గుర్తు చేశారు. నేడు తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక 24 గంటల కరెంటు ఇస్తూ రైతన్నలకు గృహాలకు ఆసరా కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్, కేసీఆర్ కిట్టు అనేక పథకాలతో మేలు జరుగుతుందని అన్నారు. ఏ రాష్ట్రంలో లేని విధంగా ముఖ్యమంత్రి కెసిఆర్ అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అన్ని వర్గాల ప్రజలకు అందిస్తున్నారని అన్నారు. మరో సారి ఎమ్మెల్యే గా సేవ చేసే భాగ్యం తనకు కల్పించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మండలంలోని దూత్‌పల్లీ కోతపెట లక్ష్మీపురం తండా,ఒడితల, పాశిగడ్డతండా,గోపాల్ పూర్, గ్రామాలలో ఎన్నికల ప్రచారం విస్తతంగా చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ధావు వినోద వీరారెడ్డి జెడ్పిటిసి సాగర్ పిఎసిఎస్ చైర్మన్ కుంభం క్రాంతి కుమార్ రెడ్డి రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు మడికొండ రవీందర్రావు, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో వలసల పర్వం

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలో బీఆర్ఎస్, బీజేపీ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి వలసల పర్వం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బడితేల రాజయ్య ఆధ్వర్యంలో కొనసాగుతోంది. సోమవారం ఎంపీపీ చింతలపల్లి మలహల్‌రావు ఆధ్వర్యంలో కిషన్ రావు పల్లిలో 50మంది,భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ అధ్యక్షుడు దండు రమేష్,వార్డు సభ్యులు మేనం సతీష్,కుంట సదానందం ఆధ్వర్యంలో తాడిచెర్లలో 40మంది, ఎడ్లపల్లి గ్రామంలో భూపాలపల్లి జిల్లా మత్స్యశాఖ జిల్లా డైరెక్టర్ జంగిడి శ్రీనివాస్, జంగిడి సమ్మయ్య,సర్పంచ్ జనగామ స్వరూప బాపు ఆధ్వర్యంలో 20మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీ మంథని అభ్యర్థి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై కాంగ్రెస్ లో చేరినట్లు వారు తెలిపారు.

సీతక్కను విమర్శించే స్థాయి బీఆర్ఎస్‌కు లేదు

- కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యాణయ్య

నవతెలంగాణ-మంగపేట



తను చేస్తున్న సేవా కార్యక్రమాలతో జాతీయ స్థాయిలో ప్రజాదరణ పొం దిన ఎమ్మెల్యే సీతక్కను విమర్శించే స్థాయి ప్రజాధనం లూటీ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులకు లేదని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యానయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కా ర్యాలయంలో ఆ పార్టీ మండలశాఖ అధ్యక్షుడు మైల జయరాం రెడ్డి ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. అయ్యోరి యాణయ్య పాల్గొని మాట్లా డుతూ సీతక్కపై బీఆర్ఎస్ నాయకులు కుట్ర పూరితంగా చేసిన విమర్శలు సిగ్గుచేటని అన్నారు. ఎమ్మెల్యే సీతక్కకు లభిస్తున్న ప్రజాధరణను ఓర్చుకోలేకనే అర్హత లేని కుడుముల లక్ష్మీనారాయణ చేత విమర్శలు చేయించారని మం డిపడ్డారు. ములుగు నియోజకవర్గ ఎమ్మెల్యేగా సీతక్క గెలిచారు కనుకనే ము లుగును జిల్లా చేశారని, మల్లంపల్లిని మండలం చేశారని, ఏటూరు నాగారం డివిజన్ అయిందని, అలాగే ఏటూర్ నాగారానికి ఫైర్ స్టేషన్ వచ్చిందని తెలిపారు. ప్రజల పక్షాన పోరాడే వ్యక్తిపై విమర్శలు చేయడం దిక్కుమాలిన చర్యగా అభివర్ణించాడు. గతంలో మంగపేట మండలంలోని వివిధ గ్రామా లలో వరదలు వచ్చినప్పుడు రాష్ట్రంలోని అయిదుగురు మంత్రులు వచ్చి పరిశీలన చేసి ఆదుకోలేదన్నారు. గోదావరి వరద వల్ల పంట పొలాలు కోతకు గురిఅవుతుంటే కరకట్ట నిర్మాణానికి హామీ ఇచ్చి ఇప్పుటి వరకు పనులు మొదలు పెట్టలేదని అన్నారు. రానున్న రోజులలో బీఆర్ఎస్ పార్టీకి ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల సమన్వ యకర్త ఆక రాధాకృష్ణ, ఎస్టి సెల్ జిల్లా అధ్యక్షులు గుమ్మడి సోమయ్య, జిల్లా ప్రచార కమిటీ చైర్మన్ పూజారి సురేందర్ బాబు,జిల్లా ప్రధాన కార్యదర్శి సిద్ధంశెట్టి శ్రీనివాస్, జిల్లా సెక్రటరీ తుడి భగవాన్ రెడ్డి, మండల వర్కింగ్ కమిటీ అధ్యక్షులు చెట్టుపల్లి వెంకటేశ్వర్లు, బీసీ సెల్ మండల అధ్యక్షులు ముత్తినేని ఆదినారాయణ, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు టీవీ హిదయతుల్లా, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ హామీలు నమ్మొద్దు

- కాంగ్రెస్ పార్టీ మంథని ఎమ్మెల్యే అభ్యర్థి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

నవతెలంగాణ-మల్హర్‌రావు



బీఆర్ఎస్ హామీలు నమ్మి మోసపోవద్దని జాతీయ కాంగ్రెస్ కార్యదర్శి, తెలంగాణ కాంగ్రెస్ పార్టీ మేనిపేస్టో చైర్మన్, కాంగ్రెస్ పార్టీ మంథని ఎమ్మెల్యే అభ్యర్థి దుద్దిళ్ల శ్రీదర్ బాబు అన్నారు. సోమవారం మండలంలోని మల్లారం గ్రామంలో బీఆర్ఎస్, బీజేపీల నుంచి దాదాపు 200 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు వారికి కాంగ్రెస్ కండువాలు కప్పి దుద్దిళ్ల సాధారణంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పదేళ్ల అధికారంలో ఉన్న ఇచ్చిన హామీలు అమలు చేయని కేసీఆర్ కొత్త హామీలతో ఓట్లు అడుగుతున్నారని మండిపడ్డారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు తథ్యమని, పేదల కోసం కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీ పథకాలు అమలు పక్కాగా జరుగుతున్నాయని అన్నారు. ప్రజలంతా ఎన్నికల్లో తనకు అండగా ఉండి గెలిపించాలని కోరారు. రావులపల్లిని ప్రత్యేక గ్రామపంచాయతీ,సీలింగ్ భూమికి పట్టా, ప్రభుత్వం వచ్చిన వెంటనే చేస్తామన్నారు. అలాగే ఆరు గ్యారంటీలు అమలు చేస్తామన్నారు. ఎంపీపీ చింతలపల్లి మలహల్ రావు, కాగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బడితేల రాజయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు రాజిరెడ్డి, ఎంపీటీసీ ప్రకాష్‌రావు, యూత్ అధ్యక్షుడు గడ్డం క్రాంతి, సింగిల్ విండో డైరెక్టర్ ఇప్ప మొండయ్య, వార్డు సభ్యులు లింగన్నపేట శ్రీదర్, రమేష్,రూపేస్ రావు,మహేష్, రాజేశ్వర్ రావు,మాధవ రావు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీతోనే బంగారు భవిష్యత్

కాంగ్రెస్ పార్టీ గెలిపిస్తేనే సకల జనులకు బంగారు భవిష్యత్ ఉంటుందని మండల కాంగ్రెస్ నాయకులు అన్నారు. జాతీయ కాంగ్రెస్ కార్యదర్శి, మాజీ మంథని ఎమ్మెల్యే దుద్దిల్ల శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు సోమవారం మండలంలోని మల్లారం, రుద్రారం, తాడిచెర్ల, ఎడ్లపల్లి గ్రామాల్లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బడితేల రాజయ్య ఆధ్వర్యంలో ఇంటింటా ఆరు గ్యారంటీలపై విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఇందుకు మంథని ఎమ్మెల్యేగా దుద్దిళ్ల శ్రీధర్ బాబును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. అనంతరం కాంగ్రెస్ పథకాల గ్యారెంటీ కార్డులను పంపిణీ చేశారు. సింగిల్ విండో డైరెక్టర్లు ఇప్ప మొండయ్య, వొన్న తిరుపతి రావు,సంగ్గెం రమేష్, సర్పంచ్ జనగామ స్వరూప బాపు, జంగిడి శ్రీనివాస్, బొబ్బిలి రాజు గౌడ్,,కేశారపు చెంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ నాయకులకు సన్మానం

నవతెలంగాణ-మహాదేవపూర్

మండల కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో సోమవారం మహాదేవపూర్ లో కాంగ్రెస్ పార్టీ భూపాలపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి మతిన్ మండల ప్రధాన కార్యదర్శి ఎం అశోక్‌ను పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ తమపై నమ్మకంతో నియమించిన మంథని ఎమ్మెల్యే దుద్దిల్ల శ్రీధర్ బాబు, శ్రీను బాబు జిల్లా అధ్యక్షులు ఐత ప్రకాష్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు అనుకూలంగా పని చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కోట రజాబాపు, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కటకం అశోక్, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు ఎజాస్ అహ్మద్, మండల ప్రధాన కార్యదర్శి రాగవేంద్ర, టౌన్ యూత్ అధ్యక్షులు నయీంఒద్దిన్, ఎంపీటీసీ అకుతోట సుధాకర్, వార్డ్ మెంబర్స్ ఉస్మాన్,ప్రదీప్, సీనియర్ నాయకులు మెతే సాంబయ్య, తదితరులు పాల్గొన్నారు

బీఆర్ఎస్ గెలుపుతోనే సంక్షేమం : శ్రేణులు

నవతెలంగాణ-మల్హర్‌రావు



బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటుతోనే సంక్షేమ పథకాలు అందుతాయని మండల బీఆర్ఎస్ నాయకులు అన్నారు. సోమవారం ప్రచారంలో భాగంగా మండలంలో దుబ్బపేట,డబ్బగట్టు, మల్లారం, తాడిచెర్ల, ఆన్ సాన్ పల్లి, పెద్దతూండ్ల, రుద్రారం, ఇప్పలపల్లి, కొయ్యూర్, వళ్లెంకుంట, నాచారం, కొండంపేట, గ్రామాల్లో కెసిఆర్ ప్రవేశపెట్టిన బిఆర్ఎస్ ఎన్నికల మేనిపేస్టో ఇకటింటా ప్రచారం విస్తతంగా నిర్వహించారు. మంథని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ అభివద్ధి చేయడం పుట్ట మధూకర్‌తోనే సాధ్యమవుతాయన్నారు. పేద అడబిడ్డలకు పెళ్లిళ్ల,నిరుపేద కుటుంబాలకు ఆర్థికంగా అండగా ఉంటున్నారని చెప్పారు. మంథని గడ్డపై గులాబీ జెండా ఎగిరేలా ప్రతి ఒక్కరు ఆలోచన చేసి కారు గుర్తుకు ఓటు వేయాలంటూ అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ అధ్యక్షుడు రాఘవ రెడ్డి, రైతు బంధు సమితి అధ్యక్షుడు గొనె శ్రీనివాసరావు, నాయకులు చేప్యాల రామారావు, యూత్ అధ్యక్షుడు జాగరి హరీష్,సర్పంచ్ లు పులిగంటి మమత నర్సయ్య, అజ్మీరా ప్రమిలా రాజునాయక్, తదితరులు పాల్గొన్నారు.

జోరుగా సాగుతున్న బీఆర్ఎస్ ప్రచారం

నవతెలంగాణ-టేకుమట్ల

మండలంలో బీఆర్ఎస్ నాయకుల ప్రచారం జోరుగా సాగుతోంది. సోమవారం మండల కేంద్రంతో పాటు మండలంలోని సోమనపల్లి, అంకుషాపూర్ గ్రామాల్లో స్థానిక ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి కూతురు ప్రియాంక రెడ్డి, కోడలు వైశాలి రెడ్డి, బీఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గడపగడప తిరుగుతూ భూపా లపల్లి నియోజకవర్గనికి వేల కోట్ల నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేసిన ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డిని మళ్లీ ఆదరించి గెలిపించలని కోరారు. కేసీఆర్ తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని రాష్ట్రంలో అమలవు తున్న కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, రైతుబంధు, రైతు బీమా, కేసీఆర్ కిట్టు, 24 గంటల కరెంటు లాంటి సంక్షేమ పథకాలు దేశంలో ఏ రాష్ట్రంలో కూడా అమలు కావడం లేదన్నారు. ఈనెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికలలో భూపాలపల్లి గడ్డమీద బీఆర్ఎస్ జెండా ఎగరవేయాలన్నా రు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి, జెడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు సట్ల రవి, మండల ప్రధాన కార్యదర్శి ఆకునూరు తిరుపతి, వైస్ ఎంపీపీ ఐలయ్య, సర్పంచ్ లు పొలాల సరోత్తమ్ రెడ్డి, ఉద్ధమారి మహేష్ యాదవ్, పండుగ శ్రీనివాస్, బిల్లా కంటి ఉమేందర్రావు, ఎంపీటీసీలు ఆది సునీత రఘు, సంఘీ రవి, బిక్కినేని సంపత్ రావు, నాయకులు బొల్లు సరోత్తమ్,తోట గట్టయ్య, బొడ్డు సదయ్య, నిమ్మల స్వామి, నానవేని కుమార్, తదితరులు పాల్గొన్నారు.



కష్టాలు తీర్చేదే కారు పార్టీ : జక్కు రాకేష్

నవతెలంగాణ- కాటారం

ప్రజల కష్టాలు తెలుసుకొని తీర్చేదే బీఆర్ఎస్ అని ఆ పార్టీ అధికారంలోకి తిరిగి రావాలంటే కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని భూపాలపల్లి జిల్లా నాయకులు జక్కు రాకేష్ అన్నారు. సోమవారం కాటారం మండలం దామరకుంట గ్రామంలో ఇంటింటి ప్రచార నిర్వహించారు. పార్టీ మేనిఫెస్టో పత్రాలను ఇంటింటికీ పంచుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన, చేపట్టబోయే సంక్షేమ పథకాలపై ప్రచారం నిర్వహించారు. ఎంపీటీసీ బాసాని రవి, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ విట్టల్, రామ్ శెట్టి ఆంజనేయులు, జిల్లాల శంకర్, జక్కు శ్రావణ్, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

రాజకీయ భిక్ష పెట్టిన బాలసానిని విస్మరించారు

- భద్రాచలం ఎమ్మెల్యే అభ్యర్థి పొందెం వీరయ్య



నవతెలంగాణ/వెంకటాపురం

రాజకీయ భిక్ష పెట్టిన బాలసాని లక్ష్మీ నారాయణను విస్మరించి రాజకీయ లబ్ది కోసం కొందరు నాయకులు ఉన్నారని భద్రాచలం కాంగ్రెస్ అభ్యర్థి పొందెం వీరయ్య ఎద్దేవా చేశారు.మండల కేంద్రంలోని సొసైటీ కళ్యాణ మండపం లో కాంగ్రెస్ ముఖ్యనేతల ఆత్మీయ సమ్మేళనం సోమవారం బ్లాక్ అధ్యక్షులు చిడెం శివ అధ్యక్షత న జరిగింది .ఈ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే అభ్యర్థి పొందే వీరయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ గద్దెనెక్కడం ఖాయమని జోస్యం చెప్పారు. గత ఎన్నికల్లో మండలంలో కాంగ్రెస్ అభ్యర్థికి 4వేలకుకు పైగా మెజారిటీ వ చ్చిందని. ఈ ఎన్నికల్లో ఆ మెజారిటీ 8వేలకు వచ్చేలా ప్రతి కార్యకర్త కృషి చేయాలని అన్నారు. మండలంలో మాజీ ఎమ్మెల్సీ బాలసాని కి గుర్తింపు నివ్వని బీఆర్ఎస్ వీడి కాంగ్రెస్‌లో చేరడంతో కాంగ్రెస్ బలం వాజేడు,వెంకటాపురం మండలాల్లో రెట్టింపు అయిందన్నారు. సమావేశంలో పీఏసీఎస్ అధ్యక్షులు చిడెం మోహనరావు, మండల అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్,సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు నల్లపు దుర్గాప్రసాద్, మన్యం సునీల్ ,బాలసాని శ్రీను, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.



కెనరా బ్యాంకు విద్యా జ్యోతి స్కీంను సద్వినియోగం చేసుకోవాలి

- కెనరా బ్యాంక్ మేనేజర్ జి పూర్ణచందర్‌రావు

నవతెలంగాణ-గోవిందరావు పేట

కెనరా బ్యాంక్ విద్యా జ్యోతి స్కీంను విద్యార్థినులు సద్వినియోగం చేసుకోవాలని కెనరా బ్యాంక్ పసర బ్రాంచ్ మేనేజర్ జి పూర్ణచంద్రావు అన్నారు. సోమవారం మండలంలోని చల్వాయి గ్రామంలో ఎంపీపీఎస్, ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు కే మల్లారెడ్డి ఆధ్వర్యంలో ఎస్సీ ఎస్టీ పేద విద్యార్థులకు కెనరా బ్యాంక్ విద్యాజ్యోతి పథకం కింద ఉపకార వేతనం మేనేజర్ పూర్ణచంద్రరావు అందించారు. మేనేజర్ పూర్ణచందర్ రావు మాట్లాడుతూ కెనరా బ్యాంకు విద్యా జ్యోతి పథకం ద్వారా ఐదు ఆరు ఏడు తరగతులలో విద్యను అభ్యసిస్తున్న బాలికలలో పేద కుటుంబానికి ఎస్సీ, ఎస్టీ చెందిన వారికి ఒక్కొక్కరికి రూ.2500/- సహాయంగా అందించడం జరిగిందన్నారు. 8, 9, 10, తరగతులలో విద్యను అభ్యసించే పేద ఎస్సీ ఎస్టీ బాలికలకు ఒక్కొక్కరికి ఐదు వేల రూపాయల చొప్పున అందించడం జరిగిందన్నారు. విద్యార్థినిలు ఈ ఆర్థిక సహాయాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకొని ఉత్తమ ఫలితాలను సాధించి పాఠశాలకు మరియు ప్రతి ఒక్కరికి మంచి పేరు ప్రతిష్టలు సంపాదించి పెట్టాలని సూచించారు. ప్రతి సంవత్సరం ఎస్సీ, ఎస్టీ పేద విద్యార్థులకు ఈ విధమైన ఆర్థిక సహాయాన్ని కెనరా బ్యాంకు ఆధ్వర్యంలో అందిస్తున్నామని అన్నారు, ఈ సంవత్సరం చల్వాయి పాఠశాలకు విద్యార్థులకు అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు శ్యాంసుందర్ రెడ్డి వాసుదేవరెడ్డి రమేష్ దీప్తి శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కారించాలి

- జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ డి వేణుగోపాల్

నవతెలంగాణ - ములుగు

సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ డి వేణుగోపాల్ ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. జిల్లా అదనపు కలెక్టర్ రెవిన్యూ వేణు గోపాల్ మాట్లాడుతూ తమ శాఖకు సంబంధించి వచ్చిన అర్జీలను సత్వరమే పరిష్కరించాలని, తిరస్కరించిన వాటికి సవివరమైన వివరణ ఇవ్వాలని జిల్లా అధికారులకు సూచించారు. ఈ రోజు ప్రజావాణిలో మొత్తం 8 దరఖాస్తులు రాగా, అందులో 3 రెవెన్యూ శాఖ కు, 5 ఇతర శాఖలకు చెందినవి ఉన్నాయి. స్వీకరించినవాటిలో వివిధ శాఖలకు చెందిన అర్జీలను సంబంధిత శాఖ అధికారులకు సిఫారసు చేశారు.ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈవో ప్రసూన రాణీ, సిపిఓ ప్రకాష్, జిల్లా వైద్య అధికారి అప్పయ్య, ఎస్సీ కార్పొరేషన్ ఈడి తుల రవి, ఇరిగేషన్ అప్పలనాయుడు, బీసీ వెల్ఫేర్ అధికారి లక్ష్మణ్, పశు సంవర్ధక శాఖ అధికారి విజయ భాస్కర్, డి డబ్లూ ఓ ప్రేమ లత, డీపీఓ వెంకయ్య, డిసిఓ సర్దార్ సింగ్, జిల్లా సివిల్ సప్లయ్ అధికారి అరవింద్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీకి ధన బలం ఉంది... నాకు ప్రజా బలం ఉంది

- ములుగు ఎమ్మెల్యే డాక్టర్ ధనసరి సీతక్క
- బీఆర్ఎస్, బీజేపీ నుండి 30 మంది కాంగ్రెస్ పార్టీలో చేరిక

నవతెలంగాణ - ములుగు

బీఆర్ఎస్ పార్టీకి ధన బలం ఉంది నాకు ప్రజా బలం ఉందనీ కాంగ్రెస్ పార్టీ జాతీయనేత ఎమ్మెల్యే డాక్టర్ సీతక్క అన్నారు. ములుగు మండలంలోని కాశిందేవిపేట గ్రామానికి చెందిన బిఆర్ఎస్,బిజెపి పార్టీకి చెందిన మాజీ సర్పంచ్ బానోత్ శారద జగ్గు,వార్డు సభ్యులు వంకొడోత్ వీరమ్మ - రవి మర్రి ఐలయ్య, దుగ్యాల ప్రవీణ్ బిజెపి పార్టీ యూత్ గ్రామ కమిటీ అధ్యక్షులు మేడుదుల కిరణ్, బాదవత్ బద్రు,పోరిక రాజేందర్, కట్ల దేవేందర్, కొత్త పెల్లి రజిత రఘు, ఉప్పుల రవి,లక్ష్మన్ ఓదెలు, రాజు, దేవేందర్, సుబ్బయ్య, కొమురయ్య, ఎండీ మదిర్‌రాజు తదితరులు బీఆర్ఎస్ బీజేపిని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి సీతక్క కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ10 యేండ్లలో మనల్ని దోచుకున్న కోట్ల రూపాయలతో ఓట్లు కొనడానికి వస్తున్నారని, మీరు ఎన్ని కుట్రలు చేసినా గెలిచేది కాంగ్రెస్సే అన్నారు. హుజారాబాద్ ఉప ఎన్నికల్లో 1000 కోట్లు పెట్టిన ప్రజలు బీఆర్ఎస్‌ను



ప్రజలు చిత్తు చిత్తుగా ఓడించారన్నారు. రేపు ములుగులో అదే రిపీట్ అవుతుందన్నారు. నేను గెలిస్తే ప్రజలు గెలిచినట్లు వాళ్ళు గెలిస్తే డబ్బులు గెలిచినట్లు అన్నారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ ఎంత అగం అయిందో ఒక్కసారి ఆలోచన చెయ్యండన్నారు. దొరల పాలన కావాలా ప్రజల వద్దకే పాలన అందించే కాంగ్రెస్ కావాలా మీరే తేల్చుకోండని అన్నారు. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి అధికారంలోకి రావడానికి ఒక్క అవకాశం ఇవ్వండని కోరారు. బీఆర్ఎస్ నాయకులు విచ్చల విడిగా డబ్బులు,మద్యంతో ప్రజలను ప్రలోభాలకు గురిచేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే అరు గ్యారెంటీ పథకాలు అమలు చేస్తామని ఆమె హామీ ఇచ్చారు. రైతులకు 24 గంటల కరెంటు అందించి రైతులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం

తాడ్వాయి :

ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని, రాబోయే రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందని ములుగు ఎమ్మెల్యే డాక్టర్ సీతక్క అన్నారు. సోమవారం మండలంలోని నార్లాపూర్ గ్రామంలో వివిధ పార్టీల నుండి మడకం శోభన్, మడకం లావణ్య, సరస్వతి, పద్మ, శ్రావణ్, అన్వేష్, రిజ్వాన్, తదితర 30 మంది, కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు జరిగాయి. వీరిని కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ కాంగ్రెస్ హయాంలోని అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఇచ్చిన హామీలు అమలు చేసి తీరుతామన్నారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బోల్లు దేవేందర్, పిఎసిఎస్ చైర్మన్ పులి సంపత్ గౌడ్, తాడ్వాయి సర్పంచ్ ఇర్ప సునీల్ దొర, అర్రెం లచ్చు పటేల్, జిల్లా కార్యదర్శి తాండాల శ్రీను, మండల ఉపాధ్యక్షులు ఇప్ప నాగేశ్వర రావు, గ్రామ కమిటీ అధ్యక్షులు మొక్క శ్రీను, అనంతరెడ్డి, పీర్ల వెంకన్న యానాల సిద్దిరెడ్డి ఎనగంటి రామయ్య సంజీవరెడ్డి సంతోష్ రెడ్డి తూలం కష్ణ కట్యూరి భాస్కర్ మొక్క దుర్గయ్య, సంజయ్‌గౌడ్ పాల్గొన్నారు.



మంథిని ప్రజా ఆశీర్వాదసభను విజయవంతంచేయాలి

నవతెలంగాణ -మహాముత్తారం

మంథనిలో జరిగే సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని మహాముత్తారం పీఏసీఎస్ చైర్మన్ సోమ శాంత కుమార్, సర్పంచుల ఫోరం అధ్యక్షులు దూలం మల్లయ్యగౌడ్ అన్నారు. సోమవారం మండలంలోని ములుగుపల్లి గ్రామపంచాయతీలో బీఆర్ఎస్ మేనిఫెస్టో ఇంటింటి ప్రచారంచేశారు. మంథనిలో ఈనెల 7న జరిగే సభను పార్టీ కార్యకర్తలు, నాయకులు, వివిధ సంఘాల నాయకులు పుట్ట మధు అభిమానులు, మహిళలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేసి పుట్ట మధు గెలుపుకు నాంది పలకాలని వారు అన్నారు.

వైద్య సేవలు అందించడంలో ముందుండాలి

- జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ పవన్ కుమార్

నవతెలంగాణ -తాడ్వాయి



ఏజెన్సీ ప్రాంతాలలో ఆశా వర్కర్లు వైద్య సేవలు అందించడంలో ముందుండాలని కొడిశల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి, జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ పవన్ కుమార్, సెకండ్ మెడికల్ ఆఫీసర్ గౌతమ్ లు అన్నారు. సోమవారం మండలంలోని కోడిశెల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశాలు, ఏఎన్ఎం, స్టాఫ్ నర్స్ లకు ఆశా డే కార్యక్రమం నిర్వహించారు. ఆశావర్కర్లకు వ్యాధి నిరోధక టీకాల ఆవశ్యకతపై అవగాహన కల్పించారు. బిపి, షుగర్ ఉన్న వారికి ముందస్తుగా పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేయాలన్నారు. గర్భిణిలు ప్రభుత్వాసుపత్రిలో చేరేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి విజయ్, ఎంఎల్‌హెచ్ పి శ్రావణి, సూపర్వైజర్ పద్మ, వర్మసిస్ట్ మోకాల స్వామి, ల్యాబ్ టెక్నీషియన్ కోటే శ్రీనివాస్, స్టాఫ్ నర్సులు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీలో బారీ చేరికలు

నవతెలంగాణ -కాటారం



బీఆర్ఎస్ పార్టీలో రోజురోజుకు చేరికల పర్వం కొనసాగుతూనే ఉంది. కాంగ్రెస్ ,బీజేపీలకు చెందిన నాయకులు,కార్యకర్తలు స్వచ్ఛందంగా బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారు. మంథని నియోజకవర్గంలోని కాటారం మండలాలకు చెందిన పలువురు బీఆర్ఎస్ గూటికి చేరు తుండటంతో రాజకీయ సమీకరణాలు మారుతున్నాయి. గత వారం రోజులుగా కాంగ్రెస్, బిజేపీ కంచుకోటగా నిలిచే కాటారం మండలం నుంచి బారీగా చేరికలు జరుగుతున్నాయి. తాజాగా మంథని పట్టణంలోని రాజగృహంలో కాటారం మండలానికి చెందిన భూపా లపల్లి జిల్లా బీజేపీ జిల్లా కోశాధికారి దుర్గం తిరుపతితో పాటు సుమారు 100మంది ఆయన అనుచరులు బీఆర్ఎస్‌లో చేరారు. వారికి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివద్ధిని చూసి బీఆర్ఎస్‌లోకి రావడం జరిగిందని, అభివద్ధి, సేవ చేసే బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్ గెలుపు కోసం పనిచేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు తోట జనార్దన్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు జక్కు రాకేష్, రామిళ్ళ కిరణ్ భూపెల్లి రాజు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే...

- జెడ్పిటిసి గండ్ర పద్మ సత్యనారాయణరావు

నవతెలంగాణ-రేగొండ

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే అభివద్ధి జరుగుతుందని గణపురం జడ్పిటిసి గండ్ర పద్మ సత్యనారాయణరావు అన్నారు. సోమవారం పీసీసీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గండ్ర సత్యనారాయణ రావును గెలిపించాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇప్పకాయల నరసయ్య ఆధ్వర్యంలో మండలంలోని చెన్నాపురం గ్రామంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. పద్మ సత్యనారాయ ణరావు హాజరై ఇంటింటికి తిరుగుతూ మహిళలకు బొట్టు పెడుతూ ఓటు అభ్యర్థించారు. పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ పథకాలను ప్రజలకు వివరించారు. పది ఏళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసింది శూన్యమని ఆరోపించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను పూర్తిగా విస్మరించారని అన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి గండ్ర సత్యనారాయణరావును గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పట్టేం శంకర్, బండారి దేవేందర్, బోట్ల మధుసూదన్, మొట్టె కిరణ్ పటేల్, ముడుతనపల్లి శంకర్, తరుణ్, మొగిలి, రవి తది తరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిన గోగుల నాగేందర్

నవతెలంగాణ-మహాదేవపూర్

మంథని రాజ గృహలో నేతకానీ సంఘం నేతగాని సంఘం మహాదేవపూర్ మండల అధ్యక్షులు గోగుల నాగేందర్ బీఆర్ఎస్ ఎస్ సి సెల్ మండల అధ్యక్షులు వేమునిరి జక్కయ్య ఆధ్వర్యంలో సోమవారం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధుకర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఆయనకు కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. కుదురుపల్లి గ్రామశాఖ అధ్యక్షులు కావేరి దుర్గయ్య, మండల ఆర్గనైజర్ తలారి గట్టయ్య, యూత్ అధ్యక్షులు అమురాజీ శ్రీనివాస్, సీనియర్ నాయకులు సోన్నారి రమేష్, గోగుల మధు, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి ఓటెయ్యండి.. : గండ్ర వెంకటరమణారెడ్డి

- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేసిన అభివద్ధి, సంక్షేమ పథకాలను చూసి ఓటు వేయాలని భూపాలపల్లి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. సోమవారం భూపాలపల్లి మండలం ఎస్ఎం కొత్తపల్లి, భూపాలపల్లి మున్సిపల్ 30వ వార్డులలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గడపగడప తిరుగుతూ ఓటర్లతో ముచ్చటించారు. గ్రామ సెంటర్లలో ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్లో ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కేసీఆర్ రైతు సంక్షేమానికి పెద్దపీట వేసి రైతుబంధు, రైతు భీమా లాంటి పథకాల ప్రవేశపెట్టి దేశంలో ఎక్కడలేని విధంగా రైతులకు 24 గంటల ఉచిత కరెం టు ఇచ్చాడని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మళ్లీ కరెంటు కష్టాలు తప్పవని, కర్ణాటకలో ఇప్పటికే కరెంటు లేక రైతులు ధర్నా, రాస్తారోకోలు చేస్తున్నారని వివరించారు.



భూపాలపల్లి నియోజకవ ర్గాన్ని ప్రభుత్వ సహకారంతో మౌలిక వసతుల కల్పనకు, అనేక అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ అభివద్ధి కొనసాగాలంటే రాష్ట్రంలో కేసీఆర్, భూపాలపల్లిలో తనను అధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ కల్లెపు శోభ రఘుపతిరావు, ఎంపీపీ మందల లావణ్య విద్యాసాగర్‌రెడ్డి, ఎంపీటీసీ తరాల నరసింగం, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్‌గౌడ్ పట్టణ అధ్యక్షుడు కటకం జనార్ధన్, 30వ వార్డ్ కౌన్సిలర్ మాడ కమల, భారత జాగతి జిల్లా అధ్యక్షుడు మాడ హరీష్ రెడ్డి పాల్గొన్నారు.

అసంక్రమిత వ్యాధులపై అవగాహన కల్పించాలి : వైద్యాధికారి సుమలత

నవతెలంగాణ-ఏటూరు నాగారం ఐటీడీఏ



అసంక్రమిత వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించి వారికి మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఆశాలు కృషి చేయాలని రొయ్యూరు పీహెచ్‌సీ వైద్యురాలు సుమలత అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని పల్లె దవాఖానలో జరిగిన ఆశాడే, అసంక్రమిత సర్వేపై అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా సుమలత పాల్గొని మాట్లాడుతూ బీపీ, షుగర్ ఉన్నవారికి మందులు ఇస్తూ కొత్తగా బీపీ, షుగర్ గ్రస్తులను గుర్తిం చి అవగాహన కల్పించాలన్నారు. వారిలో వచ్చే అనారోగ్య సమస్యలను కూడా ఆశాలు గుర్తించాలన్నారు. జ్వరాల విషయంలో జాగ్రత్తలు తీసుకుంటూ సర్వే చేస్తున్న క్రమంలో వారి పూర్తి వివరాలను నమోదు చేసుకోవాలన్నారు. క్రమం తప్పకుండా జ్వరపీడితులు, వ్యాధి గ్రస్తులకు మందులు అందించాలన్నారు. కార్యక్రమంలో వైద్యులు ఛాముండేశ్వరి, డాక్టర్ సుచరిత, హెచ్ఈ స్వరూపరాణి, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఓబీసీ మండల అధ్యక్షులుగా మొండయ్య నియామకం..

నవతెలంగాణ-మహదేవ్‌పూర్



ఏఐసీసీ కార్యదర్శి, మాజీ మంత్రివర్యులు, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబు బేగ్లూర్ గ్రామానికి చెందిన పోలు మొండయ్యను కాంగ్రెస్ పార్టీ బీసీసి మండల అధ్యక్షులు గా సోమవారం నియమించారు. అనంతరం పోలు మొండయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం, శ్రీధర్ బాబును అత్యధిక మెజారిటీతో గెలిపించడమే లక్ష్యంగా కృషి చేస్తానన్నారు. నాపై నమ్మకంతో నన్ను నియమించిన ఏఐసీసీ సెక్రెటరీ, మాజీ మంత్రివర్యులు ,మంథని శాసనసభ సభ్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు, శ్రీను బాబులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తన నియామకానికి సహకరించిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అక్బర్‌ఖాన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కోట రాజబాపు, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కటకం అశోక్, జెడ్పీటీసీ గుడాల అరుణ శ్రీనివాస్, ఎంపీపీ రాణిబాయి రామరావు, సీనియర్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

బహుజన పూజారులకు నెలకు రూ.15 వేలు అందించాలి

నవతెలంగాణ -తాడ్వాయి



గ్రామీణ ప్రాంతాల్లోని బహుజన పూజారులకు దీప దూప నైవేద్య ఖర్చులకు నెలకు రూ.15వేల ఆర్థిక సాయం ప్రభుత్వం అందించాలని బహుజన పూజారుల సంఘం ములుగు జిల్లా ఇన్‌చార్జి మానెపల్లి వేణు డిమాండ్ చేశారు. సోమవారం మండలంలోని కాటాపూర్ గ్రామంలో బహుజన పూజారుల సంఘం మండల మహిళా అధ్యక్షురాలు మార్క ధనలక్ష్మి ఆధ్వర్యంలో ఘనంగా డబ్బు చప్పులతో గ్రామమదేవతలకు దీప దీప నైవేద్యాలతో బోనాలు సమర్పించారు. ఈసందర్భంగా వేణు మాట్లాడుతూ ప్రభుత్వం శివశక్తులకు ఇచ్చిన హామీలు అధికారికంగా ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. శివశక్తులకు ప్రభుత్వం గుర్తింపు కార్డులు దీప దూప నైవేద్య పథకం అమలు చేసి నెలకు రూ.15 వేలు అందించాలన్నారు. తెలంగాణ సంస్కృతిని తెలియజేసే, బోనాల పండుగను గుర్తించి శివశక్తులకు ప్రభుత్వ సంబంధించిన అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో శివసత్తులు చిప్ప లక్ష్మీనారాయణ, పల్లపు హరీష్, కొంచెం శ్రీనివాస్, కొంక నాగరాజు, నూనె పద్మ, మునెమ్మ, లతా, కుమారి, ధనలక్ష్మి 150 మంది శివసత్తులు పాల్గొన్నారు.

విశ్వరూప మహాసభను జయప్రదం చేయాలి : ఎమ్మార్పీఎస్

నవతెలంగాణ-చిట్యాల

ఈనెల 11న హైదరాబాద్‌లో జరిగే విశ్వరూప మహాసభను జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పి జిల్లా ఇన్‌చార్జి బొల్లి బాబు అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు నెరల్ల ఒదేలు ఆధ్వర్యంలో హైదరాబాదులో 11న పరేడ్ గ్రౌండ్‌లో జరిగే మాదిగల విశ్వరూపం మహాసభ కరపత్రాలను జిల్లా ఎమ్మార్పీఎస్ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈకార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ ఎమ్మెస్పీ జిల్లా ఇన్‌ఛార్జ్ బొల్లి బాబు, భూపాలపల్లి నియోజకవర్గం ఇన్‌ఛార్జ్ గాజుల బిక్షపతి లు పాల్గొని మాట్లాడుతూ మాదిగా ఉపకులాలు ప్రధాన ఏజెండా ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ ముఖ్యమని కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వాన్ని కనువిప్పు కలిగే విధంగా మాదిగలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. విశ్వరూప మహాసభతో భారత ప్రధాని నరేంద్ర మోడీ కనువిప్పు కలిగి విశ్వరూపం మహాసభలో ఏబిసిడి వర్గీకరణ సమస్యకు పరిష్కారం చూపే విధంగా అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు బట్టు విజయ్ కుమార్ మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఎమ్మార్పీఎస్ జిల్లా దోర్నాల రాజేందర్ మాదిగ వర్గం సురేష్ మాదిగ మాదిగ యువసేన జిల్లా నాయకులు మంద తిరుపతి మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు మండల కిరణ్ మాదిగ ఎమ్మార్పీఎస్ మండల నాయకులు రవి మాదిగ ఉపేందర్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయండి

నవతెలంగాణ-మల్హర్‌రావు

ఎన్నికల ప్రచారంలో బాగంగా నేడు (మంగళవారం) మంథనిలో నిర్వహించే బీఆర్ఎస్ పార్టీ అధినేత, సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని రైతు బంధు సమితి అధ్యక్షుడు గోనె శ్రీనివాసరావు సోమవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మేము మా కుటుంబం, బీఆర్ఎస్ పార్టీ అనే నినాదంతో మండలంలోని అన్ని గ్రామాల్లోని బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు ప్రతి ఒక్కరు సీఎం సభకు తరలిరావాలన్నారు. కేసీఆర్ సభను విజయవంతం చేయాలన్నారు. సీఎం కెసిఆర్ బి ఆర్ ఎస్ మంథని నియోజకవర్గ అభ్యర్థి పుట్ట మధన్నల ఆధ్వర్యంలో జరిగే ప్రజా ఆశీర్వాద సభకు మహాదేవపూర్ మండల బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు భారీ సంఖ్యలో తరలి రావాలని కోరారు.

మహదేవ్‌పూర్ బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా అశోక్ నియామకం

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మహాదేవపూర్ బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా .ఎం అశోక్ నియామకం అయినందున మగాని అశోక్‌ను మహాదేవపూర్ మండల కాంగ్రెస్ నాయకులు. సన్మానించారు. ఈసందర్భంగా అశోక్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన ఏఐసీసీ కార్యదర్శి, మాజీ మంత్రివర్యులు, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, దుద్దిళ్ళ శ్రీనుబాబు, మహాదేవపూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కోట రాజబాబు ప్రతి ఒక్కరికి హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మహదేవ్‌పూర్ టౌన్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా లింగాల సుందర్ నియామకం..

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

ఏఐసీసీ కార్యదర్శి, మాజీ మంత్రి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు భూపాల పల్లి జిల్లా ఎస్సీసెల్ అధ్యక్షులు దండు రమేష్, మంథని డివిజన్ అధ్యక్షులు మంథని సత్యం ఆదేశాల మేరకు మహాదేవ్‌పూర్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు లేతకరి రాజబాబు అధ్వర్యంలో సోమవారం మహాదేవ్‌పూరర్ టౌన్‌కి చెందిన లింగాల సుందర్‌ను కాంగ్రెస్ పార్టీ మహాదేవపూర్ (టౌన్)ఎస్సీసెల్ అధ్యక్షులుగా నియమించారు. ఈ నియామక పత్రాన్ని మండల అధ్యక్షులు అక్బర్ ఖాన్ చేతుల మీదుగా అందజేశారు. ఈకార్యక్రమంలో మహాదేవపూర్ మండల ప్రధాన కార్యదర్శి చేకూర్తి శంకరయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కోట సమ్మయ్య, మోతే సాంబయ్య, చేకుర్తి మల్లయ్య, స్వామి రాజులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ సోషల్ మీడియా ఇన్‌చార్జి అనిల్‌కు ఎమ్మెల్యే దుద్దిళ్ల శుభాకాంక్షలు

నవతెలంగాణ-మల్హర్ రావు



మంథని కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇన్‌చార్జి, కాంగ్రెస్ యూత్ నాయకుడు ఇందారపు అనిల్ పుట్టినరోజు వేడుకలు సోమవారం మంథనిలో ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగాఎఐసీసీ కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ శ్రీధర్‌బాబు హాజరై పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపి కేక్ తినిపించారు. ఈసందర్భంగా అనిల్‌ని ఆశీర్వదించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

వికలాంగ విద్యార్థికి ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-గోవిందరావుపేట



మండలం లోని బుస్సాపూర్ గ్రామానికి చెందిన ఎడవల్లి రాజిరెడ్డి - జీవితల కుమారుడు ఎడవెల్లి ఆజాద్ రెడ్డి తన మొదటి వేతనంలో రూ.వెయ్యి సోమ వారం మండలంలోని చల్వాయి పాఠశాలలో వికలాంగ విద్యార్థికి సహాయంగా అందజేశారు. ఈసందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కాటన్ మల్లారెడ్డి మాట్లాడుతూ ఆజాద్‌రెడ్డి తన మొదటి సంపాదనలో రూ.వెయ్యి వికలాంగ విద్యార్థికి ఆర్థిక సహాయంగా అందించడం హర్షించదగ్గ విషయమన్నారు. . ఆజాద్‌రెడ్డి అందించిన ఆర్థికసాయం ఇతరులకు స్ఫూర్తిగా నిలవాలని కోరుకుంటున్నామన్నారు. ఈఆర్థిక సహాయం ప్రధానోపాధ్యా యుడినైనా తన చేతి మీదుగా అందించడం సంతోషంగా ఉందన్నారు. భవిష్యత్తులో ఇతరులు కూడా ఆజాద్ రెడ్డిని ఆదర్శంగా తీసుకొని ముందుకు వచ్చి సహాయ సహకారాలు అందించాలన్నారు. ఈకార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు ఆర్. వాసుదేవ రెడ్డి, ఉపాధ్యాయ బృందం శ్యాంసుందర్ రెడ్డి, శ్రీదేవి, ఎల్.రమేష్, చంద్రారెడ్డి, సోలిపురం కెనరా బ్యాంక్ మేనేజర్ రవిచంద్రలు పాల్గొన్నారు.

దొంగ ఓటేస్తే కటకటాలే ? స్థానికంగా లేనివారు మృతుల ప్రత్యేక జాబితా..

ఇంటింటా బీఎల్ఓల సర్వే

నవతెలంగాణ-మల్హర్‌రావు



దొంగ ఓటు వేయాలనుకుంటే ఇక కటకటాలే సదరు అవకాశం లేకుండా ఎన్నికల సంఘం దిద్దుబాటు చర్యలు చేపట్టింది.మంథని నియోజకవర్గంలో వివిధ మండలాల నుంచి ఇతర ప్రాంతాలకు వలసలు వెళ్లినవారున్నారు.ఓట్లు మాత్రం ఇక్కడే ఉండగా వ్యయప్రయాసాల వల్ల పోలింగ్ రోజు చాలమంది నిరాశక్తి చూపుతున్నారు.ఈ క్రమంలో సదరు ఓటర్ల ఓటు వేసేవారు వేస్తున్నారు. గత నెలలో విడుదల చేసిన రెండో ప్రత్యేక సవరణ జాబితా (ఎస్ఎస్ఆర్) 2023లో పలు చోట్ల చనిపోయిన వారి పేర్లు అలాగే జాబితాలో ఉండగా జాబితా మారే అవకాశం లేకపోవడంతో వారి పేరుమీద ఇతరుల ఓటు వేసే అవకాశం ఉందన్న ఆందోళన వ్యక్తం అవుతుంది.ఈ నేపథ్యంలో దొంగ ఓట్ల సమస్య తలెత్తకుండా ఉండేందుకు ఎన్నికల అధికారుల ఆదేశాల మేరకు బిఎల్ఓ లు ప్రతి ఇంటికి వెళ్లి జల్లెడ పడుతున్నారు.

పక్కాగా తనిఖీ..

మంథని నియోజకవర్గంలో రెండో ఎస్ఎస్ఆర్ 2023 ఓటరు జాబితా ప్రకారం మొత్తం 2,30,306 మంది ఓటర్లు ఉన్నారు. ఇందులో 1,13,828 మంది పురుషులు, 1,16,458 స్త్రీలు,ఇతరులు 20 మంది ఉన్నారు.పోలింగ్ కేంద్రాల 234 ఉన్నాయి.పలు కేంద్రాల పరిధిలో వలస ఓటర్లు,చిరునామాలు మార్చినవారిని జాబితా నుంచి తొలగించలేదు.వీరి స్థానంలో ఇతరులు వచ్చి దొంగ ఓటు వేయకుండా ఎన్నికల అధికారులు ఏఎస్డి (అబ్సెంట్ షిఫ్టెడ్ డెడ్) జాబితా తయారు చేస్తున్నారు. రెండో ఎస్ఎస్ఆర్-2023 ఓటరు జాబితాలో ఎక్కడైనా ఈ మూడు విభాగాల వారు ఉంటే ఏఎస్డి జాబితాలో చేరుస్తున్నారు. గ్రామాలు, పట్టణాల్లో పోలింగ్ బూతుల వారిగా ఓటరు జాబితాలో పేరుండి, స్థానికంగా లేనివారు, చనిపోయిన వారు ఆఇంటి చిరునామాలో లేనివారిని గుర్తించి జాబితా రూపొందిస్తున్నారు. తదిపరి జాబితాను పోలింగ్ కేంద్రము ప్రిసైఫింగ్ అధికారికి అందిస్తారు.జాబితాలో పేరున్న వ్యక్తి ఓటు వేసేందుకు మరొక్కరు వస్తే పోలీసులు అదుపులోకి తీసుకుంటారు. నాలుగైదు ఏళ్లలో మంథని నియోజకవర్గంలో మరణించిన ఓటర్లు వందల్లో ఉన్నారు. బిఎల్ఓ లు ఇకటింటి పరిశీలనలో మరణించిన వారి పేర్లకు టిక్ పెడుతున్నారు.రెవెన్యూ అధికారులు మాత్రం డెత్ సర్టిఫికెట్ ఉండాలని అలా ఉంటేనే జాబితా నుంచి తీసివేయవచ్చని చెబుతున్నారు. సదరు సర్టిఫికేట్స్ సమర్పించకపోవడంతో జాబితాల్లో వారి పేర్లు కూడా 800 వరకు ఉంటాయని సమాచారం.

దళిత బంధు. మూడెకరాల భూమి తీసుకున్నారు.. కాంగ్రెస్ పార్టీకి జై కొడుతున్నారు..



ఇన్‌ఛార్జ్, ఎమ్మెల్యే అభ్యర్థి జీఎస్ఆర్ సమక్షంలోచేరికలు

నవతెలంగాణ-గణపురం

ప్రభుత్వ పథకాలు తీసుకున్నప్పటికీ లీడర్ల మీద ఉన్న కోపంతో బిఆర్ఎస్ పార్టీ వీడి కాంగ్రెస్ పార్టీలో దర్జాగా చేరుతున్నారు. ప్రభుత్వం ప్రభుత్వ పథకాలు తీసుకున్న లబ్దిదారులు తప్పకుండా బిఆర్ఎస్ పార్టీకి ఓట్లు వేస్తారనే నమ్మకం మీద ఉన్నారు. కాని మూడు ఎకరాల భూమి. దళిత బందు. తీసుకున్న లబ్దిదారులు టిపిసిసి సభ్యుడు కాంగ్రెస్ పార్టీ భూపాలపల్లి నియోజకవర్గ ఇన్చ్అర్జ్, ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర సత్యనారాయణ రావు సమక్షంలో చేరి అందరిని ఆశ్చర్యానికి గురిచేస్తుంది. మండలంలోని చెల్పూర్ గ్రామానికి చెందిన బిరెల్లి నరేష్. పెరుక కుమార్. బీరెల్లి చిరంజీవి. బీరెల్లి సుదర్శన్. లకు ప్రభుత్వం నుండి వచ్చిన రూ. పది లక్షల దళిత బంధును అందించారు అదేవిధంగా సీతారాంపురం గ్రామానికి చెందిన కొందరు మూడెకరాల భూమి తీసుకున్న లబ్దిదారులు ఉన్నారు. గ్రామాలలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు సానుభూతిపరులను గుర్తించి దళిత బంధు. మూడు ఎకరాల భూమికి ఎంపిక చేసి లబ్దిదారులకు అందించారు. అయినప్పటికీ గ్రామాల్లో ఉన్న ముఖ్య నాయకుల ప్రవర్తనలు నచ్చక కాంగ్రెస్ పార్టీలో చేరి అందరిని ఆశ్చర్యానికి గురి చేస్తున్నారు.

సోషల్ మీడియా వెబ్‌సైట్‌లలో ఎన్నికల ప్రచారానికి అనుమతి తీసుకోవాలి

నోడల్ అధికారి, అదనపు కలెక్ట డీఎస్ వెంకన్న

నవతెలంగాణ-ములుగు



ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున సామా జిక మాధ్యమాలైన ఫేస్ బుక్, ఇన్‌స్టాగ్రామ్, వాట్స్ యాప్, యూట్యూబ్, ట్విట్టర్, తదితర సామాజిక మాధ్యమాలలో మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ నుండి అనుమతి తీసుకొని ప్రచారం చేయాలని జిల్లా ఫిర్యాదుల పర్యవేక్షణ కేంద్రం నోడల్ అధికారి, అదనపు కలెక్టర్ లోకల్ బాడీ డి ఎస్ వెంకన్న సోమవారం తెలిపారు. జిల్లా ఫిర్యాదుల పర్యవేక్షణ కేంద్రం నుండి జిల్లా యంత్రాంగం ఎప్పటి కప్పుడు ఇంటర్నెట్ బేస్డ్ మీడియాలో, వెబ్సైట్లో, సోషల్ మీడియాలలో వచ్చే ఎన్నికల ప్రచార కార్యక్రమాలను పర్యవేక్షిస్తున్నట్లు, అనుమతి లేకుండా సోషల్ మీడియాలో ఎన్నికల ప్రచారం చేయరాదని, ఎన్నికల నిబంధనల ఉల్లంఘనలపై సోషల్ మీడియాలో వచ్చే వాటిని పరిశీలించి చర్యలు తీసుకుంటామని జిల్లా ఫిర్యాదుల పర్యవేక్షణ కేంద్రం నోడల్ అధికారి, అదనపు కలెక్టర్ లోకల్ బాడీ డిఎస్ వెంకన్న ఆ ప్రకటనలో తెలిపారు.

పుట్ట మధుకర్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలి

నవతెలంగాణ-మహదేవ్‌పూర్



బీఆర్ ఎస్ పార్టీ మండల కేంద్రము లో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మహాదేవ పూర్ సర్పంచ్ శ్రీపతి బాపు ఆధ్వర్యంలో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా బీ ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బెల్లంకొండ నర్సింగరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశం లో ఏ రాష్ట్ర ప్రభుత్వం చేయనటువంటి అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేస్తున్న ఏకైక ప్రభుత్వం బీఆర్ ఎస్ పార్టీ, తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి కెసిఆర్ ప్రభుత్వమని, రాష్ట్ర ప్రభుత్వం ద్వారా కాకుండా పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్టు ద్వారా పేద బిడ్డలకు వివాహం, ఆర్థిక సహాయ సహకారాలు అందించే నాయకుడు, మూడవ సారి బీఆర్ఎస్ పార్టీ మంథని ఎమ్మెల్యే అభ్యర్థి గా ముందుకు వస్తున్న పుట్ట మధుకర్‌కు మద్దతు తెలిపిభారీ మెజారిటీతో గెలిపించాలని నియోజక వర్గ ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కర్రు నాగయ్య, భూమా రెడ్డి, బీఆర్ ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు లింగాల రామయ్య, చందు, బీఆర్ ఎస్ పార్టీ బీసీ సెల్ మండల అధ్యక్షులు కరెంగుల బాపు రావు, కో ఆప్షన్ మహమ్మద్ అలీ, జిల్లా గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ వెన్నంపల్లి మహేష్, కాళేశ్వరం దేవస్థానం డైరెక్టర్ కలికోట దేవేందర్, దేవస్థానం మాజీ ఛైర్మన్ పోత వెంకటస్వామి, బీఆర్ ఎస్ పార్టీ సోషల్ మీడియా ఇన్‌ఛార్జ ధబ్బెట రవీందర్, బీ ఆర్ ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు అలీంఖాన్, బిబీఆర్ ఎస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు జక్కయ్య, నియోజకవర్గం యూత్ ప్రధాన కార్యదర్శి మెరుగు శేఖర్, సీనియర్ నాయకులు తడకల రమేష్, కురతోట శ్రీహరి, కడార్ల రాజ బాపు, ఒవెల్లి రాజ శేఖర్, మేరుగు లక్ష్మన్, చిలం గట్టయ్య, చీలం లక్ష్మణ్, తిప్పిరి రవి, కడారి రమేష్, దికొండ మల్లేష్, అన్వర్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

గణపురం మండలంలో భారీ వర్షం

నవతెలంగాణ-గణపురం



మండలంలో సోమవారం భారీ వర్షం కురిసింది. ఉరుములు మెరుపులతో ఒక్కసారిగా వాతావరణం చల్లబడి భారీ వర్షం కురిసింది. మండల కేం ద్రంలో సోమవారం సంత కావడంతో మార్కెట్‌కు భారీ ఎత్తున కూరగాయలు పండ్లు తదితర వస్తువులను తీసుకువచ్చారు. భారీ వర్షం వల్ల వ్యాపారులు పరదలు కట్టుకొని వ్యాపారం చేసుకున్నారు. దాదాపు రెండు గంటల పాటు ఎడతెరిపి లేకుండా భారీ వర్షం కురిసింది

అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు

నవతెలంగాణ-మహదేవ్‌పూర్



మహాదేవపూర్ మండలంలోని కాళేశ్వరం పోలీస్ స్టేషన్ పరిధిలో కుంటం గ్రామంలో సోమవారం కాటన్‌సెర్చ్ ఎస్సై లక్ష్మణరావు ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన కఠిన చర్యలు ఉంటాయన్నారు అనంతరం గ్రామస్తులతో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు గ్రామంలో ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయని అలాగే గుట్కా గుడుంబా లాంటి మత్తు పదార్థాలు విక్రయిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. గ్రామంలో అనుమానిత వ్యక్తులు సంచరిస్తే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. మావోయిస్టు కార్యకలాపాలకు ఆకర్షితులై యువత జీవితాలను పాడు చేసుకోవద్దని చదువుపై దృష్టి సారించి ఉన్నతంగా ఎదిగి తల్లిదండ్రులకు గ్రామానికి పేరు తేవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సివిల్ సిఆర్పిఎఫ్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ నిధులతోనే తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి : బీజేపీ అభ్యర్థి చందుపట్ల కీర్తి రెడ్డి

నవతెలంగాణ-చిట్యాల

కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఇచ్చిన నిధులతోనే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందుతున్నదని భూపాలపల్లి నియోజకవర్గ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి చందుపట్ల కీర్తి రెడ్డి అన్నారు. సోమవారం మండలంలో బిజెపికి ఓటు వేయాలని ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా మండలంలోని దూదిపల్లి కొత్తపేట పాసిగడ్డ తండా, లక్ష్మీపురం తండ ఒడి తల కొత్తపల్లి గ్రామాల్లో జోరుగా ప్రచార కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం నరేంద్ర మోడీ నాయకత్వంలో అన్ని వర్గాల ప్రజా శ్రేయస్సు కోరి దేశాన్ని ఎంతో అభివృద్ధి పథంలోకి తీసుకెళుతుందన్నారు. అలాంటి బీజేపీ కమలం గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని ప్రజల్ని కోరారు. ఈకార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షుడు వెంకటేష్‌గౌడ్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీలో చేరికలు

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని ఆన్‌సాన్‌పల్లి, ఎడ్లపల్లి గ్రామాల చెందిన పలువురు యువకులు సోమవారం బీజేపీ మంథని ఎమ్మెల్యే అభ్యర్థి సునీల్ రెడ్డి సమక్షంలో చేరి నట్లుగా మండల బీజేపీ అధ్యక్షుడు ముడు తనపల్లి ప్రభాకర్ తెలిపారు. రానున్న ఎన్నికల్లో బిజెపి గెలిపే లక్ష్యం గా పని చేస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో మంథని నియోజకవర్గ అసంబ్లీ కన్వీనర్ మల్కా మోహన్ రావు,ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, నాగరాజు కార్యదర్శి ఉట్నూరి శ్రవణ్ కుమార్ సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

శాస్త్రీయ దక్పథాన్ని పెంపొందించుకోవాలి

నవతెలంగాణ- ములుగు



విద్యార్థులు శాస్త్రీయ దక్పథాన్ని పెంపొందించుకోవాలని జిల్లా సైన్స్ అధికారి అప్పని జయదేవ్ తెలిపారు. జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో బండారుపల్లి మోడల్ స్కూల్ లో జిల్లా సైన్స్ అధికారి అప్పని జయదేవ్ అధ్యక్షతన సోమవారం జిల్లాస్థాయి సైన్స్ డ్రామా ఫెస్టివల్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలోని విద్యార్థులలో సైన్స్ పట్ల అభిరుచి పెంపొందించేలా, శాస్త్రీయ ఆలోచనలు పెంపొందేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని వారు కోరారు. జిల్లాలో చేపట్టే సైన్స్ కార్యక్రమాలన్నింటిలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని, శాస్త్రీయ వైఖరులను పెంపొందించుకోవాలని వారు అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సమగ్ర శిక్ష క్వాలిటీ కోఆర్డినేటర్ బద్దం సుదర్శన్ రెడ్డి హాజరై మాట్లాడుతూ విద్యార్థులు మూఢనమ్మకాల పట్ల విశ్వాసం ఉండకూడదని, సైన్స్ పట్ల అభిరుచి పెంచుకొని సమాజంలో ఉన్నటువంటి దురాచారాలను మూఢనమ్మకాలను అరికట్టాలని అన్నారు. అనంతరం నిర్వహించిన జిల్లా స్థాయి సైన్స్ డ్రామా ఫెస్టివల్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచి బిట్స్ హై స్కూల్ ములుగు ప్రథమ స్థానంలో నిలవడం జరిగిందని జిల్లా సైన్స్ అధికారి అప్పని జయదేవ్ తెలిపారు. వీరు 8వ తేదీన హైదరాబాద్లో నిర్వహించే రాష్ట్రస్థాయి సైన్స్ డ్రామా ఫెస్టివల్ లో పాల్గొంటారని వారు తెలిపారు. ఈ కార్యక్రమానికి న్యాయ నిర్ణేతలుగా సమగ్ర శిక్ష కోఆర్డినేటర్లు రాజు, సాంబయ్య లు వ్యవహరించగా స్థానిక పాఠశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ గుండు రవి ప్రసాద్, డిసిఇబి సహాయ కార్యదర్శి విక్రమ్ రాజ్, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులుగా సంతోష్ నియామకం

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మండల బి ఆర్ ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులుగా కొండగొర్ల సంతోష్ ను నియమిస్తూ బీఆర్ ఎస్ పార్టీ మంథని నియోజక వర్గం ఎమ్మెల్యే అభ్యర్థి, పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ నియామక ఉత్తర్వులు జారీ చేశారు. సోమవారం మంథని నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, పెద్దపెల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్, జయశంకర్ జిల్లా జడ్పీ చైర్మన్ జక్కు శ్రీహర్షిని రాకేష్‌ల ఆదేశాల మేరకు బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు, కాళేశ్వరం దేవస్థానం చైర్మన్ లింగంపల్లి శ్రీనివాసరావు, మహదేవ్‌పూర్ మండల కేంద్రంలోని బీఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో నియామక పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా కొండగొర్ల సంతోష్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో నన్ను బీఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులుగా నియమించినటువంటి బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు, కాళేశ్వరం దేవస్థానం చైర్మన్ లింగంపల్లి శ్రీనివాస్ రావు, చంద్రుపెల్లి సర్పంచ్ జాడి సురేందర్, మహాదేవపూర్ సర్పంచ్ శ్రీపతి బాపు, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పెండ్యాల మమత మనోహర్, రైతు బంధు సమితి మండల అధ్యక్షులు బండం లక్ష్మ రెడ్డి, సీనియర్ నాయకులు వెన్నెపురెడ్డి మోహన్‌రెడ్డి, యూత్ మండల అధ్యక్షులు అలీమ్‌ఖాన్, బీఆర్ఎస్ పార్టీ మండల, గ్రామాల నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలుతెలిపారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



సీఆర్‌టీ పోస్టులు స్థానికులకే కేటాయించాలి

నవతెలంగాణ-మహాముత్తారం


సీఆర్‌టీ పోస్టులను స్థానికులకు కేటాయించకుండా ఇతర జిల్లాలకు చెందిన వారికి కేటాయించడం ఏమిటని డిప్యూటీ డైరెక్టర్‌ని నిలదీశారు. సోమ వారం ఏటూరు నాగారం డిడి మహదే వ్‌పూర్ ఆశ్రమ పాఠశాలకు రాగా గిరిజన విద్యార్థి సంఘం జిల్లా నాయ కులు రూబిన్ నాయక్ కలిసి సీఆర్‌టీ ఉద్యోగాలు వేరే జిల్లా వారికి భూపాలపల్లి జిల్లాలో ఇవ్వడం సరి కాదని ఏ అథారిటీస్ ప్రకారం ఇచ్చారని, మీరు ఇచ్చిన ఆర్డర్ కాపీస్ చూపించాలని డిడి, హెచ్ఎంలను అడిగిన ఆర్డర్ కాపీస్ చూపించ లేకపోయారు. నిరుద్యోగులు ఎంతోమంది ఎటునాగారం వచ్చి అప్లై చేసుకున్నారని వారిని పరిగణలో తీసుకోకుండా మీరు ఏ అథారిటి ప్రకారం వేరే జిల్లా వారికి భూపాలపల్లి జిల్లాలో నియమించడం ఏమిటని నిలదీశారు. మా ప్రాంత నిరుద్యోగులను తీసుకోకుండా ఇతరులను నియమించినందుకు ధర్నాలకు పూనుకుంటామని భూపాలపల్లి జిల్లా గిరిజన విద్యార్థి సంఘ జిల్లా నాయకులు రూబిన్ నాయక్ తెలిపారు.

పచారంలో వ్యక్తిగత దూషణలు చేసుకోవద్దు

నవతెలంగాణ-గణపురం



ఎన్నికల ప్రచారంలో వ్యక్తిగత దూషణలు చేసుకోవద్దని ఎస్సై మచ్చ సామమూర్తి తెలిపారు సోమవారం మండలంలోని నగరంపల్లి .అప్పయ్యపల్లి. కొండాపూర్, సీతారాంపూర్, బుర్రకా యలగూడెం, గ్రామాలలో రాజకీయ నాయ కులు. ప్రజలతో. సమావేశం ఏర్పాటు చేశారు. త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఏదైనా పార్టీ వాళ్ల ఎలక్షన్ ప్రచారం కోసం వచ్చినప్పుడు వాళ్లకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఉండాలని రాజకీయం సంబంధించి వ్యక్తిగతంగా దూషించడం అలాంటివి చేయకూడదన్నారు. ఈనెల 30న ప్రశాం తంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు



ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన సదస్సు

నవతెలంగాణ-మహాముత్తారం

మహాముత్తారం మండలం లోని మోడల్ స్కూల్ దొబ్బలపాడు లో సోమ వారం భారతీయ రిజర్వ్ బ్యాంకు వారిచే తెలంగాణ గ్రామీణ బ్యాంక్ అధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహనా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. బ్యాంకు సేవలు, ఉపయోగాలు, ఇన్సూరెన్సు మరియు సైబర్ క్రైమ్ గురించి కళా జాత బృందం చేత మ్యాజిక్ చేస్తూ వివరించారు. ఈకార్యక్రమంలో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ తిప్పని సంతోష్, కళాజాత బృందం చిరంజీవి, సిఎఫ్ఎల్ కౌన్సిలర్‌లు బాలకృష్ణ, రాజేష్, స్కూల్ ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
10
మహబూబాబాద్
మంగళవారం | నవంబర్ 7, 2023 | www.navatelangana.com

అతిథి అధ్యాపకుల కొరకు ధరఖాస్తుల అహ్వానం

నవతెలంగాణ-మహబూబాబాద్

ప్రభుత్వ డిగ్రీ కళాశాల మరిపెడ బంగ్లా యందు ఎకనామిక్స్ సబ్జెక్ట్ బోధించుటకు గాను అతిథి అధ్యాపకుల కొరకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కవిత ఒక ప్రకటనలో తెలిపారు. ఇందుకు గాను పిజిలో సంబధిత సబ్జెక్ట్‌లో 55 శాతం మార్కులు నెట్, స్లెట్, పీహెచ్‌డీ కలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడునని తెలిపారు. ధరఖాస్తులను నవంబర్ 7 2023 మంగళవారం సాయంత్రం 4 :30లోపు కళాశాలలో అందజేయాలని తెలిపారు. ఒకవేళ ఈ సమయానికి ఎవరైనా ఇవ్వలేక పోయిన మరుసటి రోజు అనగా నవంబర్ 8,2023 బుధ వారం ఉదయం 10 గంటలలోపు మహబూబాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నేరుగా తమ దర ఖాస్తులు ఇవ్వవచ్చునని పేర్కొన్నారు. సకాలంలో సమర్పించిన ధరఖాస్తుదారులందరికి మహ బూబాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నవంబర్ 8, 2023 బుదవారం ఉదయం 10:30 గంట లకు ఇంటర్వ్యూ ఉంటుందని ప్రిన్సిపల్ కవిత పేర్కొన్నారు. అర్హత గల వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపల్ కవిత కోరారు.

ప్రజలు ప్రశాంతంగా ఓటేయాలి : సీఐ సత్యనారాయణ

నవతెలంగాణ- తొర్రూర్ రూరల్



రాబోయే ఎన్నికల్లో ప్రజలు ప్రశాంతంగా తమకు నచ్చిన అభ్యర్థికి ఓటు వేయాలని తొర్రూర్ సిఐ సత్యనారాయణ అన్నారు. సోమవారం మండలంలోని గుర్తూరు, సోమరం గ్రామాలలో ఆర్మీ అధికారులతో కలిసి ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఎలాంటి వివాదాలకు చోటు ఇవ్వకుండా శాంతియుతంగా ఎన్నికల్లో పాల్గొని ఓటేయాలని పిలుపు నిచ్చారు. శాంతియుతంగా ఎన్నికలను నిర్వహించుటకు సిబ్బందికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై కూచిపూడి జగదీష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



బీజేపీకి రాజీనామా చేసిన సోమయ్య

నవతెలంగాణ-తొర్రూరు

బీజేపీ అనుసరిస్తున్న విధానాలు నచ్చక ఆ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు బిజెపి రాష్ట్ర కమిటీ సభ్యుడు పెదగాని సోమయ్య, మాజీ సర్పంచ్ పెదగాని కళావతిలు ప్రకటించారు. సోమవారం డివిజన్ కేంద్రంలోని పెదగాని సోమయ్య స్వగృహంలో మద్దతుదారులతో కలిసి ఆయన సమావేశం నిర్వహించి రాజీనామా నిర్ణయాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా సోమయ్య, కళావతి దంపతులు మాట్లాడారు. దశాబ్ద కాలంగా బీజేపీ అబివృద్ధికి అంకితభావంతో పని చేశామని, నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో పార్టీని బలోపేతం చేశామని గుర్తు చేశారు. బిజెపిలో బలమైన బీసీ నేతగా ప్రజల్లో సుస్థిర స్థానం సంపాదించానని, ప్రజా సమస్యల పరిష్కారంలో ముందున్నానని గుర్తు చేశారు. తన కృషిని గుర్తించకుండా బిజెపి అధిష్టానం కొత్తగా వచ్చిన వ్యక్తికి పాలకుర్తి టికెట్ కేటాయించడం దారుణమన్నారు. ఈ నిర్ణయం బీసీలను అణిచివేయడమేనన్నారు. పార్టీ కోసం శ్రమించిన వారిని గుర్తించకపోవడం సరికాదన్నారు. తాను, తన భార్య తొర్రూరు మేజర్ గ్రామపంచాయతీ సర్పంచులుగా వ్యవహరించి ప్రజాసేవ చేశామన్నారు. పదవులు ఉన్నా లేకపోయినా నిత్యం ప్రజల్లోనే ఉన్నామన్నారు. భవిష్యత్తులోనూ ప్రజలతోనే ఉంటామన్నారు. పెదగాని కళావతి సోమయ్య ఫౌండేషన్ పేరుతో పట్టణంలోని దళిత, పేద కుటుంబాలకు సొంత ఖర్చులతో చేయూత అందిస్తున్నామని తెలిపారు. త్వరలోనే భవిష్యత్తు రాజకీయ కార్యాచరణ ప్రకటించి ప్రజల్లోకి వెళ్తానని ప్రకటించారు. సమావేశంలో బిజెపి జిల్లా కార్యదర్శి పరుపాటి రామ్మోహన్ రెడ్డి, బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర కమిటీ సభ్యుడు జలగం వెంకన్న, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మనబోయిన కుమార్, బీజేపీ నాయకులు పైండ్ల లక్ష్మీ పాల్గొన్నారు.

రెడ్యా నాయక్ ఓడిపోవడం తథ్యం

- బీజేపీ అభ్యర్థి భూక్య సంగీతనాయక్

నవతెలంగాణ-కురవి



వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో బిఆర్ఎస్ డోర్నకల్ నియోజకవర్గం అభ్యర్థి రెడ్యా నాయక్ ఓడి పోవడం తథ్యమని డోర్నకల్ నియోజకవర్గం బిజెపి అభ్యర్థిని భూక్య సంగీత నాయక్ అన్నారు. సోమవారం మండలంలోని అయ్యగారి పల్లి, కొత్తూరు (జీ) గ్రామాల బిఆర్ఎస్ పార్టీ నుండి సుమారు 150 మంది కార్యకర్తలు బిజేపిలో చేరారు.ఈ సందర్భంగా అభ్యర్థి సంగీత మాట్లాడుతూ రాష్ట్రంలో కేసీఆర్ కుటుంబ పాలన, నియోజకవర్గంలో రెడ్యా నాయక్ పాలన అంత మొందించాల్సిన అవసరం ఉందన్నారు. మండలంలో ఒక్క లబ్దిదారునికి కూడా డబల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించక పోవడం దుర్మార్గమైన చర్యఅని దుయ్యబట్టారు.దళిత బంధు, బీసీ బంధు, గిరిజన బంధులు అర్హులకు ఇవ్వకపోవడం సిగ్గుచేటన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షులు వద్దిరాజు రామచంద్ర రావు, సెక్రెటరీ మహేష్ గౌడ్,నాయకులు పాకనాటి దామోదర్, పూర్ణచంద్రరెడ్డి, భద్రసేన గౌడ్, కొనతం పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

డోర్నకల్ అసెంబ్లీకి రెండు నామినేషన్‌లు

నవతెలంగాణ -మరిపెడ

డోర్నకల్ అసెంబ్లీ ఎస్టి నియోజకవర్గం నుండి సోమవారం రెండు నామినేషన్లు దాఖలైనట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి నరసింహారావు తెలిపారు. ఇండియన్ కాంగ్రెస్ పార్టీ నుండి కిషన్ పరివార్ అధినేత నునావత్ భూపాల్ నాయక్, ఇండిపెండెంట్ అభ్యర్థిగా భూక్య బాలాజీ నాయక్ నామినేషన్ పత్రాలను అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల సహాయ అధికారులు తహసిల్దార్ సైదులు తదితరులు పాల్గొన్నారు.

నామినేషన్ దాఖలు చేసిన డీఎస్పీ అభ్యర్థి

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్



డివిజన్ కేంద్రంలోని ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో సోమవారం ధర్మ సమాజ్ పార్టీ తరపున ఎమ్మెల్యే అభ్యర్థిగా ధర్మసాగర్ మండల కేంద్రానికి చెందిన కొట్టే ఏసోబు నామినేషన్ వేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ బడుగు బలహీనర్గాలకు సేవ చేయాలని బరిలో నిలుస్తున్నాని తెలిపారు. ప్రతీ ఏటా 33వేల కోట్లతో ఆధునిక విద్య వ్యవస్థ తెచ్చి, కేజీ టు పీజీ ఉచిత విద్యను అందిస్తామన్నారు.ఉచిత వైద్యం, ఉపాధి,రైతు కూలీలకు, చిన్న, సన్నకారు రైతులకు ప్రతీనెలా రూ. 5వేల జీతం, దళితులకు ప్రత్యేక పోలీస్ స్టేషన్, ప్రతీ జిల్లాలో ఒకే చోటా 25వేల షాపులతో బహుజన బజారును ఉచిత ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కుమార్, నాగరాజ్, ప్రసాద్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

ఉప్పలయ్య కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-కేసముద్రం రూరల్



కేసముద్రం మండలంలోని కల్వల గ్రామ గౌడ సంఘానికి వాచ్ మెన్‌గా పని చేస్తున్న గ్రామానికి చెందిన చుక్క ఉప్పలయ్య నవంబర్ 2వ తేదీన మరణించగా అతని దశదిన కర్మలకు సహాయంగా రూ. 40 వేలను గౌడ సంఘం నుండి ఉప్పలయ్య కుటుంబ సభ్యులకు సోమవారం అందించారు. చిన్నప్పటి నుండి గౌడ సంఘానికి పనిచేస్తున్న ఉప్పలయ్య మరణించడం బాధాకరమని గౌడ సంఘం ప్రతినిధులు విచారం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గౌడ కల్వల గ్రామ సొసైటీ అధ్యక్షుడు ఓరుగంటి వెంకన్న, మాజీ సర్పంచ్ చింతనూరి పెద్ద వెంకన్న, కేజికేఎస్ జిల్లా నాయకులు మోడెం వెంకటేశ్వర్లు, మాజీ మండల వైస్ ఎంపిపి మూరగుండ్ల అనంతరాములు, గౌడ సంఘ సభ్యులు చిర్ర గాని సాయిలు, మడత నారాయణ, చిర్రగాని యాదగిరి, చింతనూరి చిన్న వెం కన్న, గండి శ్రీనివాస్, చిర్రగాని బిక్షం, కదిర యాకయ్య, వేముల రవి, డోనికెని యుగేందర్, చిర్రగాని వెంకన్న, కొమురయ్య, ఉప్పలయ్య కుమారుడు అబ్రహం, జల్లే ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ సీతామాలక్ష్మి పరామర్శ

నవతెలంగాణ-ఇనుగుర్తి




మండల కేంద్రానికి చెందిన దుంపల లచ్చమ్మ (85) అనారోగ్యంతో మృతి చెందగా ఈ విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే శంకర్ నాయక్ సతీమణి డాక్టర్ సీతామాలక్ష్మి మృతురాలు కుమారుడు దుంపలయాదగిరి కుటుంబాన్ని పరామర్శించి తనవంతుగా 5000 రూపాయలు, ఆర్థిక సహాయం అందజేసి మనో ధైర్యంగా ఉండాలని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి వెంట కేసముద్రం పిఎసిఎస్ చైర్మన్ దీకొండ వెంకన్న, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బొబ్బిలి మహేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ గండు సావిత్రమ్మ, గ్రామ సర్పంచ్ దార్ల రామ్మూర్తి, గ్రామ పార్టీ అధ్యక్షుడు బేతమల్ల చంద్రయ్య, ప్రధాన కార్యదర్శి గండు నాగన్న, ఎంపీటీసీ పింగిలి రజిత శ్రీనివాస్, నవనందుల శ్రీనివాస్, రాజన్న తదితరులు ఉన్నారు.

కండువాలు మారుతున్నాయ్..!

- రాజకీయ పార్టీల్లో చేరికల జోరు
- ఎన్నికలవేళ పెరిగిన వలసలు
- అసంతృప్తులకు పార్టీల గాలం

నవతెలంగాణ-తొర్రూరు

అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ రాజకీయ నాయకుల కండువాలు వేగంగా మారుతున్నాయి. వచ్చే ఎన్నికల్లో తమ బలం పెంచుకునేందుకు పోటాపోటీగా పార్టీలు చేరికల్ని ప్రోత్సహిస్తున్నాయి. జనగామ జిల్లా పాలకుర్తి నియోజకవర్గంలో ప్రస్తుతం వివిధ పార్టీల్లోకి వలసలు జోరందుకున్నాయి. ఆయా పార్టీల్లో అసంతృప్తి నాయకులు అటు నుంచి ఇటు... ఇటు నుంచి అటు గోడ దూకేస్తున్నారు. నియోజకవర్గ స్థాయి నాయకుల నుంచి మండల, పట్టణ, గ్రామస్థాయిలోని ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, మహిళలు ఒక పార్టీ నుంచి మరో పార్టీలోకి చేరిపోతున్నారు. పాలకుర్తి నియోజకవర్గం లోని తొర్రూరు, పెద్ద వంగర, కొడకండ్ల, దేవరుప్పుల, రాయపర్తి మండలాల్లో నాయకుల రోజు వారి కార్యక్రమాల్లో చేరికలు ప్రధానంగా మారాయి.



బీఆర్ఎస్, కాంగ్రెస్‌లోనే పోటీ ఎక్కువ...

అధికార బీఆర్ఎస్, ప్రతిపక్ష కాంగ్రెస్, బిజెపిల మధ్య చేరికలు పోటాపోటీగా సాగుతున్నాయి. ఇన్నాళ్లు ఒక పార్టీలో పని చేసిన వారంతా స్థానిక నాయకత్వం పై అసంతృప్తి, పార్టీలో తగిన గుర్తింపు దక్కని నేతలంతా సమయం చూసి కండువా మార్చేస్తున్నారు. ఇదే అదునుగా అసంతృప్తులు ఎక్కడ ఉన్నారో గుర్తించి ప్రత్యర్థి పార్టీ నాయకులు తమ పార్టీలోకి రావాల్సిందిగా ఆహ్వానం పలుకుతున్నారు. కొందరైతే వారం పది రోజుల్లోనే రెం డు పార్టీల్లో అటు నుంచి ఇటు నుంచి అటు మారు తున్నారు. గతంలో ఉన్న పార్టీతో సంబంధాలు తెం పుకొని వస్తున్నారు. అయితే మళ్లీ ఉద్యోగించడంతో కొందరు వెనక్కి కూడా వస్తున్నారు. దీంతో ఎవరు నిజంగా పార్టీపై అభిమానంతో వస్తున్నారో.. లేదో తెలుసుకోలేని పరిస్థితి నెలకొంది.

హామీలు, ప్రలోభాలు...

అన్ని రాజకీయ పార్టీలు ద్వితీయ శ్రేణి నాయకులపై దృష్టి పెట్టి ప్రత్యేకంగా చేరికలను ప్రోత్సహిస్తున్నారు. ఆయా ప్రాంతాల్లో ఓటు వేయించే పరపతి ఉన్న నాయకులను ఎంచుకొని తమ వైపు తిప్పుకుంటున్నారు. నియోజక వర్గ స్థాయి నాయకులు, ప్రజల్లో పలుకుబడి ఉండి కాస్త పేరు ఉన్నవారికి ప్రాధాన్యత ఇస్తున్నారు. అలాంటి వారు తమ పార్టీలో చేరేందుకు తగిన హామీలు ఇస్తూ ప్రలోభాలకు గురి చేస్తున్నట్లు సమాచారం. రైతులు, మహిళలు, యువజన సంఘాల నాయకులు, కుల సంఘాల నాయకులు తదితర వర్గాలకు పలు రకాలుగా హామీలు ఇస్తున్నారు. దీంతో పార్టీకి ఆకర్షితులై వారు కండువాలు మార్చుకుంటున్నారు.అయితే ముందు నుంచి ఉన్న కార్యకర్తలు కొత్తగా చేరే వారి మధ్య ఆధిపత్య పోరు కూడా కొన్నిచోట్ల మొదలవుతుంది.

బీజేపీని ఓడించడం ద్వారానే రాజ్యాంగాన్ని కాపాడుకోవాలి

- కోటి సంతకాలతో డిసెంబర్ 4న చలో ఢిల్లీ
- కేవీపీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి చీపిరి యాకయ్య

నవతెలంగాణ-మహబూబాబాద్



భారత రాజ్యాంగ స్థానంలో మను అధర్మ శాస్త్రాన్ని. అమలు చేయాలని చూస్తున్న బిజెపిని తిరిగి అధికారంలో రాకుండా ఓడించడం ద్వారానే రాజ్యాంగాన్ని కాపాడుకోగలమని కేవీపీఎస్ జిల్లా సహాయకార్యదర్శి చీపిరి యాకయ్య పిలుపునిచ్చారు. సోమవారం కే హెచ్ నగర్ కాలనీలో కేవీపీఎస్, చలో ఢిల్లీ కార్యక్రమం సంతకాల సేకరణ. ఈ సందర్భంగా చీపిరి యాకయ్య మాట్లాడుతూ అట్టడుగు వర్గాలైన దళితుల్లో చైతన్యం కల్పించడం కోసం ప్రజా సంఘాలు సమాజిక సంఘాల ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించి డిసెంబర్ 4న చలో ఢిల్లీకి తరలి రావాలని పిలుపు నిచ్చారు. బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత దళితుల మీద పెద్ద ఎత్తున దాడులు దౌర్జన్యాలు పెరిగాయన్నారు. బాధితులకు రక్షణగా నిలవాల్సిన ప్రభుత్వం దాడులు దౌర్జన్యాలకు తెగబడుతున్న పెత్తందారులకు కొమ్ముకాస్తున్నదన్నారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ ఎత్తివేయాలని కుట్ర చేస్తున్నది. కార్పొరేట్ బహుళజాతి కంపెనీల ఒత్తిడికి తలొగ్గి ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరించడం, ప్రభుత్వ రంగ పెట్టుబడిలను ఉప సంహరించుకోవడం చేస్తుందని చెప్పారు. ప్రభుత్వ ఉద్యోగుల ప్రమోషన్లలో రిజర్వేషన్లను అమలు చేయడం లేదన్నారు. గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పెత్తందారుల ఒత్తిడి వలన ఉపాధి పనికి నిధులు తగ్గించి పనిని ఎత్తేయాలని కుట్ర చేస్తున్నది. పట్టణాలలో ఉపాధి పని పెట్టాలని చేస్తున్న డిమాండ్‌ను పట్టించుకోవడం లేదు. తెలంగాణలో దళితులకు మూడు ఎకరాల భూమి పంచుతామని ప్రభుత్వం చేతులెత్తేసింది. పేదలకు ఇండ్లు ఇండ్ల స్థలాలు ఇవ్వడానికి సిద్ధపడటం లేదు. జస్టిస్ పున్నయ్య కమిషన్ సిఫార్సులు మంత్రి కోనేరు రంగారావు కమిటీ భూ సిఫార్సులను అమలు చేయడం కోసం తెలంగాణ ప్రభుత్వం సిద్ధపడలేదన్నారు. దళితుల సమస్యలను ఎన్నికల ఏజెండాలలో చేర్చి వాటి పరిష్కారానికికృషి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్ర్యమంలో మాజీ వార్డ్ కౌన్సిలర్ చాగంటి భాగ్యమ్మ మచ్చ వెంకన్న, తప్పెట్ల యాకన్న, సర్వయ్య, దుర్గయ్య, ఉపేంద్ర, మిన్నమ్మ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

వామపక్ష లౌకిక శక్తులను గెలిపించాలి : సుర్ణపు సోమయ్య

నవతెలంగాణ-మహబూబాబాద్



వామపక్ష లౌకిక శక్తులను గెలిపించి మతోన్మాద బిజెపి మద్దతుదారులను ఓడించాలని ప్రజానాట్యమండలి జిల్లా నిర్మాణ బాధ్యులు సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సూర్ణపు సోమయ్య అన్నారు. సోమవారం సిపిఎం పార్టీ కార్యాలయంలో ప్రజానాట్యమండలి జిల్లా కమిటీ సమావేశం కొమ్ము శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో సోమయ్య ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ దేశంలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న బిజెపి టిఆర్ఎస్ పార్టీలు ప్రజలకు అనేకమైన హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చినాక ఏ ఒక్క హామీలను కూడా అమలు చేయలేదని వారు విమర్శించారు. డబ్బు మద్యం లాంటిది ఎర్ర జూపి ప్రజలను మభ్యపెట్టి మరోసారి మోసం చేయడానికి పాలకవర్గాలు తీవ్రమైన ప్రయత్నం చేస్తున్నాయని విమర్శించారు. బిజెపి అధికారంలోకి వచ్చినాక పేదలు వాడుకునే ఆహార ధాన్యాలు నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగాయి ధరలను అదుపు చేసే నియంత్రణ చట్టాన్ని తూట్లు పొడిచారని, ప్రభుత్వ రంగ సంస్థల్ని బడా కార్పోరేట్ సంస్థలకు కారు చౌకగా అమ్మేసి దేశాన్ని అధోగతి పాలు చేశారని విమర్శించారు. స్విస్ బ్యాంకుల్లో ఉన్న నల్లధనాన్ని తెచ్చి ఉన్న పేదల ఎకౌంట్లో 15 లక్షల చొప్పున వేస్తామని చెప్పి సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత ఉద్యోగాలు ఏమోగానీ పరిశ్రమలను మూసివేసి ఉద్యోగాలను తొలగించాయన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం దళిత బంధు దళిత ముఖ్యమంత్రి దళితులకు మూడు ఎకరాల భూమి ఇస్తామని చెప్పి దళితులను మోసం చేసిందన్నారు. శాసనసభ ఎన్నికలలో వామపక్ష లౌకిక శక్తులను గెలిపించి మతోన్మాద బిజెపి మద్దతు ధరలను చిత్తు చిత్తుగా ఓడించాలన్నారు. ఈ సమావేశంలో ప్రజానాట్యమండలి జిల్లా కమిటీ కార్యదర్శి నక్క సైదులు, జిల్లా కమిటీ సభ్యులు నూనె శ్రీనివాస్, ఎస్డి పర్వీన్, పొన్నాల జ్యోతి, మచ్చ వెంకన్న, శేఖర్, దగ్గుపాటి ఎల్లమ్మ, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీలో ఓటింగ్ శాతం పెరగాలి

నవతెలంగాణ-మహబూబాబాద్



మహబూబాబాద్ మున్సిపాలిటీలో ఓటింగ్ శాతం పెరగాల్సిన అవసరం ఉందని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ శశాంక తెలిపారు. సోమవారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్నికల స్వీప్ కార్యక్రమంలో భాగంగా జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో స్వీప్ నోడల్ అధికారి కళాశాల విద్యార్థులతో భారీ ర్యాలీని చేపట్టారు. ఈ కార్యక్రమంలో పలు అధికారులు సిబ్బంది పాల్గొనగా జిల్లా కలెక్టర్ స్వీప్ కార్యక్రమ ర్యాలీని పచ్చజెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గ్రామీణ ప్రాంతాలలో అత్యధిక ఓటు శాతం నమోద మహబూబాబాద్ మున్సిపాలిటీలో కేవలం 60% గానే ఓటు నమోదు అయిందని ఇది సామాజక రుగ్మతగా పేర్కొన్నారు.ఈ ప్రాంతం నుండి ఇతర ప్రాంతాలకు దినసరి పనుల నిమిత్తం వలస పోయే ప్రజలు ఓటు హక్కు తప్పనిసరిగా వినియోగించుకోవాలన్నారు. మహబూబాబాద్ నియోజకవర్గంలో 283 పోలింగ్ కేంద్రాలు ఉండగా అందులో 113 పోలింగ్ స్టేషన్లు మహబూబాబాద్ మండలం మున్సిపాలిటీలో ఉన్నాయన్నారు. 100% ఓటింగ్ నమోదుకు ప్రతి ఒక్కరూ నైతికంగా బాధ్యతగా కలిసి పనిచేస్తూ చర్యలు తీసుకోవాలన్నారు. అత్యధిక ఓటింగ్ నమోదు కొరకు చేపట్టిన ర్యాలీ ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి అండర్ బ్రిడ్జి మీదుగా కోర్టు వరకు కొనసాగింది.కోర్టు వద్ద ఓటర్ నమోదుకు ఏర్పాటు చేసిన ప్రచార కార్యక్రమాల ఫ్లెక్సీల నుండి కలెక్టర్ యువతకు స్ఫూర్తినిచ్చే విధంగా ఓటు ప్రతి ఒక్కరూ వేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వీప్ నోడల్ అధికారి సన్యాసయ్య జడ్పీ సీఈవో రమాదేవి, జిల్లా ఎన్నికల అధికారులు, సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

రాష్ట్రాన్ని లూటీ చేస్తున్న కేసీఆర్

బీజేపీ అభ్యర్థి విజయ రామారావు

నవతెలంగాణ-జఫర్‌గడ్

తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ కుటుంబం తెలంగాణ రాష్ట్రాన్ని లూటీ చేస్తుందని స్టేషన్‌ఘన్పూర్ బిజెపి అభ్యర్థి గుండె విజయ రామారావు అన్నారు.సోమవారం మండలంలోని ఉప్పుగల్, కూనూర్, రఘునాథ్‌పల్లి, ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చి దొంగల ముఠాగా ఏర్పడి రాష్ట్రాన్ని అప్పుల కుప్పలుగా మార్చి తమ కుటుంబ ఆస్తులు పెంపొందించుకుంటున్నారని ఆయన విమర్శించారు. తెలంగాణ ఖజానాను కేసీఆర్ దోచుకుంటున్నాడని విమర్శించారు. ఆనాటి తెలంగాణ ద్రోహులకే నేడు మంత్రి పదవులు లభించాయని ఆయన అన్నారు. ఇంటికో ఉద్యోగం, దళిత ముఖ్యమంత్రి,డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, దళిత బంధు ఇవేవీ ప్రజలకు అందలేదని ఆయన తెలిపారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన దగ్గర నుండి గ్రామాలలో గ్రామ పంచాయతీలకు నిధులను మంజూరు చేస్తూ గ్రామాలను అభివృద్ధి పరిచిన ఘనత కేంద్ర ప్రభుత్వానికి దక్కుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు చిలక విజయరావు, జనగామ జిల్లా ఇన్చార్జ్ వేప సీతయ్య, మండల ఇంచార్జ్ అంజిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు సురేష్, కార్యదర్శి బుర్ర తిరుపతి, మండల నాయకులు మేకల పవన్ యాదవ్, సింగారపు రమేష్, గడ్డం లింగస్వామి, సురేష్, నాయకులు పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాల పోస్టర్ల ఆవిష్కరణ

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలంలోని జీడికల్ గ్రామంలో శ్రీ వీరచాల శ్రీ రామచంద్ర స్వామి దేవస్థానం కార్తీక మాసం బ్రహ్మోత్సవాలు ఈనెల 26 నుండి డిసెంబర్9 వరకు జరిగే వాల్ పోస్టర్లు సహాయ కమిషనర్ శేషు భారతి ఆలయ అర్చకులు సిబ్బంది సోమవారం ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆలయంలో ఉన్న హుండీ లెక్కింపు చేపట్టారు. 70.434 రూపాయల ఆదాయం వచ్చినట్లు ఈఓ తెలిపారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆలయం కోటేషన్లు స్వీకరించామన్నారు. ఆయల రంగులు, సున్నం వేయుట, చలువ పందిర్లు, గడ్డి తొలగింపు, పారిశుద్ధ్య, సౌండ్ సిస్టం, పూజ సామాగ్రి, ఏర్పాటు సంబంధించిన వాటికి కోటేషన్లు తీసుకున్నామని తెలిపారు. జనగామ జిల్లా కార్యనిర్వహణాధికారి శేషు భారతి సహాయ కమీషనర్‌గా పదోన్నతి పొందినందున జనగామ జిల్లాలో వివిధ దేవస్థానముల అర్చక సిబ్బంది శేషు భారతి -రామచందర్ రావు దంపతులని సోమవారం సన్మానించారు. ఈ కార్యక్రమంలో శ్రీ సిద్దేశ్వర స్వామి దేవస్థానం, కొడవటూర్ కార్యనిర్వహణాధికారి వంశీ, సిబ్బంది రాములు, రాజేందర్, మోహన్, క్రాంతిరెడ్డి, రమేష్, భరత్, మల్లేష్, ఎల్లాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-కొడకండ్ల

మండలంలోని రామవరం గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త బొమ్మగాని యాదగిరి మృతి చెందగా సోమవారం పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి యశస్విని ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు మండల ఉపాధ్యక్షుడు మహేందర్ ఆధ్వర్యంలో ఆ కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు నక్క సారయ్య, వార్డు మెంబర్ బాల్య మహేందర్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



కల్లాలు లేక రైతుల ఇబ్బందులు

- రోడ్డు పైన ఆరబోసిన మక్కలు

నవతెలంగాణ-గార్ల



ఆరుగాలం రైతులు కష్టపడి పండించిన మొక్క జొన్నలను కల్లాలు లేక రైతులు రోడ్ల పైన ఆరబోసుకుని అనేక ఇబ్బందులు పడుతున్నారు. మండలంలోని బాలాజీ తండా, నగరం ప్రాంతాలలో సరైన నీటి వసతులు లేక పోడు వ్యవసాయం చేసుకుంటున్న పేద గిరిజన రైతులు ఆరుతడి పంటగా పండించిన మొక్క జొన్నలను కల్లాలు లేక పోవడంతో రోడ్లపైన ఆరబోసుకోవడం వలన వాహనాల రాకపోకలతో మక్కలు చెల్లాచెదురు అవడం, కోతులు రోడ్లపై ఆరబోసిన మక్కలను తినడం వలన రోజుల తరబడి అనేక ఇబ్బందులు పడుతూ పండించిన మక్కలను కాపాడుకోవడానికి నానా అవస్థలు పడుతున్నారు. రైతుల ఇబ్బందులు ఒక రకంగా ఉంటే వాహనదారుల ఇబ్బందులు మరో రకంగా ఉంది. రోడ్లపై ఆరబోసిన మక్కలతో రాకపోకలకు అంతరాయం కలిగి వాహన చోదకులు అనేక ఇబ్బందులు పడుతున్నారు.కొన్ని సందర్భాలలో ద్విచక్ర వాహనదారులు జారీ పడే ప్రమాదం నుండి బయట పడిన ఘటనలు ఉన్నాయని ఈ ప్రాంత ప్రజలు వాపోతున్నారు.సంవత్సరాల తరబడి ఈ ప్రాంతంలో మక్కలు పండిస్తున్న రైతులు కల్లా లు లేక రోడ్లపై మక్కలు ఆరబోసుకుని అనేక ఇబ్బందులు పడుతున్నప్పటికి ఈ ప్రాంతంలో మక్కలు ఆరబోసుకోవడానికి రైతులకు కల్లాలు మంజూరు చేయడం లేదని పేద గిరిజన రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రైతు కల్లాలు నిర్మాణం చేపట్టాలని రైతులు కోరుతున్నారు.

పండించిన పంటలు దళారుల పాలు...

కష్టపడి పండించిన మొక్క జొన్న పంటలను మండలంలో మార్కెట్ లేక ఎవరు కొనుగోలు చేయకపోవడంతో బయ్యారం, కారేపల్లి మండలాలకు చెందిన మధ్య దళారులకు తక్కువ రేట్లకు మొక్క జోన్న పంటలను అమ్ముకోవాల్సిన దుస్థితి ఏర్పడుతుందని రైతులు వాపోతున్నారు. ప్రభుత్వ మార్కెటింగ్ అధికారులు మక్కలు కొనుగోలు చేయడానికి మండలంలో మార్కెట్ ఏర్పాటు చేసి గిట్టుబాటు ధరలు కల్పించాలని రైతులు, రైతు సంఘాల నాయకులు కోరుతున్నారు.

భార్యను హత్య చేసి ఆత్మహత్యగా చిత్రీకరించిన వ్యక్తి అరెస్ట్

నవతెలంగాణ-తొర్రూరు



తొర్రూరు డివిజన్ పరిధిలోని దంతాలపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన హత్య కేసును పోలీసులు చేదించినట్లు సోమవారం డిఎస్పి జి.వెంకటేశ్వర బాబు తన కార్యాలయంలో వెల్లడించారు. వివరాలను ఆయన తెలిపారు. ఈ నెల 1న దంతాలపల్లి మండలం తూర్పు తండాకు చెందిన గూగులోతు సారమ్మ (30) ఆమె భర్త రాజేందర్, అత్త,మామల వేధింపుల వల్ల ఉరి వేసుకుని చనిపోయిందని, అయితే ఆమె మృతి పై, భర్త, అత్తమామలపై అనుమానం ఉన్నదని నెల్లికుదురు మండలం దుర్గాభవాని తండాకు చెందిన మృతు రాలి తండ్రి అయినా భూక్యా బిచ్చ ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేపట్టారు. గుగులోతు రాజేందర్ తన భార్య అనారోగ్యం పాలై తనకు శారీరకంగా సహకరించకుండా ఉండడం, తన భార్య అనారోగ్యం వల్ల తన పిల్లలకు ఎక్కడ ఆ వ్యాధిని అంటిస్తుందని అనుమానంతో తన భార్య సారమ్మను చీర ముక్కతో గొంతు నులిమి హత్య చేసి నేరం తనపై రాకుండా ఉండేందుకు తనకు తనుగా ఆత్మహత్య చేసుకున్నదని సృష్టించాడని, ఆమెను చంపి వేరే వారితో జీవితం పంచుకోవచ్చు అని ఉద్దేశంతోటి ఆమెను చంపడం జరిగిందన్నారు. భార్యని హత్యచేసిన గుగులోత్ రాజేందర్‌ని దంతలపల్లిలో అరెస్ట్ చేసి రిమాండ్‌కి తరలించారు. కేసును చెందించిన ఎస్సై రమేష్, సిఐ వై.సత్యనారాయణను డి.ఎస్.పి వెంకటేశ్వర బాబు అభినందించారు.

ఎన్నికల కోడ్ ఉల్లంఘన - ఇద్దరిపై కేసు నమోదు

నవతెలంగాణ-మరిపెడ

మరిపెడలో స్వతంత్ర అభ్యర్థి భూపాల్ నాయక్ నామినేషన్ వేసే సందర్భంగా ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘించినట్లు మరిపెడ ఎస్సై దూలం పవన్ కుమార్ తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ముందస్తు పర్మిషన్ లేకుండా ఎక్కువ మందితో ర్యాలీ తీసి ప్రజలకూ ప్రయాణికులకు ఆటంకం కలిగించినందుకు గాను ఏడెల్లి వెంకన్న, భూపాల్ నాయక్‌లపై మరిపెడ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం ఎన్నికల కోడ్ అమలులో వున్నందున అందరూ ఎన్నికల నియమావళిని రాజకీయ పార్టీలు, స్వతంత్ర అభ్యర్థులు, పాటించి తగిన పర్మిషన్ తీసుకోవాలని వారికి సూచించారు. ఎన్నికల కమిషనర్ ఆదేశాల మేరకు నియమ నిబంధనలకు అనుగుణంగా ఉండాలని ఆయన పేర్కొన్నారు.

చెక్ పోస్ట్ తనిఖీ

నవతెలంగాణ-బచ్చన్నపేట



జనగామ నియోజకవర్గ ఎన్నికల వ్యయ పరిశీలకుడు లిగన్నత్ ఝాలి కొన్నే క్రాస్ రోడ్డు, బచ్చన్నపేట మండలంలో శాసనసభ ఎన్నికల నేపథ్యంలో ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్‌ను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన చెక్ పోస్ట్‌లో సీసీ కెమెరాలు, ఇప్పటివరకు సిజ్ చేసిన అక్రమ మద్యం, డబ్బు, తదితర వివరాల నమోదు రిజిస్టర్‌ను పరిశీలించారు.

జాతీయ నంది అవార్డు అందుకున్న వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-బయ్యారం



మండల కేంద్రానికి చెందిన గ్రీన్స్ స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు దేశాయి వెంకటేశ్వర్లకు జాతీయ బంగారు నంది అవార్డును హైదరాబాదులోని నాంపల్లిలో పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ ఎన్టీఆర్ ఆడిటోరియంలో అందుకోవడం జరిగింది. ఈ అవార్డును డాక్టర్ అక్కినేని నాగేశ్వరావు శతజయంతి ఉత్సవాల సందర్భంగా వల్లూరి ఫౌండేషన్ వారు విఆర్ శ్రీనివాసరాజు నేషనల్ ఫౌండర్ అండ్ ప్రెసిడెంట్ ఆధ్వర్యంలో ఇవ్వటం జరిగింది. గ్రీన్ స్వచ్ఛంద సేవా సంస్థ పర్యావరణం మీద మొక్కలు పెంపకం, ప్లాస్టిక్ నివారణ, మహిళ సాధికారత, విద్య, వైద్యం మొదలైన చైతన్య కార్యక్రమాల్లో పని చేస్తున్నందుకు ఈ అవార్డు రావడం జరిగింది. ఈ అవార్డు డాక్టర్ వి.కృష్ణ మోహన్‌రావు, తెలంగాణ బీసీ కమిషన్ చైర్మన్, జస్టిస్ ఏ.రామలింగేశ్వర రావు ఏపీఎస్ఈఆర్ఎంసీ చీఫ్ ఆంధ్రప్రదేశ్ డాక్టర్, బి.మధుసూదన్ రిటైర్డ్ జడ్జ్, లయన్ బాబు ఎన్జీవో మొదలైన ప్రముఖుల చేతుల మీదుగా ఈ అవార్డు తీసుకోవడం జరిగింది. అవార్డు ఇచ్చిన వల్లూరి ఫౌండేషన్, వి.ఆర్ శ్రీనివాసరాజుకు, ఈ అవార్డు రావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి వెంకటేశ్వర్లు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.

సర్వాయి పాపన్నను ఆదర్శంగా తీసుకోవాలి

నవతెలంగాణ-నెల్లికుదురు

ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీలను కలుపుకొని రాజ్యాధికారం చేపట్టిన బహుజన నాయకుడిని ఆదర్శంగా తీసుకొని బహుజన రాజ్యాధికారం కోసం ప్రజలు కృషి చేయాలని బిఎస్పి పార్టీ మహబూబాద్ నియోజకవర్గ అభ్యర్థి శేఖర్ అన్నారు. మండల కేంద్రంలోని సర్దార్ సర్వాయి పాపన్నకు, అంబేద్కర్‌కు పూలమాలవేసి బైక్ ర్యాలీ నిర్వహిస్తూ జిల్లా కేంద్రంలో నామినేషన్ వేసే కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ ప్రాంత అభ్య ర్థిని పోటీ చేస్తున్నందున అందరం కలిసి ఈ ప్రాంత వాసులను గెలిపించుకునే బాధ్యత తీసుకోవాలని తెలిపారు.

అరూరి గెలుపు కోసం జోరు ప్రచారం

నవతెలంగాణ-పర్వతగిరి



వర్ధన్నపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆరూరి రమేష్ గెలుపు కోసం మండలంలోనిఆయా గ్రామాల్లో జోరుగా ప్రచారం నిర్వహిస్తున్నా రు. మండలంలోని ఏనుగల్, ముంజాలకుంటతండా, అన్నారం షరీఫ్, నారాయణపురం, గుగులోతు తండా, దూపాతండాల్లో బీఆర్ఎస్ పార్టీ చేపట్టిన అభివద్ధి కార్యక్రమాలను గడపగడపకు తిరిగి వివరించారు. జరుగుతుంది కళ్యాణ లక్ష్మి, రైతుబంధు, రైతు బీమా, 24 గంటల కరెంటు తదితర అంశాలపై ఓటర్లకు వివరించారు.

ఈ కార్యక్రమంలో సర్పంచ్ సంధ్యారాణి, ఎంపిటిసి కోల మల్ల య్య, వార్డు సభ్యుడు తొర్రి లక్ష్మణ్ యాదవ్, సతీష్ రావు, బూత్ కన్వీన ర్లు కానిగంటి కరుణాకర్, మాసాని రవీందర్, 100 ఓట్ల ఇన్చార్జీలు, కార్యకర్తలు, ఒగ్గుమల్ల ప్రభాకర్, మాసాని కుమారస్వామి, సాంబయ్య, గిరిబాబు, బాలచంద్రు, రాజు తదితరులు పాల్గొన్నారు.

గోల్డెన్ అవార్డు సాధించిన లయన్ సయ్యద్ సర్ఫరాజుద్దీన్

నవతెలంగాణ-హనుమకొండ



లయన్స్ క్లబ్ ఆఫ్ హనుమకొండ ప్రెసిడెంట్ సయ్యద్ సర్ఫరాజుద్దీన్ మల్టీపుల్ లెవల్‌లో గోల్డెన్ అవార్డు సాధించారు. ఆదివారం హైదరాబాద్ మేడ్చల్‌లోని నిమ్మల గార్డెన్‌లో జరిగిన జీఎటి కాంక్లేవ్‌లో లయన్ సునిల్‌కుమార్, లయన్ నరేందర్ చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. లయన్స్‌క్లబ్ త్రైమాసికంలో నూతన సభ్యుల సభ్యత్వం కోసం కృషి చేసినందుకు, ఉత్తమ సేవలు అందించినందుకు ఆయనకు అవార్డు లభించింది. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

తూర్పులో ఒకే నామినేషన్

నవతెలంగాణ-వరంగల్

వరంగల్ తూర్పు నియోజకవర్గంలో ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయుటకు సోమవారం స్వతంత్ర అభ్యర్థిగా జన్ను ప్రమీల, వరంగల్ తూర్పు రిటర్నింగ్ అధికారి షేక్ రిజ్ రిజ్వాన్‌బాషాకు నామినేషన్ పత్రాలు అందజేశారు. సోమవారం వరంగల్ తూర్పు జీడబ్ల్యుఎంసీలోని ఆర్ఓ కార్యాలయంలో ఒకనామినేషన్ మాత్రమే దాఖలైందని రిటర్నింగ్ అధికారి పేర్కొన్నారు.

గౌడ అన్నలకు అండగా ఉంటాం : నన్నపనేని



నవతెలంగాణ-మట్టెవాడ

ముఖ్యమంత్రి కేసీఆర్ సహాయ సహకా రాలు అందిస్తూ గౌడ కుల స్తులను అభివృద్ధిలో ముం దుఉంచుతున్నమని తూ ర్పు ఎంఎల్‌ఏ బీఆర్ ఎస్ అభ్యర్థి సిట్టింగ్ ఎమ్మెల్యే న న్నపనేని నరేందర్ అన్నా రు. సోమవారం ఉర్సు కరీమాబాద్‌లో నాగపూరి సంజయ్‌బాబు అధ్య క్షతన ఏర్పాటు చేసిన గౌడకులస్తుల ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయనకు గౌడ సంఘ పెద్దలు ,ఎమ్మెల్యే నరేందర్‌కు పూర్తి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో గౌడ కులస్తులకు నేను ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి మంచిరోడ్లు కమ్యూనిటీ హాల్,గుడి చుట్టూ ప్రహరీ నిర్మాణం చేయడం జరిగిందని గుర్తుచేశారు. కమ్యూనిటీ హాల్ కోసం అదనంగా మరిన్ని నిధులు కేటాయిస్తానని గృహలక్ష్మితో మరింత సహకారమందిస్తానని, కార్పొరేషన్ ఎన్నికల్లో గౌడ్స్‌కురెండుసీట్లు కేటాయిస్తామ న్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్‌మండా వెంకన్నగౌడ్, మండా శ్యామ్, కుడా డైరెక్టర్లు మోడెం ప్రవీణ్ గౌడ్, బత్తిని హరిప్రసాద్ గౌడ్, మాజీ కార్పొరేటర్ నాగపురి వెంకటేశ్వర్లు, నాగపురి కల్పన, బత్తిని అఖిల్ గౌడ్, బత్తిని రాజు నాగపురి బిక్షపతి,నాగపూరి కుమారస్వామి, నాగపురి బలరాం, గోడిశాల సత్తిబాబు,గోడిశాల వెంకన్న,నాగపూరి బొందయ్య, నాగపురి అశోక్ బైరగోని మనోహర్ బత్తిని యుగంధర్, పొగాకు సందీప్, పూజారి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

బహుజన బిడ్డను ఆదరించండి

నవతెలంగాణ-హన్మకొండ

కష్టజీవుల పక్షపాతి బహుజన బిడ్డ నిరంతరం పేదల కోసం పరితపించి పోరాడే ఎంసిపిఐ (యు) వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి కామ్రేడ్ గడ్డం నాగార్జున ను ఆదరించి గెలిపించాలని పార్టీ రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి పిలుపునిచ్చారు. సోమవారం బీఎల్ఎఫ్ బలపరిచిన ఎంసిపిఐ(యు) అభ్యర్థి గడ్డం నాగార్జున నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్ర మంలో పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు గోనె కుమార స్వామి, వరంగల్, హనుమకొండ పార్టీ జిల్లా కార్యదర్శులు ఎన్‌రెడ్డి హంసారెడ్డి, పేదారపు రమేష్,మాస్ సావిత్రి, నీల రవీందర్,నర్రప్రతాప్, కుసుంబ బాబురావు, వంగల రాగసుధ, కనకం సంధ్య, కన్నం మొగిలి, శ్రీనివాస రావు, చీపురు ఓదయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ దోపిడీ, దౌర్జన్యాలను అరికడతాం



నవతెలంగాణ-ఆత్మకూర్

పరకాల నియోజకవర్గంలో అధికార పార్టీ ప్రజా ప్రతినిధుల దాడులు, దౌర్జన్యాలను,దోపిడీ అంతం చేసి కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తామని బిజెపి అభ్యర్థి డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ అన్నారు. సోమవారం వజ్ర గార్డెన్స్‌లో ఆత్మకూరు మండలం చౌళ్లపల్లి గ్రామానికి చెందిన ఇతర పార్టీకి చెందిన యువకులు బిజెపి మండల పార్టీ అధ్యక్షలు ఇర్సడ్ల సదానందం ఆధ్వర్యంలో పరకాల నియోజకవర్గ బిజెపి అభ్యర్థి డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ సమక్షంలో 50 మంది బిజెపిలో చేరారు. వారందరికీ పార్టీ కండువా కప్పి కాళీ ప్రసాద్ స్వాగతించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డికి బిజెపి అంటేనే ఓటమి భయం పట్టుకుందన్నారు. చెరువులు కుంటలను గుట్టలను దోచుకునే చల్లా ధర్మారెడ్డికి గుణపాఠం చెప్పే సమయం ఆసన్నమైంది అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎదులాపురం శ్రవణ్ కుమార్, మోరే రాజేశ్వరరావు, మామిడాల శ్యామ్, గట్టు వేణుగౌడ్, పూజరి రవి, ఉప్పుగల్లు శ్రీకాంత్ రెడ్డి, కుక్కమూడి శ్రీనివాస్ పాల్గొన్నారు.

మందుల పిచికారిలో జాగ్రత్తలు పాటించాలి

నవతెలంగాణ-శాయంపేట

పంట సాగులో పురుగు మందులు పిచికారి చేసే సమయంలో తగిన జాగ్రత్తలు పాటించాలని పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ సాయికృష్ణ రైతులకు సూచించారు. మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రజ్వల్ రైతు ఉత్పత్తిదారుల సంఘం, హెచ్అండ్ఎం ప్రాజెక్టు అసోసియేట్ ఆధ్వర్యంలో సోమవారం ఏర్పాటు చేసిన వైద్య సిబ్బంది, ఆశ కార్యకర్తలకు ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. రైతులు, మహిళా రైతులు పిచికారిచేసే సమ యంలో, పురుగుమందు కలిపే విషయములో జాగ్రత్తలు పాటించక పోవడం వల్లనే అనేక అనారోగ్య సమస్యలు దారితీస్తున్నాయన్నారు. రైతులు తప్పకుండా పీపీఈ కిట్‌లను వాడాలని సూచించారు. ఈ కార్య క్రమంలో పియు మేనేజర్ ప్రియాంకరెడ్డి, ప్రజ్వల్ క్షేత్ర సిబ్బంది రాంబాబు, తిరుపతి, సునీల్, కల్పన, మెడికల్, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుల ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-వరంగల్



నగరంలోని 12వ డివిజన్ మార్కండేయకాలనీ, వీవర్స్‌కాలనీలో కార్పోరేటర్ కావటి కవితాయాదవ్, డివిజన్ ఇంఛార్జ్ యెలుగం శ్రీనివాస్ ఆధ్వర్యంలో సోమవారం బీఆర్ఎస్ నాయకులు నన్నపునేని న రేందర్ గెలుపుకోసం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకే ఓటు వేసి, మరోమారు తూర్పు ఎమ్మెల్యేగా నరేందర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు సోల రాజు, ప్రధాన కార్యదర్శి కాశెట్టి వేణు, మార్కండేయ కాలనీ అధ్యక్షుడు బూర రమేష్, బీఆర్ఎస్ నాయకులు తరిగొప్పుల శంకర్, అడిగొప్పుల సంపత్, వల్లాల సాయి, కొలిపాక శ్రీను, భూక్య వినోద్, ఇరుకుళ్ళ రవి, బండి తిరుపతి, ఎస్‌డి కరీం, ముంద్రాతి అనిల్, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారంలో చల్లా ధర్మారెడ్డి జన ప్రభంజనం



- ఘనస్వాగతం పలికిన గ్రామాలు



నవతెలంగాణ-సంగెం

మండలంలోని తిమ్మాపురం,గాంధీనగర్,కొత్తగూడెం గ్రామంలో బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యేచల్లా ధర్మారెడ్డి ఎన్నికల ప్రచారం సోమవారం జోరుగా కొనసాగింది. గ్రామాల్లో ఆయనకు గ్రామప్రజలు ఘన స్వాగతం పలికారు. కారుగుర్తుకే ఓటు వేసి చల్లాను గెలిపించాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాల్లో ప్రజల సహకారంతో ఎంతో అభివృద్ధి చేసున్నామని, మరొక్కసారి అవకాశం ఇస్తే గ్రామాలను ఆదర్శంగా తీర్చి దిద్దుతానని తెలిపారు. ప్రజల కష్టాలు తెలిసిన నాయకుడు కేసీఆర్ ని మూడోసారి ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. ఎన్నికలు రాగానే కాంగ్రెస్, బీజేపీ నుండి ప్యారాషుట్ నాయకులు మాయ మాటలతో వస్తారని,వారిని నమ్మితే మన జీవితాల్లో చీకట్లు కమ్మివేస్తాయన్నారు.ప్రజా సంక్షేమమే ఎజెండాగా పనిచేస్తున్న బీఆర్ఎస్‌కి మద్దతు తెలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు గన్ను శారద సంపత్, రాయపాటి ఏకాంబరం వెంకటేశ్వరరావు, వాసం రజిత సాంబయ్య, ఎంపీపీ కందగట్ల కళావతి, జెడ్పిటిసి గూడ సుదర్శన్ రెడ్డి, జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ నిమ్మగడ్డ వెంకటేశ్వరరావు,జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షుడు పూలుగు సాగర్ రెడ్డి, వైస్ ఎంపీపీ బుక్క మల్లయ్య, సొసైటీ చైర్మన్లు కుమారస్వామి సంపత్,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

చల్లా ధర్మారెడ్డికి ఆర్ఎంపీల పూర్తి మద్దతు

పరకాల బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డిని సంగెం మండలం ఆర్ఎంపిలు గంద్రకోట రవి, ఆవునూరి రాజు, జి.కుమారస్వామి, పేరాల లక్ష్మి నర్సయ్య, శేగంటి సురేష్‌లు సోమవారం తమ సంపూర్ణ మద్దతు ప్రకటించారు.

బీఆర్ఎస్ కార్యాలయం ప్రారంభం

మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన బిఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని సోమవారం ఉదయం పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పసునూరి సారంగపాణి,ఎంపీపీ కందగట్ల కళావతి,సర్పంచ్ బాబు,ఎంపిటిసి మల్లయ్య,మాజీ ఎంపీపీ కక్కెర్ల సదానందం, వీరాచారి,అప్పి నాగార్జున శర్మ,పురుషోత్తం, భరత్ రెడ్డి,కార్యకర్తలు,యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

న్యూట్రీషన్ కిట్‌లో ప్యాకెట్ల మాయంపై లబ్దిదారుల ఆగ్రహం

నవతెలంగాణ-పర్వతగిరి



రాష్ట్ర ప్రభుత్వం గర్భిణీ స్త్రీలు ఆరోగ్యంగా ఉండేందుకు పంపిణీ చేసిన న్యూట్రిషన్ కిట్లలో నెయ్యి బాటిల్స్, పల్లి చెక్కి ప్యాకెట్లు వైద్య సిబ్బంది మాయం చేసిన ఘటన వరంగల్ జిల్లా పర్వతగిరి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏనుగల్లు, చింత నెక్కొండ, తూర్పుతండా, అన్నారం షరీఫ్ గ్రామాలకు చెందిన గర్భిణీలకు స్థానిక పిహెచ్‌సిలో సోమవారం సుమారు 20 కిట్లను అందించారు. అయితే అతి ముఖ్యమైన నెయ్యి బాటిల్స్, పల్లి చెక్కిలు,కొన్ని కొన్ని బాటిల్స్‌లో ఖర్జూరాలు,హార్లిక్స్ సీసాలు లేకుండా పంపిణీ చేశారు. దీంతో గర్భిణీ స్త్రీలు, వారి కుటుంబ సభ్యులు స్థానిక డాక్టర్ ఉదయ్‌రాజ్, సిబ్బందితో కొద్దిసేపు వాగ్వివాదానికి దిగారు. నెయ్యి బాటిల్స్, పల్లి చెక్కిలు డేట్ అయిపోయాయని అందుకే ఇవ్వలేదని సిబ్బంది తప్పుడు మాటలు చెబుతున్నారని బాధితులు ఆరోపించారు. కాగా ఇదే న్యూట్రిషన్ కిట్లు వేరే అతనికి ఇచ్చారని అందులో నెయ్యి బాటిల్ , పల్లి చెక్కిలు సరైన డేట్‌వి ఉన్నాయని... బాధితులు వాటిని తీసిన ఫోటోలను చూపించారు. దీంతో చాలా సేపు బాధితులు గొడవకు దిగడం తో పోలీసులు చేరుకుని తనిఖీలు చేసి సద్దుమణిగించారు. ఇదిలా వుంటే ఈ ఆసుపత్రిలో పనిచేస్తున్న స్టాఫ్ నర్సులు వనజ కుమారి, కల్పన తమ పట్ల దురుసుగా ప్రవర్తించారని బాధిత గర్భిణీ స్త్రీలు విచారం వ్యక్తం చేశారు.వీరిపై గతం లో కూడా పలు ఆరోపణలు ఉన్నట్లు స్థానికులు చెబుతున్నారు.ఇక్కడ మేమే సీనియర్ల మంటూ మాకు ఎవరు ఎదురు చెప్పరని డాంబికాలు పలుకుతూ ప్రతీరోజు రోగులతో కర్కశంగా మాట్లాడటం వీరికి అలవాటుగా మారింది.అలాగే ఈ పీహెచ్‌సిలో కనీసం త్రాగడానికి మంచినీళ్ల కూడా లేవని బాధిత మహిళలు ఆగ్రహం వ్యక్తం చేశారు. న్యూట్రిషన్ కిట్లలోని సరుకులను వైద్య సిబ్బంది కావాలనే మాయం చేసి తమకు ఇవ్వలేదని ఆరోపించారు. కాగా కిట్లలోని మిగతా సరుకులు వైద్య సిబ్బంది ఇవ్వకపోవడంతో చేసేది ఏమీలేకబాధిత మహిళలు విసుగు చెంది వెళ్ళిపోయారు. తాము ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయనున్నట్లు చెప్పారు.ఈ విషయమై వైద్యా ధికారి ఉదయరాజ్ ను వివరణ కోరగా... న్యూట్రిషన్ కిట్ల గురించి తనకు తెలి యదని, సిబ్బందికే తెలుసని చెప్పారు. ఎక్స్పైరీ డేట్ అయిపోయిన తేనె బాటిల్లు, పల్లి చెక్కిలను చూపించమంటే సమాధానం దాటవేశారు.

ఉపాధ్యాయులను నియమించాలని వినతి



నవతెలంగాణ-శాయంపేట

మండల కేంద్రంలోని ప్ర భుత్వ బాలికల ఉన్నత పాఠశా లకు సాంఘీక శాస్త్రం, గణితం ఉపాధ్యాయులను నియమిం చాలని విద్యార్థుల తల్లిదండ్రులు సోమవారం ఎంపీడీవో ఆ మంచ కృష్ణమూర్తికి వినతిప త్రం సమర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ ఉపాధ్యా యుల పదోన్నతిలో భాగంగా ఇక్కడ పనిచేస్తున్న ఉపాధ్యాయులు బదిలీపై వెళ్లారని, ఖాళీ అయిన స్థానంలో మాత్రం భర్తీ కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. సబ్జెక్టు ఉపాధ్యాయులు లేక విద్యార్థులకు తీవ్ర నష్టం జరుగుతుందన్నారు. పరీక్షలు సమీపిస్తున్న సబ్జెక్టు తరగతులు జరగకపోవడంతో విద్యార్థులు ఆందోళన చెందుతున్నట్లు తెలిపారు. దీనిపై స్పందించిన ఎంపీడీవో కృష్ణమూర్తి ఇంచార్జ్ ఎంఈవో రమాదేవికి ఫోన్ ద్వారా సాంఘీకశాస్త్రం, గణితం ఉపాధ్యాయులను వెంటనే నియమించాలని ఆదేశించారు.డీఈవోకు సమాచారం అందించి అతిత్వరలో ఉపాధ్యాయులను నియమించేలా ఏర్పాటు చేస్తానని ఎంఈఓ హామీ ఇవ్వడంతో తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రవీంద్ర చారి, రాజు, రమేష్, రఘు పాల్గొన్నారు.

మహిళలకు బీజేపీ ప్రభుత్వం పెద్దపీట

నవతెలంగాణ-గీసుగొండ



మహిళలకు 33 రిజర్వేషన్ ప్రకారం సీట్లు కేటాయించిన ఘనత బిజెపి దక్కుతుందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పెసరు విజయచందర్ రెడ్డి అన్నారు. మండలంలోని పురం గ్రామంలో మండలపార్టీ అధ్యక్షుడు జాన్ విక్రమ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పెసరు విజయ్‌చందర్‌రెడ్డి హాజరయ్యారు. అనంతరం మండలంలోని శాంపేట గ్రామానికి చెందిన పలువురు మహిళలు బిజెపి పార్టీలో చేరగా వారికి కండువకప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ముల్క ప్రసాద్, గట్టికొప్పుల రాంబాబు, ముత్యాల శ్రీనివాస్, మొలుగురి శ్రీనివాస్, మారిపుడి శ్రీనివాస్, కొంగర రవి, ఆరకట్ల ప్రవీణ్, ఎడాకుల రాజిరెడ్డి, ఆకుల వెంకన్న, గట్టు నారాయణా రెడ్డి, ఉట్ల రసుదరెడ్డి, ఆరకట్ల శ్రీనివాస్, కేలోత్ రమేష్, గటిక నాగరాజు, బుర నాగరాజు, కోట శివ, జల్లేల్ల శివ, అఖిల్, విసం రమణారెడ్డి, గట్ల బిక్షపతి, రాజేష్, నాగరాజు, వెంకన్నా,రాజేందర్, శంకరరావు, డాక్టర్ రాజిరెడ్డి పాల్గొన్నారు.

చేయిచేయి కలుపుదాం... అంధత్వాన్ని నివారిద్దాం...



- భారత క్రికెట్ దిగ్గజం మహేంద్రసింగ్ ధోని

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

మాక్సివిజన్ సూపర్ స్పెషాలిటీ నేత్ర వైద్యశాల బ్రాండ్ అంబాసిడర్ గా ఇండియన్ క్రికెటర్ మహేంద్ర సింగ్ ధోనీని ప్రకటించింది. ఈ సందర్భంగా సోమవారం హైదరాబాదులో మాక్సి విజన్ ఐ హాస్పిటల్ గ్రూప్ సీఈఓ వీఎస్ సుధీర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాక్సి విజన్ ఐ హాస్పిటల్ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ జి ఎస్ కే వేలు మాట్లాడుతూ ఎమ్మెస్ ధోని మా బ్రాండ్ అంబాసిడర్ గా చేరడం సంతోషించదగ్గ విషయమని తెలిపారు.

క్రికెట్ అంటే ధోని ధోని అంటే క్రికెట్ ఆటలో మంచి పేరు పొంది క్రికెట్ అభిమానుల్లో చిరస్థాయిగా నిలిచారన్నారు. తన సహకారంతో అందత్వంతో పోరాడడానికి సంపూర్ణమైన ప్రతినిధితో గొప్ప చైతన్యం కలిగించి సమాజంలో అన్ని వర్గాల వారికి సరసమైన నేత్ర వైద్యాన్ని అందుబాటులో ఉండే కంటి సంరక్షణ సమాజం నిజం చేసే లక్ష్యాన్ని కలిగింప చేస్తామని తెలిపారు.

ఎంఈవోను సస్పెండ్ చేయాలి

నవతెలంగాణ-ఎల్కతుర్తి

మండలంలో విద్యాధికారిగా పని చేస్తున్న రవీందర్ విధుల పట్ల సమగ్ర విచారణ జరపాలని కోరుతూ, భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ (యూఎస్ఎఫ్ఐ) హన్మకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆర్‌జేడీ కార్యాలయంలో ఏడి రంగయ్య నాయుడుకు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం ఆ సంఘం జిల్లా కార్యదర్శి మాలోత్ రాజేష్ నాయక్ మాట్లాడుతూ ఎల్కతుర్తి ఎంఈవోగా విధులు నిర్వహిస్తూ కార్యాలయం లేకుండా కేవలం కాలక్షేపం గా, తన ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఏదైనా సమ స్యపై కనీసం వినతిపత్రం ఇవ్వడానికి వెళితే తీసుకొనే పరిస్థితి ఉందని వాపోయారు. ఎన్నిసార్లు సమస్యలపై ఫోన్ చేసిన స్పందించకుండా అనేక సాకులతో తప్పించుకోని తిరగడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. అలాగే మండలంలో ఉన్న ప్రైవేటు విద్యాసంస్థల దోపిడి పట్ల అనేక సందర్భాల్లో ఫిర్యాదు చేస్తే యజమాన్యాలతో కుమ్మక్కై బెదిరింపులకు పాల్పడుతున్నా రన్నారన్నారు. మండల కేంద్రంలో ఆల్ఫిట్యూడ్, శ్రీ చైతన్య పాఠశాలలకు ఎలాంటి అను మతి లేకుండా ఇష్టానుసారంగా యాజమాన్యం పాఠశాల నడుస్తున్నా వాటిపై చర్యలు తీసుకోకపోవడంలో అంతర్యమేమిటని మండిపడ్డారు. ఎంఈవో అవినీతిపై సమగ్రవిచారణ జరపాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు. వినతిపత్రం సమర్పించిన వారిలో బి.ప్రశాంత్, బి. రాకేష్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల్లో ప్రజలు బీఆర్ఎస్‌కు తగిన గుణపాఠం చెప్పాలి

నవతెలంగాణ-పరకాల

రాష్ట్రంలో నిరుపేదల అభివద్ధి జరగాలని టిఆర్ఎస్ పార్టీ రాబోయే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పి తరిమికొట్టాలని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రేవూరి ప్రకాష్‌రెడ్డి అన్నారు. సోమవారం ప్రచార కార్యక్రమంలో భాగంగా మండలంలోని లక్ష్మీపురం, వెంకటాపురం, హైబోతుపల్లి, నాగారం, పైడిపల్లి గ్రామాల్లో విస్తృతంగా భారీ జన సమూహం మధ్య ప్రచార కార్యక్రమం వాడవాడల నిర్వహించగా ఆయా గ్రామాల ప్రజలు తండోపతండలుగా వచ్చి బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ ఇంతటి అభిమానాన్ని చాటుకున్న కాంగ్రెస్ పార్టీ అభిమానాన్ని నా అభ్యర్థిత్వాన్ని బలపరిచి నియోజకవర్గంలో కాంగ్రెస్ సత్తా ఏంటో రుజువు చేయాలని పిలుపునిచ్చారు. రాబోయే ఎన్నికల్లో కచ్చితంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని వచ్చిన మొదటి రోజు నుండే ప్రజలకు ఇచ్చిన మాట కట్టుబడి సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డిలు ఆరు గ్యారెంటీ కార్డులపై సంతకం చేసి ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ పరిశీలకులు రవీందర్ దాల్వి, అసెంబ్లీ పరిశీలకులు శోభారాణి, నాయకులు దోమటి సాంబయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కట్కూరి దేవేందర్‌రెడ్డి, సర్పంచ్ స్రవంతి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నీతిమాలిన రాజకీయానికి బీఆర్ఎస్ నిదర్శనం

గీసుగొండ : అధికార పార్టీ నాయకులకే సంక్షేమ పథకాలు అమలు చేస్తూ టిఆర్ఎస్ ప్రభుత్వం నీతిమాలిన రాజకీయాలు చేస్తూ స్వార్థ రాజకీయానికి నిదర్శనంగా నిలిచిందన్నారు,మండలంలోని నందిని తండా విశ్వనాధపురం గ్రామాల టిఆర్ఎస్ పార్టీ చెందిన పలువురు నాయకులు,కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు ఆంగోతు తిరుపతి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా పరకాల అభ్యర్థి రేవూరి ప్రకాష్ రెడ్డి పార్టీ కండువ పార్టీలోకి ఆహ్వానించారు, ఈ సందర్భంగా రేవూరి మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీ దొంగ హామీలతో ప్రజలను ఓట్లను అడిగే పనిలో పడ్డారని ప్రజలు దాన్ని గమనించాలని అన్నారు,బీఆర్ఎస్ ప్రభుత్వం గత ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అన్నింటిని తుంగలో తొక్కుతూ మళ్లీ ప్రజల మధ్యలో తిరుగుతూ ఓట్లు అడిగే హక్కును కోల్పోయారని అన్నారు,కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే 6 గ్యారంటీగా హామీ పథకాలు అమలు చేసి చూపిస్తామని ముక్తకంఠంతో అన్నారు,గత కాంగ్రెస్ పాలనలలో ప్రతి లబ్దిదారునికి పింఛను,ఇందిర ఇండ్లు ఇచ్చి ప్రజా మన్ననలను పొందిన ఘనత కాంగ్రెస్ పార్టీ కె దక్కుతుందని పార్టీని కొనియాడారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు చాడ కొమరారెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు తుమ్మలపల్లి శ్రీనివాస్, ఎంపీపీ భీమగాని సౌజన్య, మండల నాయకులు కొమ్ము శ్రీకాంత్, కూసం రమేష్ తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్ నాయకులకు పార్టీలోకి ఆహ్వానం

నడికుడ : కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు సమూచిత స్థానం కల్పిస్తామని పరకాల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. నడికూడ మండల అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్, గ్రామ కమిటీ అధ్యక్షుడు బళ్ళ రమేష్ రాయపర్తి ఎంపిటిసి ఆధ్వర్యంలో కాంగ్రెస్ లో చేరికల పరంపర కొనసాగుతుంది. ఈ మేరకు నడికూడ మండలం పులిగిల్ల గ్రామానికి చెందిన బిఆర్ ఎస్ పార్టీ మండల నాయకులు నల్ల సుభాష్ రెడ్డి, ఉద్యమకారులు నల్ల శ్రీనివాస్ రెడ్డి, నల్ల కిరణ్ రెడ్డి, నల్ల ఇంద్రసేన రెడ్డి, నల్ల పద్మాకర్ రెడ్డి, గంగిడి అశోక్ రెడ్డి, భోజ మహేందర్ రెడ్డి, ఎలుక మల్లారెడ్డి, పాలకుర్తి సురేష్, మటూరి సతీష్, రాయపర్తి గ్రామానికి చెందిన బిఆర్ ఎస్ పార్టీ మాజీ మాధారం సొసైటీ వైస్ చెర్మెన్ చెనుమల్ల సురెందరెడ్డి, డేంగు రాజు, దొంగల వినయ్ లకు పార్టీ కండువా కప్పి వారిని సాధారంగా కాంగ్రెస్ లోకి ఆహ్వానించిన పరకాల కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి రేవూరి ప్రకాష్ రెడ్డి. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఉపాధ్యక్షులు దొమ్మటి సాంబయ్య, నడికూడ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బుర్ర దేవేందర్ గౌడ్, మండల మహిళా అధ్యక్షురాలు భోగం కమల, కాంగ్రెస్ నాయకులు గాన్నోజు శ్రీనివాస్, పులిగిల్ల గ్రామ కమిటీ అధ్యక్షులు బళ్ళ రమేష్, మండల నాయకులు బచ్చటి మోహన్ రావు, నల్ల రఘుపతిరెడ్డి, నల్ల బుచ్చి రెడ్డి, యూత్ అధ్యక్షులు డేంగు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

పథకాలకు ఆకర్షితులై బీజేపీలో చేరికలు

నవతెలంగాణ-శాయంపేట

కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై మండలంలోని నూర్జహాన్‌ప ల్లికి చెందిన వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు సోమవారం బీజేపీ మండల అధ్యక్షులు గడ్డం రమేష్ ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. వీరికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ చేస్తున్న అభివృద్ధి పనులకు, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బిజెపి అధికారంలోకి తీసుకురావాలని స్వచ్ఛందంగా కార్యకర్తలు పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ మేనిఫెస్టోను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. సామాన్య ప్రజలకు ఉచిత విద్య, వైద్యం అందించే బిజెపిని ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాయరాకుల మొగిలి, కానుగుల నాగరాజు, నర హరిశెట్టి రామకష్ణ, కొత్తపల్లి శ్రీకాంత్ పాల్గొన్నారు.

నరకాసుర వధను ప్రశాంతంగా నిర్వహించాలి : ఏసీపీ

నవతెలంగాణ-మట్టెవాడ



దీపావళి పండుగ సందర్భంగా జరుగు నరకాసుర వధ ఉత్సవాలు ప్రజా ప్రతినిధులు, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రశాంతంగా నిర్వహించాలని ఏసిపి బోనాల కిషన్ అన్నారు. నరకసురవద జరిగే ఉర్సు గుట్ట మైదానాన్ని ఉత్సవ కమిటీ అధ్యక్షులు 40 వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి, కమిటీ సభ్యులతో కలిసి సోమవారం పరిశీలించిన ఆయన కమిటీ సభ్యులకు, పోలీసులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ పాసులు ఉన్న వారినే బ్యారికేడ్ లోనికి అనుమతించడం జరుగు తుందన్నారు. ఉర్సుగుట్ట కూడా ప్రాంగణంలో శనివారం పెద్ద ఎత్తున బందోబ స్తును ట్రాఫిక్ ఏసీపీ బోజరాజు, మిల్స్‌కాలనీ సీఐ టీ.సురేష్, ట్రాఫిక్ సిఐ వెంకన్న, ఎస్ఐ రందీర్ రెడ్డిలు నిర్వహిస్తారన్నారు. ఈ స్థల పరిశీలనలో నరకాసుర వధ కమిటీ సభ్యులు కనుకుంట్ల రవి, ఆవునూరి రామ్మూర్తి, మరుపల్ల గౌతమ్, వంగరి సురేష్, దూడ బాల, కొమురెల్లి, తౌటం నరసింహ, నాగవెల్లి రంజిత్, కొమ్ము రాజు, కంది అఖిల్, సాయి, కొమ్ము లింగమూర్తి లు ఉన్నారు.

బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారంలో చిన్న పిల్లలు

నవతెలంగాణ-పర్వతగిరి



వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలోని పర్వతగిరి మండలంలో గల బూర్గు మల్ల, అన్నారం షరీఫ్ గ్రామాలలో సోమవారం బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఆరూరి రమేష్ గె లుపుకై ప్రచారం చేశారు. ఇందులో భాగంగా చిన్నపిల్లలకు కండువాలు కప్పి ప్రచారంలో తిప్పుకున్నారు. ఎన్నికల ప్రచారంలో చిన్న పిల్లల ను వాడరాదని నిబంధనలు ఉన్నప్పటికీ మండలంలోని టీఆర్ఎస్ నాయకులు నిబంధనలను తుంగలో తొక్కి చిన్నపిల్లల చేత ప్రచారం చేయించడం ఏంటని పలువురు విమర్శిస్తున్నారు. ఇంత జరుగుతున్న సోషల్ మీడియాలో ఫోటోలను గమనించిన అధికారులు నాయకులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం గమనార్హం.

గ్రీన్‌వుడ్ పాఠశాలలో పూర్వ విద్యార్థి ఐపీఎస్ సాయికిరణ్‌కు సన్మానం

నవతెలంగాణ-హసన్‌పర్తి



మండలంలోని ఎర్రగ ట్టుగుట్ట క్రాసురోడ్డు గ్రీన్‌వుడ్ హైస్కూల్‌లో పూర్వ విద్యార్థి భారత ప్రభుత్వం నిర్వహించే సివిల్స్ పరీక్షలో ఐపీఎస్‌కు ఎంపికైన పత్తిపాక సాయికిరణ్‌కు పాఠశాల ఆవరణలో పాఠశాల డైరెక్టర్లు చల్ల ధర్మారెడ్డి, డాక్టర్ గిర్రం భరద్వాజనాయుడు శాలువాతో సన్మానించి, సన్మానపత్రంతో అభినందించారు. ఈ సందర్భంగా గిర్రం భరద్వాజనాయుడు మాట్లాడుతూ భీమదేవరపల్లి మండలం కొత్తపల్లికి చెందిన కొమురెల్లి కుమారుడు పత్తిపాక సాయికిరణ్ నా విద్యార్థి కావడం అందున నా చిరకాల వాంఛ అయిన సివిల్స్‌కు ఎంపికై ఐపీఎస్ సాధించడం గర్వంగా ఉందన్నారు. అనంతరం ఐపీఎస్ అధికారి పత్తిపాక సాయికిరణ్ మాట్లాడుతూ నేను ఈ పాఠశాలలోనే చదువుకొని పాఠశాలలో జరిగే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రావడం నాకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. 2003 నుంచి 2008 వరకు 7వ తరగతి నుంచి 10వ తరగతి వరకు పాఠశాలలోనే విద్యనభ్యసించడం జరిగిందన్నారు. గ్రీన్‌వుడ్ పాఠశాలలోనే క్రమశిక్షణ, గురువుల పట్ల గౌరవం, తోటి విద్యార్థులతో నడుచుకునే విధానం, తెలియని విషయాన్ని తన తోటి విద్యార్థులను అడిగి తెలుసుకునే విధానంతో ఈ సందర్భంగా పాఠశాలలోనే చదువుకొని ముఖ్యఅతిథిగా హాజరైన ఐపీఎస్ సాయికిరణ్‌కు విద్యార్థులు బ్యాండ్ మేళాలతో పూలు చల్లుతో చప్పట్లతో స్వాగతం పలకడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

ఈ కార్యక్రమంలో పాఠశాల జనరల్ మేనేజర్ ఎ.ప్రభుకుమార్, అకాడమిక్ ప్రిన్సిపాల్ వివివి.నవీన్‌కుమార్, పాఠశాల అడ్మినిస్ట్రేటీవ్ ప్రిన్సిపాల్ టి.పవన్‌కుమార్, వైస్‌ప్రిన్సిపాల్ వి.సురేష్‌కుమార్, ఫైనాన్షియల్ ఆఫీసర్ షేక్ రబ్బాని, అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

కిట్స్ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ సుభాష్‌కు డాక్టరేట్ ప్రధానం

నవతెలంగాణ-హసన్‌పర్తి



మండలంలోని ఎర్రగట్టు గుట్ట కిట్స్ ఇంజనీరింగ్ కళాశాల ట్రిపుల్‌ఈ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ బొచ్చు సుభాష్‌కు హైదరబాద్ జేఎన్ టీయూ యూనివర్సిటీ డాక్టరేట్ ప్రధానం చేసింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అశోక్‌రెడ్డి అధ్యక్షతన డాక్టర్ బొచ్చు సుభాష్‌ను అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ కిట్స్ వరంగల్ డీన్ అకాడమిక్ అఫైర్స్ ప్రొఫెసర్ వి.రాజగోపాల్ పర్యవేక్షణలో సుభాష్ తన పిహెచ్‌డి థీసిస్ "వోల్టేజ్ అండ్ ఫ్రీక్వెన్సీ కంట్రోలర్స్ ఫర్ స్టాండ అలోన్ విండ్ ఎనర్జీ కన్వర్షన్ సిస్టమ్" పేరుతో సమర్పించినందుకు డాక్టరేట్‌ను ప్రధానం చేసినట్లు తెలిపారు. డాక్టరేట్ సాధించిన సుభాష్‌ను కిట్స్ కళాశాల చైర్మెన్ కెప్టెన్ వి.లక్ష్మీకాంతరావు, కోశాధికారి పి.నారాయణరెడ్డి, హుస్నాబాద్ ఎమ్మెల్యే, కిట్స్ అదనపు కార్యదర్శి వొడితల సతీష్‌కుమార్‌తో పాటు ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.అశోక రెడ్డి అభినందించారు.

ఈ కార్యక్రమంలో కిట్స్ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం.కోమల్ రెడ్డి, డీన్ అకడమిక్ అఫైర్స్ ప్రొఫెసర్ వి.రాజగోపాల్, అసోసియేట్ ప్రొఫెసర్ ట్రిపుల్‌ఈ హెడ్ డాక్టర్ జి.రాజేందర్, పీఆర్‌ఓ డాక్టర్ ప్రభాకరాచారి, డీన్స్, హెడ్స్, అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

'మా పాలిట దైవం వినయ్ అన్న' అనే పాటను ఆవిష్కరించిన చీఫ్ విప్

నవతెలంగాణ-హన్మకొండ



హనుమకొండ జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, ఉద్యమ కారుడు మాల కుమ్మరి పరుశరాములు సహకారంతో మాల కుమ్మరి శిరీష, సింధూజ నిర్మాణ సారథ్యంలో రవితేజ రచించిన పాటను ఇనుగుర్తి మధు పాడారు. ఈపాటకు హనుమకొండ బిక్షపతి సంగీతం అందించారు. ఈపాటకు సంబంధించిన సిడిని ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ ఆవిష్కరించారు. అనంతరం పాటను లాంచ్ చేశారు. పాట విన్న ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ పాట చాలా బాగుందని, నా మీద ప్రేమతో పాట చేసిన వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రానున్న కాలంలో కూడా మంచి పాటలు మీ ఆధ్వర్యంలో రావాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో 11వ డివిజన్ కార్పొరేటర్ దేవరకొండ విజ యలక్ష్మి, కల్పలత సూపర్ మార్కెట్ వైస్ చైర్మన్ షఫీ,బిఆర్ఎస్ నాయకులు పులి రజినీకాంత్,రాచర్ల జగన్,దీపు,శివకుమార్, అయేషా ఫాతిమా, బిఆర్ఎస్వీ కాకతీయ విశ్వవిద్యాలయం అధ్యక్షుడు బైరపాక ప్రశాంత్, పొడిశెట్టి వాసు, వివేక్, మౌనిక తో పాటు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి మాంత్రికునికే మా మద్దతు

నవతెలంగాణ-చెన్నారావుపేట

నియోజకవర్గ అభివద్ధి మాంత్రికుడు ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి కే మద్దతు యువత కోరుకుంటుందని నియోజకవర్గ యూత్ కన్వీనర్ శానబోయిన రాజకుమార్ అన్నారు. సోమవారం మండలంలోని పాపయ్య పేట గ్రామంలో మండల యూత్ ఇన్చార్జి కంది కృష్ణ చైతన్య రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ సీఎం కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభివద్ధి సంక్షేమ పథకాలే ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డినీ గెలిపిస్తాయని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు భద్రునాయక్, బుర్ర సుదర్శన్, ఎంపిటిసి కేశవరెడ్డి, మడతల అశోక్, గుర్రం రవి, వీరస్వామి, యాకయ్య, కన్నం సత్తయ్య, భాస్కర్, బత్తిని మహేందర్, గుర్రం శ్రీకాంత్, రాజు తదితరులు పాల్గొన్నారు.

గెలుపే లక్ష్యంగా కృషి చేయాలి

నవతెలంగాణ-ఐనవోలు

వర్ధన్నపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కేఆర్.నాగరాజు గెలుపే లక్ష్యంగా ప్రతీ కార్యకర్త పనిచేయాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సమ్మెట మహేందర్ పిలుపునిచ్చారు. సోమవారం నిర్వహించిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయనచ మాట్లాడుతూ నాగరాజు గెలుపు కొరకు కాంగ్రెస్ పార్టీ ప్రతి కార్యకర్త అహర్నిశలు కృషిచేయాలి. ఎలక్షన్ కమీషన్ ఆఫ్ఇండియా ఆదేశాలకు లోబడి రాత్రింబవళ్ల కష్టపడి దొరల పాలనను అంతమొందించాలన్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీ నేత, దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి పరిపాలనలో ఎలాగైతే సంక్షేమ పథకాలు ప్రభుత్వ అధికారుల ద్వారా ప్రజల వద్దకు తీసుకొచ్చి, ప్రభుత్వ పథకాలును పారాదర్శకంగా అమలు చేసి, అవినీతిని అంతమొందించే విధంగా అన్ని వర్గాల ప్రజల మన్ననలు పొందారు.

పీసీసీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు రేవంత్ రెడ్డి నాయకత్వం లో అదే విధమైన పరిపాలను అమలు చేసే విధంగా కషి చేయాలన్నారు. ప్రజాదీవెన యాత్ర వనమాల కనపర్తి నుండి సిగారం వరకు ఉన్నా యాత్రను విజయవంతం చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మండల నాయకులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాలన విధానంతోనే పార్టీలో చేరికలు : ఎమ్మెల్యే ఆరూరి

నవతెలంగాణ-హసన్‌పర్తి



బీఆర్ఎస్ ప్రభుత్వ పాలన విధానంతోనే పార్టీలో బారీగా చేరికలు జరుగుతున్నాయని వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ అన్నారు. వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలోని హసన్‌పర్తికి చెందిన సివిల్ కాంట్రాక్టర్, కాంగ్రెస్ పార్టీ సిటీ ప్రధాన కార్యదర్శి బొక్క కుమార్ ఆధ్వర్యంలో 100 మంది బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించి అభినందించారు. నూతనంగా పార్టీలో చేరిన వారిని కంటికి రెప్పలా కాపాడుకోవడమే కాకుండా వారికి అండగా నిలిచి ఆపత్కాలంలో ఆదుకుంటానని హామీ ఇచ్చారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కేసీఆర్ 2023 మెనిఫెస్టోకి ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారని అభివద్ధి చేసిన బీఆర్ఎస్ పార్టీని ప్రజలు ఆదరిస్తారని పార్టీలో చేరిన వారిని పార్టీ కాపాడుకుంటుదని వారికి సముచిత స్థానం ఇస్తామన్నారు. పార్టీలో చేరిన వారిలో జిల్లా మహిళా కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ బొక్క మార్థమ్మ, ఎమ్మార్పీఎస్ మాజీ మండల అధ్యక్షుడు మేకల రమేష్, సోనియా, శ్రీధర్ గౌడ్, బొడ ఐలయ్య, జన్ను సురేందర్, ప్రేమ్‌కుమార్, మొగిలి, రవీందర్, ప్రభాకర్, సుమన్, అనిల్, రవి, చక్రి, జ్యోతి, మాధవి, అలెక్య, ఇసాక్, భాగ్య, ఇందిరా, రమ, మల్లికాంబ, ప్రేమలత, స్వప్న, రంజిత్, నవీన్, సుమలత పలువురు ఉన్నారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ 66వ డివిజన్ అధ్యక్షుడు పావుశెట్టి శ్రీధర్, ఉపాధ్య క్షుడు ఇమ్మడి రాజేందర్, సీనియర్ నాయకులు రవీందర్, సతీష్, యూత్ అధ్యక్షులు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

నెల రోజుల్లోపు ఆరు పథకాలు అమలు చేస్తాం: కాంగ్రెస్ అభ్యర్థి నాయిని



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

బీఆర్ఎస్ ప్రభుత్వంపై వ్యతిరేకత పెరిగింది. కాంగ్రెస్ గాలి వీస్తుంది. ఈ గాలిలో బిఆర్ఎస్ పార్టీ కొట్టుకోపోతుందని 4 వ డివిజన్ ప్రజా దీవన యాత్రలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. ప్రజాదీవన యాత్రలో భాగంగా ఈ రోజు హన్మకొండ 4 వ డివిజన్ లో యాదవనగర్ సర్కిల్, నుండి ప్రారంభమై కష్ణ కాలని, గౌతం నగర్, దుర్గా కాలని మీదుగా సాగి రెడ్డి కాలని వద్ద ముగిసింది.ఎన్నికలకు ముందు బిఆర్ఎస్ ప్రభుత్వం అమలుకు నోచుకోని హామీలు ఇచ్చి ప్రజలను మభ్య పెట్టింది. అధికారంలోకి వచ్చాక వాటిని విస్మరించింది. ఈ తొమ్మిది నర ఏండ్లలో ఏ ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వలేదు, యువతకు ఉద్యోగాలు లేవు, విద్యార్థులకు ఫీజు రీ ఇంబర్స్మెంట్ అందలేదు. ఒక్క డి.ఎస్. సి లేదని అన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రాగానే నెల లోపే సంక్షేమ పథకాలు అమలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు బి శ్రీధర్ యాదవ్, మాజీ ఎం .పి. సిరిసిల్ల రాజయ్య, అశోక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అంబేద్కర్ రాజు, మాజీ కార్పోరే టర్ హన్మకొండ రాజేందర్, సీనియర్ నాయకులు బి. కుమార్ యాదవ్, అనిల్, శివ , శ్రీధర్, కొంటె సుకన్య సతీష్, నల్ల సత్యనారాయణ, తక్కలపల్లి మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

పేదల పార్టీ కాంగ్రెస్‌ను గెలిపించుకోవాలి : మాజీ మేయర్ ఎర్రబెల్లి స్వర్ణ

నవతెలంగాణ-హసన్‌పర్తి



పేదల పార్టీ కాంగ్రెస్‌ను గెలిపించుకోవాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు, మాజీ మేయర్ ఎర్రబెల్లి స్వర్ణవరదరాజేశ్వర్‌రావు అన్నారు. మండలంలోని మునిపల్లి, ఎల్లాపూర్, జయగిరి, అనంతసాగర్, మడిపల్లి, దేవన్నపేట గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కేఆర్.నాగరాజు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల ప్రజలు పూల మాలతో, డప్పు చప్పుళ్లతో, కోలాటాలతో స్వాగతం పలికారు. ఆయా గ్రామాలలో నిర్వహించిన ర్యాలీలో ప్రజలు బ్రహ్మరథం పట్టారు. జై కాంగ్రెస్... జైజై కాంగ్రెస్ అంటూ నినదించారు. గ్రామాలలో పేరుకుపోయిన సమస్యలను, గ్రామస్తులకు జరుగుతున్న అన్యాయాలను చెప్పుకుంటూ ప్రజలు బోరుమన్నారు. దశాబ్దకాలంగా అభివృద్ధికి నోచుకోక, సమస్యలు పరిష్కారం కాక ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని ఆవేధన వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలు చెప్పుకునేందుకు అధికార పార్టీ ప్రజాప్రతినిధులను, అధికారులను కలిసినప్పటికి తమ సమస్యలు పరిష్కరించకపోగా బెదిరింపులకు పాల్పడుతున్నారని ప్రచారంలో ప్రజలు తమ బాదలు వెల్లగక్కారు. ఈ సందర్భంగా మాజీ మేయర్ ఎర్రబెల్లి స్వర్ణవరదరాజేశ్వర్‌రావు, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కేఆర్.నాగరాజు ప్రజల సమస్యలను అర్థం చేసుకొని వారిని ఓదార్చి ధైర్యం చెప్పారు. రాబోయే ఎన్నికల్లో అధికార పార్టీ ఆటలు సాగవని అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ పార్టీయేనని అన్నారు. అధికార పార్టీ ప్రజాప్రతినిధులు దోపిడీలకు పాల్పడుతూ ప్రజల రక్తమాంసాలు పీక్కుతింటున్నారని, కబ్జాలకు పాల్పడుతూ ప్రజాధనాన్ని దోచుకు తింటున్నారని రాబోయే రోజుల్లో ఆ నాయకులకు తగిన రీతిలో బుద్ధి చెప్తామని అన్నారు. ఎన్నికల వేళలో నెరవేరని హామీలను చెప్పి అధికారంలోకి వచ్చిన తరువాత నెరవేర్చలేదని దుయ్యబట్టారు. దశాబ్దకాలంగా అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పాలకులు ప్రజలను పీడించి, నయవంచనకు గురిచేశారని అన్నారు. పథకాల పేరుతో అరచేతిలో స్వర్గం చూపిస్తూ పేదలకు అన్యాయం చేశారని మండిపడ్డారు. దళితబంధు ఎంత మందికి ఇచ్చారు. బీసీ బందుల ఏమైందని, డబుల్ బెడ్‌రూం ఇండ్ల పథకం అటకెక్కిందని విమర్శించారు. నాలుగున్నర కోట్ల తెలంగాణ ప్రజల సంక్షేమమే ధ్యేయంగా రెండు రాష్ట్రాలలో కాంగ్రెస్‌ను నష్టపోతుందని తెలిసినా కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ తెలంగాణ తల్లుల కడుపుకోతను, పుత్రశోకాన్ని గుర్తించి తెలంగాణ ప్రకటించిందన్నారు. ఉద్యమ సమయంలో లేని కేటీఆర్, కవితలు ఏం త్యాగం చేశారో చెప్పాలన్నారు. ఉద్యమ సమయంలో పదవులు త్యాగాలు చేసింది కాంగ్రెస్ పార్టీ నాయకులేనని, గ్రామాలలో ప్రజాప్రతినిదులను తిరగనీయకుండా చేసింది ప్రజలేనని కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో కేసీఆర్ పీఠమెక్కి తెలంగాణ ప్రజలను బానిసలు చేసిండన్నారు. ఉద్యోగాలు లేక యువత ఆత్మహత్యలు చేసు కుంటున్నారని, ఉద్యోగాల పేరుతో మోసాలకు పాల్పడుతూ నిరుద్యోగుల జీవితాలతో ఆడుకుంటున్న పాలకులకు ఈ ఎన్నికల్లో ప్రజలు చరమగీతం పాడాలన్నారు. మడిపల్లి ఉద్యమకారుడు చిలువేరు రమేష్, గ్రామ సర్పంచ్ చిర్ర సుమలత విజయ్‌కుమార్‌ల సమయంలో 40 మంది కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరడంతో పాటు ఆయా గ్రామాలలో పలువురు వివిద పార్టీల నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి పార్టీ కండువా కప్పి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు పోరెడ్డి మహెందర్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తంగెళ్లపల్లి తిరుపతి, మడిపల్లి, పెంబర్తి గ్రామ సర్పంచ్‌లు సుమలత విజయ్, జోరుక పూల, గ్రామ పార్టీ అధ్యక్షుడు మాచర్ల మహేందర్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు దయాకర్, రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి కందుకూరి పూర్ణచంద్ర, సీనియర్ నాయకులు భద్రయ్య, ఏకలవ్య చైర్మన్ సాంబయ్య, మాజీ సర్పంచ్‌లు రామస్వామి, శ్రీరామ్, ఎంపీటీసీలు రేణికుంట్ల పరమేశ్వరిఅశోక్, మాజీ జడ్పీటీసీ వింజమూరి వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ నాయకులు వట్టె శ్రీనివాస్‌రెడ్డి, బండ చంటిరెడ్డి, బల్సుకూరి శ్రీనివాస్, ఆరెల్లి వెంకటస్వామి, పుల్ల రవీందర్, జన్ను రవీందర్, బల్సుకూరి శ్రీనివాస్, వేల్పుల సంపత్‌యాదవ్, దూడల ప్రకాష్, ప్రస్తుత సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డ్ మెంబర్లు, ప్రజాప్రతినిధులు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సెల్ అధ్యక్షులు, నాయకులు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రలోభాలపై గట్టి నిఘా : ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రావీణ్య

నవతెలంగాణ-వరంగల్

ప్రలోభాలకు గురి చేసే చర్యలను అరికట్టేందుకు నిత్యం గట్టి నిఘా ఉంచినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పీ. ప్రావీణ్య పేర్కొన్నారు. సోమవారం ఆమె వరంగల్ లోని ఎంజీఎం కూడలి వద్ద ఏర్పాటుచేసిన చెక్ పోస్ట్ ను ఆకస్మికంగా సందర్శిం చి స్టాటిక్ సర్వేలేన్స్ బందం నిర్వహణను పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిఘా బందాలు సమర్థంగా నిబద్ధతతో విధులు నిర్వ హించాలన్నారు. ఎన్నికల సంఘం నిబంధ నలను పక్కగా పాటించాలన్నారు.ప్రతి వాహనాన్ని క్షుణ్ణం గా పరిశీలించాలని, డబ్బు, మద్యం ఇతర వస్తు వుల పంపిణీ పై ప్రత్యేక దష్టి సారించాల న్నారు. జిల్లాలోని వర్ధన్నపేట, నర్సంపేట, నియో జక వర్గా లకు 3 చొప్పున, వరంగల్ తూర్పు నియో జక వర్గా నికి నాలుగు అత్యాధునిక సాంకేతిక కెమెరాలతో వాహనాలను ఏర్పాటు చేసి 24/7 పర్యవేక్షిస్తు న్నామని అన్నారు.కలెక్టర్ వెంట ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారి వెంకటరమణ తదితరులు ఉన్నారు.

అభివృద్ధి చేసిన వారికే పట్టం కట్టాలి

నవతెలంగాణ- శాయంపేట

భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి హయంలోనే శాయంపేట మండలం అన్ని రంగాల్లో అభివద్ధి చెందిందని, నవంబర్ 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికలలో అభివద్ధి చేసిన వారికే ప్రజలు పట్టం కట్టాలని పిఎసిఎస్ చైర్మన్ కుసుమ శరత్ అన్నారు. మండల కేంద్రంలో బిఆర్ఎస్ నాయకులు సోమవారం ఎమ్మెల్యే గండ్ర గెలుపు కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పరకాల ఏఎంసీ వైస్ చైర్మన్ మారపల్లి నందం, మాజీ సర్పంచ్ చంద్రమౌళి, ఉప సర్పంచ్ దైనంపల్లి సుమన్, నాయకులు చింతల భాస్కర్, దాసరి సమ్మయ్య, శ్రీనివాస్, సాగర్, రాజు, కిషన్, రాజేందర్, మచ్చయ్య, నాగరాజు, మోహన్, కరణ్ బాబు, మహేందర్, పాపయ్య, క్రాంతి, సుధాకర్ పాల్గొన్నారు.

చల్లా లక్ష మెజారిటీ ఓట్లతో గెలవాలని ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-నడికుడ

మండలంలోని కౌకొండ ఉమామహేశ్వరాలయంలో పరకాల బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చల్లా ధర్మారెడ్డి లక్ష ఓట్ల మెజారిటీతో గెలిచి పరకాల ఎమ్మెల్యేగా అసెంబ్లీకి వెళ్లాలని వారు ఉన్నత పదవులు పొందాలని బిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్ష, కార్యదర్శుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఇంటింట ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా వారు బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే చల్లాను భారీ మెజారిటీతో గెలిపించాలని గ్రామస్తులను కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు, ప్రధానకార్యదర్శి, సర్పంచ్, ఎంపీటీసీ ఉప సర్పంచ్, యూత్ అధ్యక్షుడు, కార్యదర్శులు ముఖ్య కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

వైస్ ఎంపీపీని కలిసిన కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి

నవతెలంగాణ-హసన్‌పర్తి



మండలంలోని అనంతసాగర్‌కు చెందిన వైస్ ఎంపీపీ బండ రత్నాకంరెడ్డిని సోమవారం వర్ధన్నపేట కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కేఆర్.నాగరాజు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు అడుగడుగునా అన్యాయానికి గురవుతున్నారని బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరాలని కోరారు. ఇందుకు తాను సానుకూలంగా స్పందించి పార్టీలకతీతంగా వ్యక్తిగతంగా నేనెప్పుడు మీకు సపోర్టుగా ఉంటానని బండ రత్నాకర్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కేఆర్.నాగరాజుకు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పోరెడ్డి మహెందర్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తంగెళ్లపల్లి తిరుపతి, మాజీ ఉపసర్పంచ్ బండ చంటిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు వట్టె శ్రీనివాస్‌రెడ్డి, రామంచ దయాకర్, గడ్డం శివరాం, తదితరులున్నారు.

నిరుద్యోగుల అప్లికేషన్ డబ్బులతో కేసీఆర్ చెలగాటం

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

హనుమకొండ పశ్చిమ నియోజకవర్గం అభ్యర్థి నాయిని రాజేందర్ రెడ్డి నివాసం లో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ రామకృష్ణ మాట్లాడుతూ గ్రూప్ 1, 2,3,4 పోలీస్ డి ఎస్సీ గురుకులం అన్ని ఉద్యోగాల అప్లికేషన్ దాదాపుగా ఐదు లక్షల మంది అప్లై చేయగా వచ్చిన 222 రెండు వందల ఇరవై రెండు కోట్ల పై చిలుకు డబ్బులతో హాస్టల్ ఫీజు బస్సు చార్జెస్ ఇంకా మిగతా డబ్బులు తెలంగాణ నిరుద్యోగులు ఇబ్బంది పడుతున్నారు. తెలంగాణ ప్రజలారా ఎప్పటికైనా మేల్కొని మీ పిల్లల భవిష్యత్తు కోసం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించండి అని డాక్టర్ రామకృష్ణ అన్నారు.

బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లోకి చేరికలు

నవతెలంగాణ- పర్వతగిరి



వర్ధన్నపేట నియోజకవర్గంలోని పర్వతగిరి మండలంలోని ఏనుగల్ గ్రామం నుండి సోమవారం 20 కుటుంబాలను కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బొంపెల్లి దేవేందర్ రావు మరియు గ్రామ పార్టీ అధ్యక్షులు గిద్దె దయాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో వర్ధన్నపేట కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కే ఆర్ నాగరాజు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా నాగరాజు వారిని ఉద్దేశించి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గెలుపుకు మీరందరూ కష్టపడి పని చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆర్‌టీసీ బస్సు ఢీకొని యువకుడు మృతి

నవతెలంగాణ-హసన్‌పర్తి



మండల కేంద్రంలోని వైన్‌షాపు ముందు ఆర్‌టీసీ బస్సు ఢీకొని యువకుడు మృతి చెందిన ఘటన సోమవారం రాత్రిచోటు చేసుకుంది. మండల కేంద్రానికి చెందిన పిట్టల కృష్ణ (25) హసన్‌పర్తి వైన్ షాపు ముందు రోడ్డు దాటుతుండగా కరీంనగర్ నుంచి హన్మకొండకు వెళ్తున్న ఆర్‌టీసీ బస్సు వేగంగా ఢీకొట్టింది. దీంతో పిట్టల క్రిష్ణ అక్కడికక్కడే మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. బాదిత కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

సెంట్రల్ లైటింగ్ సిస్టం లేకనే ప్రమాదం

గ్రేటర్ వరంగల్ కార్పోరేషన్ పరిధి హసన్‌పర్తి మేయిన్ రోడ్డులో తహశీల్దారు కార్యాలయం నుంచి ఎల్లాపూర్ వరకు సెంట్రల్ లైటింగ్ సిస్టం లేకనే రాత్రి వేళలో ఎక్కువ ప్రమాదాలు చోటు చేసుకొని ప్రాణాలు కోల్పో తున్నట్లు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. కుడా అధికారులు సెంట్రల్ లైటింగ్ సిస్టం ఏర్పాటుకు ప్రతిపాదనలు చేసి టెండర్లు కూడా ఖరారు చేసినప్పటికి కాంట్రాక్టు దక్కించుకున్న కాంట్రాక్టర్ ఇప్పటి వరకు పనులు చేయకపోవడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబందిత అధికారులు తక్షణమే స్పందించి సెంట్రల్ లైటింగ్ సిస్టంను అమలు చేసి ప్రజల ప్రాణాలు కాపాడాలని కోరుతున్నారు. ముఖ్యంగా హసన్‌పర్తిలో తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

కాకతీయ యూనివర్సిటీలో కొండ చిలువల సంచారం

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



కాకతీయ యూనివర్సిటీలోతరచుగా కొండచిలువలు కెమిస్ట్రీ డిపార్ట్మెంట్ నుండి ఫార్మసీ డిపార్ట్మెంట్ వరకు ప్రయాణం చేస్తుంటాయి. ముఖ్యంగా ఈ కొండచిలువలు ప్రొఫెసర్ సారంగపాణి ప్రొఫెసర్ సమ్మయ్య ల్యాబ్ వెనుక నుండి ప్రయాణిస్తాయి ఈ విషయము చాలాసార్లు విద్యార్థిని విద్యార్థులు అప్పటి ప్రిన్సిపాల్ అయినటువంటి సమ్మయ్య కు చాలా సార్లు తెలియజేశారు. నిన్న సాయంత్రం అనగా ఆదివారం రాత్రి 7 గంటల సమయంలో భారీ కొండచిలువ ఫార్మసీ జియాలజీ విభాగం మధ్యలో ప్రయాణించడం జరిగింది ఈ విషయాన్ని గమనించిన వాకర్స్ ఆ సమయంలో రీసెర్చ్ చేస్తున్నటువంటి సమ్మయ్య కు సాయంత్రం వాకింగ్కు కొరకు వచ్చిన వెంకటేశ్వర్ రెడ్డి ఫోటోలు తీసి చూయించడం జరిగింది. ఇలా చెప్పుకుంటూ పోతే కాకతీయ యూనివర్సిటీలో కొండచిలువ లా సంచారం ఎక్కువగా ఉన్నది. గతంలో కొండ సిలువ ఫిజికల్ ఎడ్యుకేషన్ హాస్టల్ క్వార్టర్స్ మధ్య భాగంలో తిరుగుతుండగా అప్పుడు స్పందించిన డివో ఫారెస్ట్ ఆఫీసర్ నుండి ఒక వ్యక్తి వచ్చి వెతికినా కూడా దొరక లేక పోయినది ఇలా చెప్పుకుంటూ పోతే కొండ శిలువలు యూనివర్సిటీ ఫస్ట్ గేటు ఫిజికల్ ఎడ్యుకేషన్ హాస్టల్ మధ్య భాగంలో ఒకటిహెల్త్ సెంటర్ , బయోటెక్నాలజీ సరౌండింగ్‌లో ఒకటి కెమిస్ట్రీ ఫార్మసిటికల్ కెమిస్ట్రీ మధ్యభాగంలో ఒకటి జియాలజీ ఫార్మసీ అల్యూ బిల్డింగ్ మధ్యలో ఒకటి లైబ్రరీ క్యాంటీన్ ఆవరణంలో మరొకటి ఇలా చెప్పుకుంటూ పోతే చాలకొండచిలువలు కాకతీయ యూనివర్సిటీ చంచరిస్తున్నాయి.

కొండచిలువ సంచారించడం వల్ల ఒంటరిగా విద్యార్థులు యూనివర్సిటీలో నివాసం ఉన్నటువంటి ఎంప్లాయిస్ పిల్లలు వారు వెళ్లాలంటే చాలా భయంతో గురవుతున్నారు. ఇప్పుడైనా యూనివర్సిటీ అధికారులు వెంటనే స్పందించి ఫారెస్ట్ డిపార్ట్మెంట్ తోటి సంప్రదించి కొండచిలువ లేని యూనివర్సిటీగా యూనివర్సిటీ అధికారులు తయారు చేస్తే బాగుంటదని పలువురి విద్యార్థిని విద్యార్థులు ఎంప్లాయిస్ అంటున్నారు.

చెక్ పోస్ట్ వద్ద ఎమ్మెల్యే అభ్యర్థి వాహనాల తనిఖీ

నవతెలంగాణ-ఖానాపురం

పార్టీ ప్రచారంలో ఉన్న బిఆర్ఎస్ అభ్యర్థి పెద్ది సుదర్శన్ రెడ్డి వాహనాలను మంగళారపేట గ్రామ సమీపంలో ఏర్పాటుచేసిన జిల్లా సరిహద్దు చెక్ పోస్ట్ వద్ద దుగ్గొండి సీఐ కిషన్ క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కోడ్ అమలులో ఉండడంతో ప్రభుత్వ, ఉన్నత అధికారుల ఆదేశానుసారంగా ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించినట్లు వారు తెలిపారు.ఆయన వెంట ఎస్సై మాధవ్ గౌడ్, స్పెషల్ టాస్క్ ఫోర్స్ బెటాలియన్ వారు ఉన్నారు.

పోలింగ్ కేంద్రాలు చెక్‌పోస్ట్‌లను పరిశీలించిన ఏసీపీ

నవతెలంగాణ-నల్లబెల్లి

మండలంలోని పలు గ్రామాలలో పోలింగ్ కేంద్రాలను, చెక్ పోస్ట్ ను పరిశీలించి వివరాలు తెలుసుకున్న నర్సంపేట ఏసీపీ తిరుమల్. మండలంలోని కొండైల్పల్లి, లేంకాలపల్లి, నందిగామ, రేలకుంట, ముచింపుల, రంగాపూర్, శనిగరం, బోలోనిపల్లి గ్రామాలలో సోమవారం ఆకస్మికంగా నర్సంపేట ఏసీపీ తిరుమల్ ఎన్నికలు నిర్వహించే పోలింగ్ కేంద్రాలను పరిశీలించి సకాలంలో పనులను పూర్తి చేసుకోవాలని తెలిపారు. అనంతరం బోలోనిపల్లి గ్రామంలోనీ ఎంపీపీఎస్ స్కూల్లో విద్యార్థులతోటి ముచ్చటించి మధ్యాహ్న భోజనం గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామంలో ఇరిగేషన్ డిపార్ట్మెంట్ ఏఈ స్వాతి ఇన్చార్జిగా నిర్వహిస్తున్న చెక్ పోస్టును సందర్శించి వాహనాల తనిఖీ తీరును పరిశీలించారు. అనంతరం సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకొని తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో నల్లబెల్లి ఎస్సై నగేష్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

కాంగ్రెస్ హయాంలోనే నిరుపేదలకు న్యాయం

నవతెలంగాణ-శాయంపేట

కాంగ్రెస్ హయాంలోనే నిరుపేదలకు న్యాయం జరిగిందని పరకాల ఏఎంసీ మాజీ చైర్మన్ పోలేపల్లి శ్రీనివాసరెడ్డి అన్నారు. మండలంలోని తహరాపూర్ గ్రామానికి చెందిన వార్డు సభ్యులు బడుగుల అశోక్, బిఆర్ఎస్ కార్యకర్త దైనంపల్లి బన్నీ సోమవారం కాంగ్రెస్ మండల కమిటీ ఆధ్వర్యంలో పార్టీలో చేరగా వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. నవంబర్ 30న జరుగనున్న సార్వత్రిక ఎన్నికల్లో జీఎస్ఆర్ గెలుపు కోసం సమిష్టిగా పని చేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్‌హయాంలోనే నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు, పింఛన్లు, 108 సౌకర్యం, ఆరోగ్యశ్రీ వైద్య సేవలు, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ అందాయని గుర్తు చేశారు. తెలంగాణ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాలయాపన చేస్తుందని విమర్శించారు.

ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కుక్కల బిక్షపతి, నాయకులు డిటి రెడ్డి, దుబాసి కష్ణమూర్తి, నిమ్మల రమేష్, మారపల్లి రవీందర్ పాల్గొన్నారు.

దాతల సహకారంతోనే పేదలకు మేలు

నవతెలంగాణ-హసన్‌పర్తి

దాతల సహకారంతోనే పేదలకు మేలు జరుగుతుందని జిల్లా లీడర్‌షిప్ కోఆర్డినేటర్ లయన్ డాక్టర్ దివి అజిత్‌కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని పాత మార్కెట్ వీధి శ్రీరాజరాజేశ్వరస్వామి దేవస్థానంలో లయన్స్ క్లబ్ ఆఫ్ హసన్‌పర్తి ఆధ్వర్యంలో దాత తోట సారంగం, సక్కుబాయి షష్టి పూర్తి సందర్భంగా నిరుపేదలకు 25 కిలోల బియ్యం, చీరలు పంపిణీ చేశారు. లయన్స్ క్లబ్ ఆఫ్ హసన్‌పర్తి అధ్యక్షుడు ఎలుకరాజు శ్రీకాంత్ అధ్యక్షతన జరిగిన కార్రక్రమంలో లయన్ తోట సంపత్-స్వప్న దంపతులతో పాటు దాత సారంగపాణి సక్కుబాయి దంపతుల చేతుల మీదుగా ఆరుగురు నిరుపేద కుటుంబాలకు ఒక్కొక్కరికి 25 కిలోల బియ్యం, చీరలు అందజేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి ఇనుముల కపాకర్, క్లబ్ సభ్యులు శ్యాం సుందర్, బొల్లి శ్రీనివాస్, డాక్టర్ శేఖర్, ఆత్మకూరు మార్కెట్ చైర్మన్ కందుకూరి చంద్రమోహన్, పీఏసీఎస్ డైరెక్టర్ వీసం కరుణాకర్‌రెడ్డి పాల్గొన్నారు.